WWW.ninadam.co.in

తెలుగు దినపత్రిక

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

బుధవారం ఏప్రిల్ 16, 2025 | సంపుటి - 21 | సంచిక 209 | వెల - 7 | పేజీలు -12 + 8

Published from Hyderabad and Vijayawada Circulated from TS and AP.. Warangal, Nizamabad, Nalgonda, Mahabubnagar, Khammam, Karimnagar, Hyderabad, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupati, Kadapa, Anantapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam

TV3 CHANNEL

## అటకెక్కిన మొక్కల పెంపకం

- ఎక్కడా కానరాని నర్సరీల హడావిడి
- సామాజిక అడవుల బాధ్యతను విస్మరించిన మంత్రి



4

## పర్యావరణ విధ్వంసం పట్టని ప్రజలు

- పెరుగుతున్న ఎండలతో జనం అవస్థలు
- మొక్కలు నాటాలన్న స్పృహ లేని సమాజం

4

# రూ.617 కోట్లతో అసెంబ్లీ నిర్మాణం

**ఎస్సీ వర్గీకరణ ముసాయిదాకు కేబినేట్ ఆమోదం**

*30 మెగావాట్ల సామర్థ్యంతో*

## 2 హైడల్ ప్రాజెక్టుల నిర్మాణం

- రూ.786 కోట్లతో హైకోర్టు భవన నిర్మాణం
- నిర్మాణ పనులను ఎల్1 బిడ్డర్‌కు అప్పగింత
- విశాఖలో ఐటి విస్తరణకు పెద్దపీట
- టిసిఎస్‌కు 21.66 ఎకరాల కేటాయింపు
- ఎపి కేబినేట్ కీలక నిర్ణయాలు



2

**అమరావతి (నినాదం):** ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన నిర్వహించిన ఏపీ కేబినెట్ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఎస్సీ వర్గీకరణ ముసాయిదా ఆర్డినెన్స్‌కు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. రూ.617 కోట్లతో అసెంబ్లీ, రూ.786 కోట్లతో హైకోర్టు భవన నిర్మాణాలకు కేబినెట్ ఆమోదం తెలిపింది. నిర్మాణ పనులను ఎల్1 బిడ్డర్‌కు అప్పగించాలని నిర్ణయించింది. స్టేట్ సెంటర్ ఫర్ క్లైమేట్ ఇన్ సిటీస్ వ్యవస్థల ఏర్పాటును ఆమోదించింది. పట్టణ ప్రాంతాల్లో వరద నిర్వహణకు ప్రత్యేక వ్యవస్థలను ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. విశాఖలోని ఐటీ–హిల్ –3 పైన

## నిర్దోషి అయితే కాకాణి ఎందుకు పారిపోయినట్లు?

### మోహిల్ ఛోక్సీని మించిన మోసగాడు కాకాణి

### మండిపడ్డ మాజీమంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్



**నెల్లూరు, (నినాదం):** మాజీ మంత్రి కాకణి గోవర్ధన్ రెడ్డి మోసాలకు వ్యతిరేకంగా పోరాడిన తనపై అక్రమ కేసులు పెట్టించారని మాజీ మంత్రి, సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఆరోపించారు. తాను నిర్దోషినని చెప్పుకునే కాకణి నెల్లూరు నుంచి ఎందుకు పారిపోయారని సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ప్రశ్నించారు. ▸▸తరువాయి 2లో

## నిబంధనలను ఉల్లంఘించే మిల్లర్లను ఉపేక్షించం

- ధాన్యం సకాలంలో మద్దతు ధరలకు కొనాల్సిందే
- ధాన్యం కొన్న 24 గంటల్లోనే రైతుల ఖాతాల్లో నగదు
- పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్



వివరాలు 5లో..

## లిక్కర్ స్కామ్ కేసులో కీలక పరిణామం

### మాజీ ఎంపి విజయసాయికి సిట్ నోటీసులు



2

అమరావతి (నినాదం): వైసీపీ హయాంలో జరిగిన లిక్కర్ స్కామ్ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. మాజీ ఎంపీ విజయసాయిరెడ్డికి సిట్ అధికారులు నోటీసులు జారీ చేశారు. ఈనెల 18వ తేదీన విచారణకు రావాలని నోటీసుల్లో పేర్కొన్నారు.

## చిత్తూరులో పరువు హత్య

- మతాంతర వివాహం చేసుకున్న యువతి మృతి
- కూతురును కుటుంబమే కడతేర్చిందన్న అనుమానం
- ఆ దిశగా దర్యాప్తు చేపట్టిన పోలీసులు



5

**చిత్తూరు,(నినాదం):** చిత్తూరు నగరంలో దారుణం జరిగింది. మతాం తర వివాహం చేసుకున్న ఓ యువతి పుట్టింట్లో



### ట్రిలియన్ డాలర్ల ఎకానమీ

## దిశగా తెలంగాణ

*ప్రభుత్వ ప్రైవేటు- భాగస్వామ్యంతో ఆర్థిక వ్యవస్థ పురోగతి*

- ఇతర నగరాలకన్నా హైదరాబాద్‌లో 56శాతం వృద్ధిరేటు
- సిటిజన్‌గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ ప్రారంభోత్సవంలో శ్రీధర్ బాబు

**హైదరాబాద్, (నినాదం):** గ్లోబల్ బిజినెస్ హబ్‌గా హైదరాబాద్ మారిందని మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. ఇక్కడ కమర్షియల్ స్పేస్‌కు డిమాండ్ బాగా పెరిగిందని చెప్పారు. అమెరికాకు చెందిన సిటిజన్స్ ఫైనాన్షియల్ గ్రూప్, కాగ్నిజెంట్ టెక్నాలజీస్ ఆధ్వర్యంలో సిటిజన్స్ గ్లోబల్ కేపబిలిటీ సెంటర్‌ను ఏర్పాటు చేశారు. ఈ సెంటర్‌ను మంత్రి ప్రారంభించిన సందర్భంగా శ్రీధర్‌బాబు మాట్లాడారు. ఢిల్లీ, చెన్నైలాంటి మెట్రో నగరాలతో పోలిస్తే హైదరాబాద్‌లో 56 శాతం వృద్ధి రేటు ఉంది. ఈ క్రమంలో తెలంగాణ దేశంలో 1 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా ఎదిగేందుంకు చేస్తున్న ప్రయత్నానికి దోహదపడుతుందని మంత్రి అన్నారు. ప్రస్తుతం బలమైన ప్రభుత్వ ప్రైవేటు – భాగస్వామ్యంతో తెలంగాణ ఆర్థిక వ్యవస్థ వేగంగా ముందుకు ▸▸తరువాయి 2లో



# బెనిఫిట్స్‌కు సై... ఆఫీసుకు పరాయి

### ఇరిగేషన్ లో అరుదైన అధికారి

- నాలుగేళ్లుగా ఆఫీసుకే రాని వైనం
- అయినా అన్ని ప్రయోజనాలతో వేతనం

**ఎల్లంపల్లి ఏడో డివిజనులో ఎన్నో వింతలు**

**మంచిర్యాల ప్రతినిధి 15(నినాదం):** ఓ డివిజను స్థాయి ప్రభుత్వ అధికారి ఏండ్లతరబడి కార్యాలయానికి రాకుండా ప్రతినెలా వేతనం తీసుకోగలడా,లాజిక్ తో లాగ్ బుక్ మెయిన్ టెయిన్ చేస్తూ లక్షలాది రూపాయల విలువగల అన్ని ప్రయోజనాలను పొందగలడా అంటే పెద్దపల్లి జిల్లా నుండి అవుననే సమాధానమస్తోంది. అక్కడి శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టును కల్పతరువుగా మార్చుకుని సదరు ఓ సబ్ డివిజను స్థాయి అధికారి సాగిస్తున్న తంతు అంతా ఇంతా కాదు. ఈయనగారు రాకపోవటంతో సంబంధిత కార్యాలయం కరెంటు మొదలగు కనీస సౌకర్యాలకు సైతం దూరమై చివరకు శిథిలంగా మారింది. కాగాఇదంతా ఉన్నతాధికారులు కళ్లెదుటే జరుగుతోందంటే కమిట్మెంచ్ కమామిషు ఏ స్థాయిలో ఉందో చెప్పనక్కర్లేదు. చెయ్యని పని చేసినట్లు,వెళ్లని టూరు వెళ్లినట్లు ఈ అధికారి సాగిస్తున్న హవా చూసి తరించాలంటే జిల్లాలోని ఎల్లంపల్లిని దర్శించాల్సిందే. అంత పెద్ద ప్రాజెక్టుకు సంబంధించిన ఇరిగేషన్ శాఖ సదరు సబ్ డివిజను కార్యాలయం నిరుపయోగంగా మారటానికి కారణమెవరు, పదోన్నతి సహ తద్వారా వచ్చే ప్రయోజనాలు పొందుతూ వృత్తి ధర్మాన్ని విస్మరిస్తున్న ఆ అధికారి ఎవరు,ఆయనకు సహకరిస్తున్న ఉన్నతాధికారులెవరనే పూర్తి వివరాలు

నినాదం తర్వాతి సంచికలో.....

### ట్రంప్ దూకుడుకు

## చైనా కళ్లెం

- కీలక ఖనిజాల ఎగుమతులు నిలిపివేత
- టెక్నాలజీ, ఎలక్ట్రానిక్ పరికరాలపై ముడిసరుకు దెబ్బ



2

*వాషింగ్టన్:అమెరికా- చైనాల మధ్య సుంకాల యుద్ధం కొనసాగుతోంది. ఈ క్రమంలో చైనా కూడా ట్రంప్ తీరుకు ఘాటుగా సమాధానం ఇస్తోంది.*

### ఢిల్లీ కాలుష్యానికి

## చెక్ పెట్టాల్సిందే

- ప్రత్యామ్నాయ ఇంధన వనరులు వాడాలి
- కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ వెల్లడి



2

*న్యూఢిల్లీ, (నినాదం): దేశ రాజధానిలో వాతావరణ కాలుష్యం తీవ్రస్థాయిలో ఉండటంపై కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ ఆందోళన వ్యక్తంచేశారు. ముఖ్యంగా శిలాజ ఇంధనాలు తగ్గించాలని, ఎలక్ట్రిక్ వాహనాల వైపు ప్రజలు మల్లాలని ఆయన సూచించారు.*

### సౌకర్యాలు లేమితో...

## సతమతం...

- ఎండ వేడిమికి ఇబ్బందులు పడుతున్న ఉపాధి కూలీలు
- కనీసం కనిపించని మౌలిక వసతులు



3

### వివేకా హత్యకేసులో

## కీలకపరిణామం

- నిందితుల్లో ఉదయ్ కుమార్ రెడ్డికి సుప్రీం నోటీసులు
- హైకోర్టులో విచారణనేటికి వాయిదా



2



# గీత దాటితే ఊరుకునేది లేదు

### విపక్షాల దుష్ప్రచారాన్ని తిప్పికొట్టండి

- మంత్రివర్గ విస్తరణ అధిష్ఠానం పరిధిలో ఉంది
- సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లండి
- హైదరాబాద్ వీడి గ్రామాలకు తరలి వెళ్లాల్సిందే
- సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండండి
- పార్టీ ఎమ్మెల్యేలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచన



రాష్ట్రంలో మంత్రివర్గ విస్తరణ నేపథ్యంలో కాంగ్రెస్ ఎమ్మెల్యేలు చేస్తున్న వ్యాఖ్యలు దుమారం రేపుతున్న వేళ ఎమ్మెల్యేలకు సిఎం రేవంత్ రెడ్డి సున్నితంగా హెచ్చరిక చేశారు. ఎవ్వరు కూడా పార్టీ లైన్ దాటి మాట్లాడవద్దని అన్నారు. మంత్రివర్గ విస్తరణ అన్నది అదిష్టానం నిర్ణయమని కూడా స్పష్టం చేశారు. శంషాబాద్ నోవాటెల్ హోటల్‌లో జరిగిన కాంగ్రెస్ శాసనభాపక్ష సమావేశంలో సిఎం రేవంత్ మాట్లాడారు. **హైదరాబాద్, (నినాదం):**


తనకు మంత్రి పదవి రాకుండా జానా రెడ్డి అడ్డుకుంటున్నారని కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి రచ్చ చేస్తే.. పదేళ్లు పార్టీని కాపాడుకున్న మమ్మల్ని కాదని.. వేరే పార్టీలు తిరిగొచ్చిన వారికి పద వులు ఇస్తారా అని ప్రేమ్‌సాగర్ రావు పరోక్షంగా ప్రభుత్వానికే వార్నింగ్ ఇచ్చారు. ఇలా ఒక్కొక్కరుగా కాంగ్రెస్ ఎమ్మెల్యే బహిరంగంగా అసంతృప్తి వ్యక్తం చేస్తుండటంపై సీఎం రేవంత్ రెడ్డి అసహనం వ్యక్తం చేశారు. ఇష్టమొచ్చినట్లు మాట్లాడితే సహించేది లేదంటూ కాంగ్రెస్ ఎమ్మెల్యేలకు హెచ్చరికలు చేశారు. మంత్రి పదవులను అధిష్ఠానం చూసుకుంటుందని తెలిపారు. పార్టీ గీత దాటితే ఊరుకునేది లేదని ఎమ్మెల్యేలను హెచ్చరించారు. పార్టీకి ఇబ్బంది కలిగిస్తే నేతలే ఇబ్బందులు ఎదుర్కొంటారని అన్నారు.

▸▸తరువాయి 2లో

### పింక్‌బుక్‌లో బెదిరింపు

## నేతల పేర్లు

- వారిని వదిలిపెట్టం
- రజతోత్సవ సభకు రాకుండా బెదిరింపులు
- వేధించే నాయకులు, అధికారులను వదలబోం
- సన్నాహక సమావేశంలో ఎమ్మెల్సీ కవిత ఘాటు వ్యాఖ్యలు



2

## లిక్కర్ స్కామ్ కేసులో కీలక పరిణామం

**అమరావతి (నినాదం):** వైసీపీ హయాంలో జరిగిన లిక్కర్ స్కామ్ కేసులో కీలక పరిణామం చోటు- చేసుకుంది. మాజీ ఎంపీ విజయసాయిరెడ్డికి సిట్ అధికారులు నోటీసులు జారీ చేశారు. ఈనెల 18వ తేదీన విచారణకు రావాలని నోటీసుల్లో పేర్కొన్నారు. విజయవాడ సీపీ కార్యాలయంలో విచారణకు హాజరు కావాలని ఆదేశించారు. గతంలో లిక్కర్ స్కామ్ కేసుపై సాయిరెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ మేరకు సాక్షిగా వాంగ్మూలం ఇచ్చేందుకు రావాలంటూ సిట్ అధికారులు నోటీసుల్లో పేర్కొన్నారు.ఇదిలా ఉండగా.. మద్యం కుంభకోణంలో కీలక పాత్ర పోషించిన వైఎస్ జగన్ మోహన్ రెడ్డి బంధువు, వైసీపీ ప్రభుత్వ ఐటీ-సలహాదారు రాజ్ కసిరెడ్డి కోసం పోలీసులు, సిట్ అధికారులు గాలింపు చర్యలు ముమ్మరం చేశారు. విచారణకు హాజరుకావాలని హైకోర్టు చెప్పినా.. ఆదేశాలను లెక్కచేయకుండా కసిరెడ్డి తప్పించుకుని తిరుగుతున్నాడు. ఈ మేరకు హైదరాబాద్‌లో సోమవారం నాడు ఏకకాలంలో 15 చోట్ల సిట్ అధికారులు సోదాలు నిర్వహించారు. రాయదుర్గం, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌లో ఉన్న కసిరెడ్డి ఇళ్లు, కార్యాలయాల్లో తనిఖీలు చేశారు. అలాగే అతని బంధువులు, స్నేహితులు, ఆత్మీయుల ఇళ్లలోనూ సోదాలు చేశారు. ఏక్తా హైట్స్, కసిరెడ్డి భార్య డైరెక్టర్‌గా ఉన్న అరేటే ఆస్పత్రి, అలాగే అతని అత్త ఇంట్లోనూ దాడులు నిర్వహించారు. మద్యం కుంభకోణంలో ప్రతి నెల రూ.60 కోట్ల చొప్పున వసూళ్లు చేశారు- దాదాపు రూ.3 వేల కోట్లు- వసూలు చేయడంలో కసిరెడ్డి ప్రధాన పాత్రధారిగా ఉన్నట్లు- అధికారులు గుర్తించారు. ఈ మేరకు విచారణ హాజరుకావాలని కోరగా.. ఇటీ-వల హైకోర్టును ఆశ్రయించారు. అక్కడ చుక్కెదురు కావడంతో తప్పించుకుని తిరుగుతున్నారు. మరోవైపు అతను దేశం విడిచి పారిపోకుండా అధికారులు లుక్ అవుట్ నోటీ-సులు సైతం జారీ చేశారు.

## ట్రంప్ దూకుడుకు చైనా కళ్లెం

చైనా ఉత్పత్తులపై టారిఫ్‌లను యూఎస్ 145 శాతానికి పెంచినట్టు ఇటీవల అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటించిన విషయం తెలిసిందే. అందుకు ప్రతిగా చైనా కూడా అమెరికా ఉత్పత్తులపై సుంకాలను 125 శాతానికి పెంచుతున్నట్లు ప్రకటించింది. అంతటితో ఆగకుండా తమ దేశంలో లభ్యమయ్యే అరుదైన ఖనిజాలు, కీలకమైన లోహాలు, అయస్కాంతాలను యూఎస్‌కు ఎగుమతి చేయడాన్ని ఆపేస్తున్నట్లు బీజింగ్ పేర్కొంది. ఈ ప్రకటనపై అమెరికా స్పందించింది. ఖనిజాల ఎగుమతి విషయంలో చైనా తీసుకున్న నిర్ణయం ఆందోళకరంగా ఉందని ట్రంప్ ముఖ్య ఆర్థిక సలహాదారుల్లో ఒకరైన కెవిన్ హాసెట్ పేర్కొన్నారు. టెక్నాలజీ, ఎలక్ట్రానిక్ పరికరాల తయారీ రంగంలో ఈ ఖనిజాల అవసరం ఎక్కువగా ఉంటున్నాయి. డ్రాగన్ నిర్ణయం వల్ల పశ్చిమదేశాల్లో ఆయుధాలు, ఎలక్ట్రానిక్స్, ఆటోమొబైల్స్, ఏరోస్పేస్ తయారీ, సెమీకండక్టర్ల కంపెనీలకు సమస్యలు ఎదురయ్యే అవకాశం ఉందన్నారు. ఈ అంశాన్ని నిశితంగా పరిశీలిస్తున్నామని.. వీటిపై ట్రంప్ త్వరలో చర్చలు జరిపే అవకాశం ఉందని తెలిపారు. అయితే ట్రంప్ విధించిన టారిఫ్‌ల వల్ల 100 శాతం మాంద్యం వస్తుందని తామేమీ అనుకోవట్లేదని అన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఉత్పత్తి అవుతున్న అరుదైన ఖనిజాల్లో దాదాపు 90శాతం చైనా నుంచే వెలుతున్నాయి.

తాజాగా బీజింగ్ చేపట్టిన చర్యల ప్రభావం కేవలం అమెరికా వరకే పరిమితం కాదు.. అన్ని దేశాలపైనా ఉండనుంది. తొలుత చైనా ఉత్పత్తులపై టారిఫ్‌లను ట్రంప్ 54శాతం పెంచడంతో కీలక విడిభాగాల ఎగుమతుల ను చైనా ఆపేసింది. మరోసారి అగ్రరాజ్యం సుంకాలను 145 శాతానికి పెంచడంతో అరుదైన ఖనిజాలు, కీలకమైన లోహాలు, అయస్కాంతాలు, ఇతర ఉత్పత్తులను ఎగుమతి చేయడం బీజింగ్ నిలిపివేసింది. దీంతోపాటు- ఎక్స్‌పోర్ట్ లైసెన్స్‌లను పరిమితం చేసే అవకాశాలు కూడా ఉన్నాయి. అమెరికాలోని లాక్‌హీడ్‌మార్టిన్, -టెస్లా, యాపిల్ వంటి సం స్థలు చాలా మేదిపదార్థాల కోసం బీజింగ్‌పైనే ఆధారపడుతున్నాయి. అమెరికా ప్రభుత్వం వద్ద రేర్‌ఎర్త్ మినరల్స్ నిల్వలు ఇప్పటికే ఉన్నాయి. కానీ, తమ డిఫెన్స్ కాంట్రాక్టర్లకు సరఫరా చేయడానికి మాత్రం అవి సరిపోవు. దీంతో అమెరికా ప్రభుత్వం చైనా చర్యలపై ఆందోళన వ్యక్తంచేస్తోంది.

## నిర్దోషి అయితే కాకాణి ఎందుకు పారిపోయినట్లు?

కరోనా ఆనందయ్య మందు కేసులో మంగళవారం నెల్లూరు రైల్వే కోర్టుకు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి హాజరయ్యారు. నర్సరా రెడ్డి ఆనందయ్య మందును ఆన్‌లైన్లో అమ్మకాలు పెట్టారని చెప్పారు. ఈ సందర్భంగా సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి మాట్లాడుతూ.. కాకాణి లాంటి పనికిమాలిన వ్యక్తులను మంత్రులుగా, జిల్లా అధ్యక్షుడిగా జగన్ చేశారని మండిపడ్డారు. వైఎస్ భారతి గురించి మాట్లాడిన టీడీపీ నాయకులను పార్టీ నుంచి తీసేసిన నేత చంద్రబాబు అని చెప్పారు. వల్లభనేని వంశీ, కాకాణి లాంటి నేతలు ఇళ్లలో ఆడవాళ్లను తిడితే జగన్ అసెంబ్లీలో నవ్వుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మెహుల్ చొక్సీ పంజాబ్ నేషనల్ బ్యాంక్ మోసగాడు, బాంబు బ్లాస్టింగ్ కేసులో ఉన్న వారిని సైతం పోలీసులు పట్టుకున్నారని.. కానీ కాకాణి మాత్రం పోలీసులకు చిక్కకుండా తప్పించుకు తిరుగుతున్నారంటే అంతకుమించిన ఘనుడు కాకాణి అని సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి విమర్శలు గుప్పించారు. కాకాణి తన మీద 17 కేసులు పెట్టించారని అన్నారు. తాను కాకాణిపై చేస్తున్న విమర్శలకు తనను, తన తల్లిదండ్రులను సైతం అసభ్యంగా తిట్టారని సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. తనను కాకాని తిట్టించిన వైసీపీ మాజీ ఎమ్మెల్యే భాషా, ఎమ్మెల్సీలను ఇలానే తిట్టిస్తాను భరిస్తారా అని ప్రశ్నించారు. పట్టపగలు అనుమతులు లేకుండా క్వార్ట్జ్ కాకాణి దోచుకున్నారని ఆరోపించారు. రౌడీలు, హిజ్రాలను పంపి తనను బద్నామ్ చేయాలని చూశారని అన్నారు. అలాంటి వ్యక్తిని జిల్లా అధ్యక్షుడిగా పెట్టిన వైసీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఆలోచించాలని అన్నారు. తప్పుచేసిన కాకాణి పోలీసులకు దొరకకుండా పారిపోయి తిరుగుతున్నారని ఆరోపించారు. మీడియా ముందు మాట్లాడే వైసీపీ నేతలు.. కాకాణి తప్పు చేయకపోతే పోలీసులకు అప్పగించాలని సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి సవాల్ విసిరారు. కాకాణి చేసిన పాపాలకు తానే అనుభవిస్తున్నాడని సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అన్నారు. తన మీద కాకాణి తప్పుడు కేసులు పెడితే పోలీస్ స్టేషన్‌లో పోలీసులకు సహకరించానని తెలిపారు. కాకాణి, వంశీ వంటి నేతలను జగన్ అదుపు చేయలేదని.. అందుకే వైసీపీ 11 సీట్లకు మాత్రమే పరిమితమైందని సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అన్నారు. 61వేల టన్నుల క్వార్ట్జ్ అక్రమంగా తవ్వేశారని 2003లోనే మైనింగ్ అధికారులు ఫిర్యాదు చేశారని.. అప్పట్లో పోలీసులు పట్టించుకోలేదన్నారు. నేదురుమల్లి, ఆనం బ్రదర్స్‌తో తాను ఢీటు-గా పోరాడానని గుర్తుచేశారు. ఎప్పుడూ లేని విధంగా కాకాణి తనపై 17 అక్రమ కేసులు పెట్టించారని మండిపడ్డారు. తాను ఢీటు-గా ఎదుర్కొన్నానని...కాకాణిలా పారిపోలేదని.. పోలీసులకు సహకరించానని తెలిపారు. వైసీపీ నేతలు తనపై లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

## వివేకా హత్యకేసులో కీలకపరిణామం

**అమరావతి (నినాదం):** మాజీ మంత్రి వైఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసు పై మంగళవారం సుప్రీంకోర్టు కీలక విచారణ జరిపింది. వివేకా హత్య కేసులో నిందితుడు గజ్జల ఉదయ్ కుమార్ రెడ్డి బెయిల్ రద్దు చేయాలని సునీతా రెడ్డి సుప్రీంలో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై సీజేఐ సంజీవ్ ఖన్నా ధర్మాసనం ముందు విచారణ జరిగింది. వివేకా హత్య కేసులో గజ్జల ఉదయ్ కుమార్ రెడ్డి పాత్ర ఏమిటని సంజీవ్ ఖన్నా ప్రశ్నించారు. వివేకా హత్య జరిగిన తరువాత గాయాలు కనపడకుండా కట్లు కట్టి, గుండెపోటుగా చిత్రీకరించిన వారిలో ఉదయ్ కుమార్ రెడ్డి ఒకరని సునీత తరపు న్యాయవాదులు కోర్టుకు తెలిపారు. దీంతో సుప్రీం కోర్టు ఉదయ్ కుమార్ రెడ్డికి నోటీసులు జారీ చేసింది. అవినాశ్ రెడ్డితో పాటు మిగతా వారి బెయిల్ రద్దుకు సంబంధించిన పిటిషన్‌తో ఈ పిటిషన్‌ను జతచేయాలని సూచిస్తూ.. తదుపరి విచారణను ధర్మాసనం వాయిదా వేసింది. కాగా వైఎస్ వివేకా హత్య కేసు విచారణలో ఏం జరుగుతుందని తెలంగాణ హైకోర్టు సీబీఐని ప్రశ్నించింది. గత 19 నెలలుగా సీబీఐ కోర్టులో విచారణ ఒకే దశలో ఉందని.. ముందుకు కదలడం లేదని వ్యాఖ్యానించింది. 'సీఆర్పీసీ 207 (ప్రాసిక్యూషన్ పత్రాల కాపీలను నిందితులకు అందజేయడం) దశ దాటడానికి ఇంకా ఎన్నేళ్లు పడుతుంది.. సీబీఐ సమర్పించిన హార్డిస్క్‌లలోని మొత్తం 13 లక్షల పత్రాలలో దాదాపు 11 లక్షలు తెరవడానికే ఇంకా ఎంత సమయం పడుతుంది?' అని అడిగింది. వివేకా హత్య కేసులో నిందితుడుగా ఉన్నందున దస్తగిరికి కడప కోర్టు క్షమాభిక్ష పెడుతూ అప్రూవర్‌గా గుర్తించడాన్ని సవాల్ చేస్తూ.. ఇదే కేసులో నిందితుడిగా ఉన్న వైఎస్ భాస్కర్‌రెడ్డి, వివేకా పీఏ ఎంవీ కృష్ణారెడ్డి వేర్వేరు పిటిషన్లు దాఖలు చేశారు. దస్తగిరిని సాక్షిగా గుర్తిస్తూ నాంపల్లి సీబీఐ కోర్టు ఇచ్చిన ఉత్తర్వులను సవాల్ చేస్తూ నిందితులు దేవిరెడ్డి శివశంకర్‌రెడ్డి, వైఎస్ భాస్కర్‌రెడ్డి, కడప ఎంపీ వైఎస్ అవినాశ్‌రెడ్డి మరో పిటిషన్ దాఖలు చేశారు. మొత్తం మూడు వ్యాజ్యాలపై న్యాయమూర్తి జస్టిస్ కె.లక్ష్మణ్ విచారణ చేపట్టారు. వివేకా హత్య కేసు విచారణ సీబీఐ కోర్టులో ఏ దశలో ఉందని ప్రశ్నించారు. సీబీఐ సమర్పించిన 13 లక్షల పత్రాలలో ఇప్పటివరకు దాదాపు 2.30 లక్షలు తెరిచినట్లు- న్యాయవాదులు పేర్కొన్నారు. అంటే మిగతా 11 లక్షలు తెరవడానికి ఇంకా ఎన్నేళ్లు పడుతుందని న్యాయమూర్తి ప్రశ్నించారు. ఈ సమస్యను పరిష్కరించడానికి నిందితులకు కొత్త హార్డిస్కులు ఇచ్చినట్లు- సీబీఐ తరఫు న్యాయవాది కాపాటి శ్రీనివాస్ తెలిపారు. దస్తగిరికి క్షమాభిక్ష పెట్టడం సరికాదని పిటిషనర్ల తరఫు న్యాయవాదులు తెలిపారు. తమ పిటిషన్లపై సీబీఐ కౌంటర్ దాఖలు చేసిందని.. పూర్తి స్థాయి వాదనలకు సమయం కేటాయించాలని కోరారు. వివేకా కూతురు సునీతారెడ్డి తరపు న్యాయవాది ఎస్.గౌతమ్ వాదనలు వినిపిస్తూ.. దస్తగిరికి కడప కోర్టు ఇచ్చిన క్షమాభిక్ష కేసులో తాము ఇప్పటికే ఇంప్లీడ్ అయ్యామని తెలిపారు. అలాగే సీబీఐ కోర్టు సాక్షిగా గుర్తించిన కేసులోనూ ఇంప్లీడ్ పిటిషన్ దాఖలు చేస్తామని తెలిపారు. వాదనలు విన్న న్యాయమూర్తి.. ఈ నెల 16న పూర్తి స్థాయి వాదనలు వింటామన్నారు. అలాగే హత్య కేసు విచారణను వేగవంతం చేయాలంటూ సునీతారెడ్డి దాఖలు చేసిన పిటిషన్ను సీజే ధర్మాసనానికి బదిలీ చేసినట్లు- తెలిపారు. తదుపరి విచారణను 16వ తేదీకి వాయిదా వేశారు.

# పింక్‌బుక్‌లో బెదిరింపు నేతల పేర్లు

**కామారెడ్డి, (నినాదం):** ఎవరెవరు బెదిరిస్తున్నారో వాళ్ల పేర్లను బరాబర్ పింక్ బుక్కులో రాసుకుంటాం.. బెదిరింపులకు పాల్పడేవారిని ఎట్టిపరిస్థితుల్లో వదిలిపెట్టేదే లేదని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సంచలన వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ కార్యకర్తలను వేధిస్తున్న కాంగ్రెస్ నాయకులపై ఎమ్మెల్సీ కవిత ఫైర్ అయ్యారు. బాన్సువాడలో బీఆర్ఎస్ రజతోత్సవ సన్నాహక సమావేశంలో కవిత పాల్గొని ప్రసంగించారు. బీఆర్ఎస్ రజతోత్సవ సభకు వెళ్లవద్దని కొంత మంది ఫోన్లు చేసి బెదిరిస్తున్నట్లు- తెలిసింది. కేసులు పెట్టించే పోలీస్ స్టేషన్లకు ఈడ్చిన వాళ్లను క్షమించే ప్రసక్తే లేదు. బీఆర్ఎస్ కార్యకర్తలను వేధించే కాంగ్రెస్ నాయకులు, అధికారులు ఎవరైనా ఊరుకునేదే లేదు. కాంగ్రెస్ నాయకుల తాటాకు చప్పుళ్లకు భయపడేదే లేదు. వాళ్ల తాతలు, ముత్తాతలు, జేజమ్మలు ఎవరు దిగొచ్చినా కూడా భయపడే వాళ్లెవరూ లేరు ఇక్కడ అని ఎమ్మెల్సీ కవిత తేల్చిచెప్పారు. మాట తప్పడం... మడమ తిప్పడమే కాంగ్రెస్ నైజం. సోనియా గాంధీ, రాహుల్ గాంధీ సంతకాలు పెట్టిన గ్యారెంటీ కార్డులను కాంగ్రెస్ నాయకులు ఇంటింటికి పంచి ఓట్లేయించుకున్నారు. ఇప్పుడు గ్యారెంటీలు అమలు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తున్నది. గతంలో తెలంగాణ ఇస్తామని హామీ ఇచ్చి పదేళ్ల పాటు- అరిగోస పెట్టింది కాంగ్రెస్ పార్టీ. వందలాది మంది తెలంగాణ బిడ్డల ఆత్మబలిదానాలకు కారణం కాంగ్రెస్ పార్టీ. ఏడాదిన్నర పాలనలోనే ఇంత వ్యతిరేకత మూటగట్టు-కున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి నోబుల్ ప్రైజ్ ఇవ్వాలని కవిత విమర్శించారు. ప్రతీ ఇంటి నుంచి ఒకరు రజతోత్సవ సభకు రావాలి. తెలంగాణ గడ్డ మీద అగ్గిపెట్టించి రాష్ట్రాన్ని సాధించిన చరిత్ర బీఆర్ఎస్ పార్టీది. నలిగిపోయిన ఆత్మగౌరవాన్ని రెపరెపలాడిరచింది బీఆర్ఎస్ పార్టీ. స్వతంత్ర దేశంలో లక్ష్యాన్ని చేరిన ఏకైక పోరాటం కేసీఆర్ నేతృత్వంలోని తెలంగాణ ఉద్యమం మాత్రం. వీరులు మాత్రమే లక్ష్యం చేరే వరకు పోరాటం చేస్తారు... అది కేసీఆర్‌తో మాత్రమే సాధ్యమైంది. ప్రజాస్వామ్య పంథాను నమ్ముకొని హింసాయుతంగా పోరాటం చేసి తెలంగాణ సాధించాము. త్యాగాలతో తెలంగాణ కోసం కేసీఆర్ మొదటి అడుగు వేశారు. కేంద్ర మంత్రి పదవిని సైతం గడ్డిపోచలా వదిలేసిన ఘనత కేసీఆర్‌ది. ఎవరో భిక్షపెడితేనో, ఎవరో దయదలచి ఇస్తే తెలంగాణ రాలేదు. కేసీఆర్ త్యాగం, కృషి, పోరాటపటిమ వల్ల తెలంగాణ సాధ్యమైంది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే తెలంగాణలో కటిక చీకటి వస్తుంది, నక్సలైట్ల రాజ్యం వస్తుందని అప్పటి సీఎం కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు. కానీ తెలంగాణ వచ్చిన తర్వాత వెలుగు జిలుగుల తెలంగాణను తయారు చేసుకున్నాం. కోటి ఎకరాల మాగాణను తయారు చేసుకున్నాం. సాగు నీళ్ల పన్ను మాఫీ చేసిన వ్యక్తి కేసీఆర్. రైతు బంధు, రైతు బీమా వంటి అనేక కార్యక్రమాలను కేసీఆర్ చేపట్టారని వివరించారు. చివరి గింజ వరకు వడ్లు కొని కేసీఆర్ చరిత్ర సృష్టించారని ఎమ్మెల్సీ కవిత పేర్కొన్నారు. గతంలో తెలంగాణ ఇస్తామని హామీ ఇచ్చి పదేళ్ల పాటు- అరిగోస పెట్టింది కాంగ్రెస్ పార్టీ. వందలాది మంది తెలంగాణ బిడ్డల ఆత్మబలిదానాలకు కారణం అదే పార్టీ అని కవిత విమర్శించారు. ఏడాదిన్నర పాలనలోనే ఇంత వ్యతిరేకత మూటగట్టుకున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి నోబుల్ ప్రైజ్ ఇవ్వాలని ఎద్దేవా చేశారు.

# గీత దాటితే ఊరుకునేది లేదు

పార్టీకి వ్యతిరేకంగా మాట్లాడితే లాభం కంటే నష్టమే ఎక్కువ అని చెప్పారు. మంత్రివర్గ విస్తరణపై అధిష్ఠానందే తుది నిర్ణయమని స్పష్టం చేశారు. మంత్రివర్గ విస్తరణపై ఎవరేం మాట్లాడినా ఉపయోగం లేదని అన్నారు. మీరు మాట్లాడేదంతా రికార్డవుతుందని హెచ్చరించారు.అలాగేకాంగ్రెస్ ఎమ్మెల్యేలు ఎవరూ సోషల్‌మీడియా వాడటం లేదని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ప్రభుత్వంపై నెగిటివ్ ప్రచారం చేస్తుంటే.. ఎమ్మెల్యేలు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. పలువురు ఎమ్మెల్యేలు హైదరాబాద్‌కే పరిమితమవుతున్నారని అన్నారు. వీకెండ్ రాజకీయాలు చేయొద్దని సూచించారు. రేవంత్‌రెడ్డి అధ్యక్షతన కాంగ్రెస్ శాసనసభా పక్షం సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడిన సీఎం.. పలువురు ఎమ్మెల్యేలను హెచ్చరించినట్లు తెలుస్తోంది. పార్టీకి ఇబ్బంది కలిగిస్తే నేతలే ఇబ్బందులు ఎదుర్కొంటారు. పార్టీకి వ్యతిరేకంగా మాట్లాడితే లాభం కంటే నష్టమే ఎక్కువ. మంత్రివర్గ విస్తరణపై అధిష్ఠానం నిర్ణయమే ఫైనల్. దీనిపై ఎవరేం మాట్లాడినా ఉపయోగం లేదని సీఎం తేల్చి చెప్పారు. మంత్రి పదవులపై ఒకరికి మించి మరొకరు లీకులు ఇస్తున్నారని అసహనం వ్యక్తం చేసిన సీఎం.. ఇష్టం వచ్చినట్లు- మాట్లాడితే మంత్రి పదవులు రావన్నారు. కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యేలు జాగ్రత్తగా పని చేసుకోవాలని సూచించారు. కాగా, మంత్రి వర్గ విస్తరణపై కొందరు ఆశావహులు బహిరంగంగానే తమ అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. తనకు మంత్రి పదవి ఇవ్వకుంటే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ఏకంగా హుకుం జారీ చేశారు. మరోవైపు.. మంత్రి పదవి విషయంలో మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు, చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ మధ్య మాటల యుద్ధం నడుస్తోంది. ఇలా మంత్రి వర్గ విస్తరణపై ఆశవహులు బహిరంగంగ మాట్లాతుండటంతోనే తాజాగా జరిగిన సీఎల్పీ భేటీలో సీఎం రేవంత్ రెడ్డి వార్నింగ్ ఇచ్చినట్లు తెలిసింది. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సీఎం రేవంత్‌రెడ్డి పార్టీ నేతలకు దిశా నిర్దేశర చేశారు. ఎమ్మెల్యేలు ప్రతి గ్రామంలో పర్యటించేలా కార్యాచరణ చేపట్టాలన్నారు. రేపటి నుంచి జూన్ 2 వరకు ఎమ్మెల్యేలు గ్రామాల్లో పర్యటించాలి. నేను కూడా మే 1 నుంచి జూన్ 2 వరకు ప్రజలతో మమేకమవుతా. ప్రతి పక్షాల ప్రచారాన్ని నమ్మి..

బుల్డోజర్లు పంపిస్తున్నారని ప్రధాని మాట్లాడుతున్నారు. భాజపా, భారాస కలిసి ప్రజా ప్రభుత్వంపై విష ప్రచారం చేస్తున్నాయి. పార్టీ, ప్రభుత్వ ప్రతిష్ఠ పెరిగితేనే భవిష్యత్ ఉంటుంది. మళ్లీ గెలవాలంటే ఇప్పటి నుంచే ప్రజల్లోకి వెళ్లాలి. తెలంగాణ పథకాలతో ప్రధాని మోదీ ఉక్కిరిబిక్కిరవుతున్నారు. తెలం గాణ మోడల్‌పై దేశంలో చర్చ జరుగుతోంది. కాంగ్రెస్‌ను ఇబ్బంది పెట్టాలనే భాజపా, భారాస ఒక్కటయ్యాయి. సన్నబియ్యం మన పథకం.. మన పేటెంట్, మన బ్రాండ్. భాజపా పాలిత రాష్ట్రాల్లో సన్నబియ్యం ఎందుకు ఇవ్వట్లేదో చెప్పాలని రేవంత్‌రెడ్డి ప్రశ్నిం చారు. ఈ సమావేశంలో మంత్రులు భట్టి విక్రమార్క,పొంగులేటి, శ్రీధర్ బాబు, పొన్నం, పిసిస చీఫ్ మహేశ్కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రాల్లోనే అమ్ముకోవాలి

నిజామాబాద్,: రైతులు దళారులను నమ్మిమోస పోకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల వద్ద వరి ధాన్యం విక్రయించి పూర్తి మద్దతు ధర పొందాలని మార్కెటింగ్ అధికారులు సూచించారు. తూకాల్లో మోసం జరుగకుండా డిజిటల్ మీటర్లు ఏర్పాటు చేశాం. రైతులు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే తమ ధాన్యం విక్రయిం చాలన్నారు. ప్రభుత్వం వరి పంటకు మద్దతు ధర కల్పించి రైతులను ఆదుకుంటోంది. ధాన్యం డబ్బును బ్యాంకు ఖాతాలో వేయడంతో పాటు తూకాల్లో ఎలాంటి మోసాలు జరుగకుండా అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. దీనిని అన్నదాతలు అర్థం చేసుకుని ఐకేపీ ద్వారా ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని విక్రయించాలి. ప్రతీ మండల కేంద్రంతో పాటు గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతుల పంటను తరలించేందుకు అయ్యే ఖర్చును తగ్గిచ్చేందుకు కృషి చేస్తోంది. రైతులు దళారుల చేతిలో మోసపోకుండా అధికారులు పకడ్బందీ చర్యలు చేపడుతున్నారు. డిజిటల్ తూకం మిషన్, మద్దతు ధరతో పాటు సకాలంలో రైతులకు డబ్బులు అందిస్తున్నారు.ధాన్యం కొనుగోలు చేసేందుకు అధికారులు అన్ని చర్యలు తీసుకుంటున్నారు. దీంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. గతంలో ధాన్యం కొనుగోలు అమ్మకునేందుకు దళారులను ఆశ్రయించడంతో పాటు ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సిన పరిస్థితి ఉండేది. దీనిని గమనించిన అధికారులు, ప్రజా ప్రతినిధులు కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు ప్రత్యేక చర్యలు చేపట్టారు. గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. రైతులు వరి ధాన్యాన్ని పెద్ద ఎత్తున ఐకేపీ కొనుగోలు కేంద్రాలకు చేరుస్తున్నారు. రైతుల వద్ద నుంచి పట్టాదారు పాస్ పుస్తకం, బ్యాంకు పాస్ బుక్, ఆధార్ నంబర్లను సేకరించి తేమ 17 శాతం వరకు ఉంటేనే మద్దతు ధరకు కొనుగోలు చేస్తున్నారు.

# రూ.617 కోట్లతో అసెంబ్లీ నిర్మాణం

టీసీఎస్‌కి 21.66 ఎకరాలు, ఉరుస క్లస్టర్స్ ప్రైవేట్ లిమిటెడ్‌కి 3.5 ఎకరాలు కేటాయిస్తూ కేబినెట్ నిర్ణయం తీసుకుంది. ఉరుస క్లస్టర్‌కు కాపులుప్పాడలో 56 ఎకరాల భూమిని కేటాయింపునకు అంగీకరించింది. బలిమెల, జోలాపుట్ రిజర్వాయర్ల వద్ద చేపట్టాల్సిన హైడల్ ప్రాజెక్టులకు సంబంధించిన నిర్మాణాలపై ఒడిశా పవర్ కన్సార్టియమ్‌కు కూడా రాష్ట్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. 30 మెగావాట్ల సామర్థ్యంతో 2 హైడల్ ప్రాజెక్టుల నిర్మాణం కోసం జలవనరుల శాఖ చేసిన ప్రతిపాదనలను కేబినెట్ ఆమోదం ఇచ్చింది. వివిధ ప్రాంతాల్లో పవన విద్యుత్, సౌర విద్యుత్ ఎ, `లాట్ల ఏర్పాటుకు కేబినెట్ ఆమోదం ఇచ్చింది. సచివాలయంలో జరిగిన భేటీలో రాష్ట్ర అభివృద్ధికి సంబంధించిన పలు కీలక అంశాలను మంత్రిమండలి చర్చించి ఆమోదించింది. ఎస్సీ వర్గీకరణ , సీఆర్డీఏ, అసెంబ్లీ, హైకోర్టు నూతన భవనాలు వంటి 24 ప్రధాన అంశాలే అజెండాగా క్యాబినెట్ చర్చలు జరిపింది. ఈ సందర్భంగా పలు అంశాలకు సంబంధించి మంత్రి మండలి ఆమోదం తెలిపింది.జాతీయ ఎస్సీ కమిషన్ నుంచి వచ్చిన ఎస్సీ వర్గీకరణ నివేదికపై మంత్రివర్గంలో పూర్తిస్థాయి చర్చ జరిగింది. ఎస్సీ వర్గీకరణకు సంబంధించి రాజీవ్ రంజన్ మిశ్రా కమిషన్‌ను చంద్రబాబు సర్కార్ నియమించిన సంగతి తెలిసిందే. ఆయన ఇచ్చిన నివేదికను ఏపీ శాసనసభలో ఆమోదించి జాతీయ ఎస్సీ కమిషన్‌కు పంపించారు. దాన్ని పరిశీలించిన జాతీయ ఎస్సీ కమిషన్ తిరిగి ఏపీ ప్రభుత్వానికి నివేదించింది. దీనిపై చర్చించిన మంత్రులు ఎస్సీ వర్గీకరణపై ఆర్డినెన్స్ జారీ చేసేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. అలాగే సీఆర్డీఏ 46వ అథారిటీ- నిర్ణయాలకు సైతం మంత్రివర్గం ఆమోదం తెలిపింది. మరోవైపు ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ, హైకోర్టు శాశ్వత భవనాల టెండర్ల అంశాలపైనా మంత్రులు పూర్తిస్థాయిలో చర్చించి ఆమోదం తెలిపారు. ఎల్ వన్‌గా నిలిచిన సంస్థలకు లెటర్ ఆఫ్ యాక్సెప్టెన్స్ ఇచ్చేందుకు క్యాబినెట్ అంగీకరించింది. అలాగే రూ.30,667 కోట్ల పెట్టుబడులతో 16 సంస్థల ఏర్పాటుకు ఇటీవల పెట్టుబడుల ప్రోత్సాహక మండలి5వ సమావేశంలో నిర్ణయించారు. వీటి ద్వారా 32,133 మందికి ఉద్యోగాలు వస్తాయని అంచనా వేస్తున్నారు. కాగా, ఈ పనులకు కూడా ఏపీ క్యాబినెట్ ఆమోదం తెలిపింది. మంత్రివర్గ నిర్ణయాలను నిమ్మల రామానాయుడు మీడియాకు వివరించారు. త్వరలోనే డీఎస్సీ నోటిఫికేషన్ జారీ చేస్తామన్నారు. వచ్చే విద్యా సంవత్సరంలోగా ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేస్తామని స్పష్టం చేశారు. ఈ నెల 26న మత్స్యకార భరోసా సాయం కింద లబ్దిదారులకు రూ.20వేలు పంపిణీ చేస్తామన్నారు. రాష్ట్రంలో టీసీఎస్ విస్తరణకు భూమి కేటాయించాలని నిర్ణయించాం. ఐటీని విస్తరించేందుకు మంత్రి లోకేశ్ ప్రయత్నిస్తున్నారు. భూగర్భ కేబుల్ వ్యవస్థ ఏర్పాటుకు నిర్ణయం తీసుకున్నాం. గుంటూరులో ఈఎస్ఐ ఆస్పత్రికి ఉచితంగా భూమి ఇవ్వాలని నిర్ణయించాం. గ్రేహౌండ్స్ విభాగానికి కొత్తవలసలో భూమి కేటాయిస్తాం. రాష్ట్ర వ్యాప్తంగా మంచి రోడ్లు వేసేందుకు చర్యలు తీసుకుంటున్నాం. తెదేపా అధికారంలోకి వచ్చిన తర్వాతే ప్రజలకు సామాజిక న్యాయం జరిగిందని నిమ్మల రామానాయుడు తెలిపారు. సామాజిక న్యాయం కోసం టీడీపీ పని చేసింది.. ఇప్పుడు ఎన్డీయే కూడా కట్టు-బడి ఉందన్న ఆయన.. ఎస్సీ వర్గీకరణ ఆర్డినెన్స్ కు కేబినెట్ ఆమోదం తెలిపింది.. జనాభా ప్రాతిపదికన ఎస్సీ వర్గీకరణ జరిగింది.. ఆర్డినెన్స్ రెండురోజుల్లో వస్తుంది.. ఆ తర్వాత డీఎస్సీ నోటిఫికేషన్ వస్తుందన్నారు.. ఇక, ఎన్డీఏ కూటమి వేట నిషేధ సమయంలో మత్స్య కారుల సాయాన్ని పది వేల నుంచి 20 వేలకు పెంచుతూ కేబినెట్ నిర్ణయం తీసుకుందంటూ మత్స్యకారులకు శుభవార్త చెప్పారు మంత్రి నిమ్మల.. ఈ నెల 26వ తేదీన మత్స్యకారులకు రూ.20 వేల చొప్పు సాయాన్ని సీఎం చంద్రబాబు నాయుడు అందిస్తారని తెలిపారు.. ఐటీ- సెక్టార్ కి భూములు ఇచ్చే విషయంలో విధానాలు సరళంగా ఉండాలని నిర్ణయం తీసుకున్నాం.. రాజధాని పనులు త్వరితగతిన ప్రారంభించేలా కేబినెట్ నిర్ణయం తీసుకుందన్నారు మంత్రి నిమ్మల రామానాయుడు.. రాష్ట్రంలో వైసీపీ కులాలు.. మతాలు.. ప్రాంతాల మధ్య చిచ్చు పెట్టాలని చూస్తోందని మండిపడ్డారు.. మాజీ సీఎం వైఎస్ జగన్ సారథ్యంలో మతాల మధ్య చిచ్చు పెట్టే కార్యక్రమం జరుగుతోంది. వక్ఫ్ బిల్ పేరుతో ముస్లిం.. పాస్టర్ పేరుతో -క్రైస్తవులు.. గో మరణాల పేరుతో హిందువులను రెచ్చగొట్టాలని చూస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.. రాజ్యసభ లో వక్ఫ్ సవరణ బిల్లుకు అనుకూలంగా ఓటు- వేసి.. బయటకు వచ్చి డబుల్ స్టాండ్ రాజకీయం చేశారని దుయ్యబట్టారు. డిక్లరేషన్ ఇవ్వడానికి నిరాకరించిన వ్యక్తి టీటీడీపై మాట్లాడతారు... భూమన చరిత్ర ఎవరికి తెలియదు.. ఆయన నాస్తికుడు.. ఐదేళ్ల వైసీపీ పాలనలో గోవులు చనిపోవడంపై నిన్న టీటీడీ ఈవో వివరించారిన తెలిపారు మంత్రి నిమ్మల. ఎస్సీ ఉపవర్గీకరణకు కేబినెట్ ఆమోదం తెలిపిందని మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి తెలిపారు. ఎస్సీ ఉపవర్గీకరణలో 200 పాయింట్ల రోస్టర్ అమలుకు కేబినెట్ నిర్ణయం తీసుకుందని చెప్పారు. విద్య, ఉద్యోగాల్లో రిజర్వేషన్ల ఫలాలు సమానంగా అందేలా చర్యలు తీసుకుంటాం. ఎస్సీ ఉపవర్గీకరణ కింద గ్రూప్-1లో 12 ఉపకులాలకు 1శాతం రిజర్వేషన్ రానుంది. గ్రూప్-2లో 18 ఉపకులాలకు 6.5 శాతం రిజర్వేషన్ అమలు కానుంది. గ్రూప్-3లో 29 ఉపకులాలకు 7.5 శాతం రిజర్వేషన్ వర్తించనుంది. అన్ని జిల్లాల్లో ఈ ఆర్డినెన్స్ అమల్లోకి వస్తుందని తెలిపారు. రాష్ట్రంలో మత కలహాలు సృష్టించాలని కుట్రలు చేస్తున్నారని హోం మంత్రి వంగలపూడి అనిత అన్నారు. శాంతిభద్రతలకు భంగం కలిగించేందుకు అనేక కుయుక్తులు పన్నుతున్నారని ఆరోపించారు. తితిదే ఛైర్మన్‌గా పని చేసిన వ్యక్తి చాలా జాగ్రత్తగా మాట్లాడాలి. తితిదేపై బురద జల్లి ప్రభుత్వానికి చెడ్డపేరు తేవాలని వైకాపా నేత భూమన కరుణాకర్ రెడ్డి ప్రయత్నిస్తున్నారు. తితిదేపై అసత్య ఆరోపణలు చేస్తున్నారని ఈవో శ్యామలరావు కూడా చెప్పారు. పాస్టర్ ప్రవీణ్ అంశంపై కొందరు కుట్రలు పన్ని ఆరోపణలు చేశారు. సీసీటీ-వీ ఫుటేజీలను బయటపెట్టే సరికి నోళ్లు మూసుకున్నారని అనిత అన్నారు.

## ట్రిలియన్ డాలర్ల ఎకానమీ దిశగా తెలంగాణ

సాగుతోందని ఆయన వెల్లడిరచారు. గతేడాది రిటైల్ రంగంలో 1.8 మిలియన్ చదరపు అడుగుల స్పేస్‌ను సంస్థలు లీజుకు తీసుకున్నాయి. ఆమ్జెన్, గ్లోబల్ లాజిక్, ఎలీ లిల్లీ, మారియట్, సిగ్నాలాంటి అంతర్జాతీయ సంస్థలు నగరానికి వచ్చాయి. ఏడాది వ్యవధిలో 70కి పైగా గ్లోబల్ కేపబులిటీ సెంటర్‌లు ఏర్పాటయ్యాయి. 2030 నాటికి దేశ జీడీపీలో తెలంగాణ వాటా ట్రిలియన్ డాలర్లకు చేరుకుంటు-ంది. పెట్టు-బడులు తీసుకొచ్చి యువతకు ఉద్యోగావకాశాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం. అభివృద్ధిని అడ్డుకునేందుకు ప్రతిపక్షాలు దుష్ప్రచారం చేస్తున్నాయి. ప్రభుత్వంపై నమ్మకంతో పారిశ్రామికవేత్తలు ముందుకు వస్తున్నారని శ్రీధర్‌బాబు అన్నారు. అమెరికాకు చెందిన ఫైనాన్షియల్ సేవల దిగ్గజం సిటిజన్ ఫైనాన్షియల్ గ్రూప్ తాజాగా హైదరాబాదులో టెక్ కంపెనీ కాగ్నిజెంట్ తో జతకట్టి తన గ్లోబల్ కెపాసిటీ సెంటర్ ఏర్పాటు చేసింది. ఇది హైదరాబాదులోని కాగ్నిజెంట్ క్యాంపస్ లోపలే ఉంటుందని కంపెనీ పేర్కొంది. వాస్తవానికి ఇదొక ఇన్నోవేషన్ హబ్ మాదిరిగా వర్క్ చేస్తుందని కంపెనీ వెల్లడిరచింది. ఈ జీసీసీ ఏర్పాటు- ద్వారా మార్చి 2026 నాటికి కొత్తగా 1000 హై వ్యాల్యూ కలిగిన ఉపాధి అవకాశాలు కల్పించబడతాయని వెల్లడిరచాయి. ఈ సెంటర్ బ్యాంకింగ్ సంస్థలకు రానున్న కాలంలో థర్డ్ పార్టీ సంస్థలపై ఆధారపడటాన్ని తగ్గిస్తుందని జీసీసీ పేర్కొంది. హైదరాబాద్‌లో దాదాపు 57,000 మంది సిబ్బందిని కలిగి ఉన్న కాగ్నిజెంట్, దాని ప్లాట్‌ఫారమ్‌లైన న్యూరో, ఎ లోసోర్స్‌లను ఉపయోగించి సిటిజన్స్ జీసీసీకి అదనపు శక్తిని ఇవ్వనుంది. అలాగే క్లౌడ్, డేటా, సైబర్ సెక్యూరిటీ-, ఇంటెలిజెంట్ ఆటోమేషన్ రంగాల్లో భవిష్యత్తు అవసరాలకు తగిన ఉత్పత్తులను కంపెనీ అందించనుంది. అమెరికా చెందిన సిటిజన్స్ సంస్థ, కాగ్నిజెంట్ చేతులు కలపటంపై తెలంగాణ ఐటీ మంత్రి శ్రీధర్ బాబు హర్షం వ్యక్తం చేశారు. ప్రస్తుతం హైదరాబాద్ బ్యాంకింగ్ అండ్ ఫైనాన్షియల్ రంగంలో ఆవిష్కరణలకు ప్రపంచ ప్రధాన కార్యాలయంగా మారిందని కాగ్నిజెంట్ ప్రతినిధి నాగేశ్వర్ చెరుకుపల్లి అన్నారు. పైగా అనేక జీసీసీల ఏర్పాటుకు హైదరాబాద్ డెస్టినేషన్‌గా మారింది. ప్రస్తుతం హైదరాబాదులో అత్యుత్తమ టాలెంట్ పూల్ అందుబాటులో ఉండటమే ప్రపంచ దేశాలకు చెందిన దిగ్గజ కంపెనీలను ఆకట్టుకోవటానికి కారణంగా నిపుణులు చెబుతున్నారు.

## ఢిల్లీ కాలుష్యానికి చెక్ పెట్టాల్సిందే

మంగళవారం నాడు ఆయన మాట్లాడుతూ...ఢల్లీ కాలుష్యానికి చెక్ పెట్టేందుకు ప్రజలు కూడా బాధ్యతగా ముందుకు రావాలన్నారు.పెట్రోల్, డీజిల్ కాలుష్యానికి ప్రధాన కారణాలు కాబట్టి వాహనాల్లో ఉపయోగించే ఇంధనంలో మార్పు అవసరమన్నారు. మనం దాదాపు రూ.22 లక్షల కోట్ల విలువైన శిలాజ ఇంధనాలను దిగుమతి చేసుకుంటు-న్నామని.. వాటికి ప్రత్యామ్నాయ ఇంధనాలు వినియోగించాల్సిన సమయం వచ్చిందన్నారు. 5 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థను చేరుకోవాలనే లక్ష్యంతో ముందుకువెళ్తున్న భారత్ రవాణా, విద్యుత్, నీరు, కమ్యూనికేషన్ రంగాలలో ప్రపంచస్థాయి సదుపాయాలను కల్పించడంపై దృష్టిపెడుతోందన్నారు. దిల్లీలో మూడ్రోజులు ఉంటే జబ్బు చేయడం ఖాయమని అన్నారు. కాలుష్యం విషయంలో దిల్లీ, ముంబయి రెడ్‌జోన్‌లో ఉన్నాయని తెలిపారు. దిల్లీలో పరిస్థితి ఇలాగే కొనసాగితే అక్కడి ప్రజల ఆయుర్దాయం 10 ఏళ్లకు తగ్గుతుందని.. వైద్య పరిశోధనను ఉటంకిస్తూ పేర్కొన్నారు. ఇప్పటికైనా ప్రజలు మేల్కొని శిలాజ ఇంధనాల వాడకాన్ని తగ్గించాల్సిన అవసరం ఉందని సూచించారు. రాష్ట్రాలలో మౌలిక సదుపాయాల కల్పన, ఆర్థిక వ్యవస్థకు ఏవిధంగా ప్రాధాన్యం ఇస్తామో అలాగే పర్యావరణాన్ని కూడా ముఖ్యమైన విషయాల్లో ఒకటిగా పరిగణించాలన్నారు. కాలుష్యాన్ని ఎదుర్కోవడానికి రహదారుల మౌలిక సదుపాయాల కల్పన కూడా ఓ పరిష్కారంగా పని చేస్తుందని గడ్కరీ పేర్కొన్నారు. అభివృద్ధి చెందిన దేశాల లాజిస్టిక్ ఖర్చులు 12 శాతం లోపు ఉంటే మన ఖర్చులు 16శాతం వరకు ఉన్నాయని.. 2026 చివరి నాటికి వాటిని సింగిల్ డిజిట్‌కు తగ్గించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కాగా స్విస్ ఎయిర్ క్వాలిటీ టెక్నాలజీ కంపెనీ ఐక్యూ ఎయిర్ కాలుష్యంపై రూపొందించిన 'ద వరల్డ్ ఎయిర్ క్వాలిటీ- రిపోర్ట్ 2024' నివేదిక ఇటీవల విడుదలైంది. దీని ప్రకారం.. ప్రపంచంలో అత్యధికంగా కాలుష్యం వెలువడే 20 నగరాల్లో 13 భారత్‌లోనే ఉన్నాయి. అస్సాంలోని బైర్నీహాట్ నగరం తొలిస్థానంలో నిలవగా.. తరువాతి స్థానాల్లో దిల్లీ, ఇతర నగరాలు ఉన్నాయి. ప్రపంచంలోనే అత్యంత కాలుష్యపూరిత రాజధానిగా దిల్లీ తొలి స్థానంలో కొనసాగుతున్నట్లు ఈ నివేదిక తెలిపింది. ఈ కాలుష్యం వల్ల అక్కడి ప్రజల ఆయుర్దాయం దాదాపు 5.2 సంవత్సరాలు తగ్గినట్లు అంచనా వేసింది. 2009 నుంచి 2019 వరకు భారత్‌లో ప్రతి ఏడాది కాలుష్య సంబంధిత వ్యాధుల వల్ల దాదాపు 1.5 మిలియన్ల మంది ప్రజలు ప్రాణాలు కోల్పోతున్నట్లు- గతేడాది విడుదలైన లాన్సెట్ హెల్త్ అధ్యయనం పేర్కొంది. దీని ఆధారంగా గడ్కరీ కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రత్యామ్నాయ ఇంధన వనరులపై ఆధారపడాల్సి ఉందన్నారు.

## జాతీయ పోషణ మహోత్సవం

### సత్యనగర్ అంగన్వాడి కేంద్రంలో ప్రత్యేక కార్యక్రమం

**హైదరాబాద్, (నినాదం):** జాతీయ పోషణ మహోత్సవ కార్యక్రమం సందర్భంగా తార్నాక డివిజన్ సత్యనగర్ అంగన్వాడి సెంటర్‌లో ఈ రోజు నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమానికి



గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి టిటియుసి రాష్ట్ర అధ్యక్షులు శోభన్ రెడ్డి హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో స్థానిక గర్భిణీ స్త్రీలకు మరియు చిన్నారులకు పౌష్టిక ఆహారాన్ని అందజేశారు. అలాగే, పోషణ విలువల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించేందుకు వివిధ కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆంగన్‌వాడి కార్యకర్తలు, సామాజిక సేవకులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, మరియు ఇతర స్వచ్ఛంద సంస్థల సభ్యులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ శ్రీమతి శ్రీలత శోభన్ రెడ్డి గారు మాట్లాడుతూ, మంచి ఆరోగ్యానికి దోహదపడే విధంగా మన రోజువారీ ఆహారంలో అన్ని రకాల ఆహార పదార్థాలను చేర్చుకోవడం ఎంతో ముఖ్యం అని పేర్కొన్నారు. ముఖ్యంగా అందుబాటులో చౌకగా లభించే పోషక విలువలతో నిండిన ఆకుకూరలు, పండ్లు, మిల్లెట్స్, గుడ్లు, పాలు వంటి ఆహార పదార్థాలను రోజువారీగా తీసుకోవాలని సూచించారు. అనంతరం టిటియుసి రాష్ట్ర అధ్యక్షులు శోభన్ రెడ్డి మాట్లాడుతూ, ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి పోషకాహారంతో కూడిన ఆహారం కీలకమని, ప్రతిఒక్కరూ పోషణ ఆహారంపై దృష్టి పెట్టాలని పిలుపునిచ్చారు.కార్యక్రమం సందర్భంగా గర్భిణీ స్త్రీలు, చిన్నారుల ఆరోగ్యంపై ప్రత్యేక పర్యవేక్షణ చేయబడింది. ఆరోగ్య పరీక్షలు, పౌష్టిక ఆహార ప్రదర్శనలు, మరియు పిల్లల ఆరోగ్య అభివృద్ధిపై శిక్షణ కార్యక్రమాలను నిర్వహించారు.

## రైతులకు గుదిబండగా అప్పులు

### తీర్చలేక నానాయాతన పడుతున్న అన్నదాత

జగిత్యాల : వ్యవసాయం కోసం రైతులు నానా అగచాట్లు పడుతున్నారు. ప్రధానంగా పంటపెట్టుబడుల కోసం నేటికీ వడ్డీ వ్యాపారస్థుల దగ్గర అప్పు తీసుకుని అవస్థలు పడుతున్నారు. తీసుకున్న అప్పులకు వడ్డీలు తడిసి మోపెడవుతుంది. ఈ సమస్యలను అధిగమించి రైతుకు అండగా ఉండాల్సిన ప్రభుత్వాలు రుణామాఫీ ప్రకటించి మొక్కుబడి తీర్చుకుంటున్నారు. దీంతో సమస్య తాత్కాలిక ఉపశమనం కలిగిస్తోంది తప్ప సమస్యను శాశ్వతంగా దూరం చేయడం లేదు. ఇదే సమయంలో అప్పుల ఊబినుంచి బయటపడడానికి ఆత్మహత్యలను వీరు ఆశ్రయిస్తున్నారు. దీంతో ఆయా రైతుల కుటుంబాలు మరింతగా ఊబిలో చిక్కుకుని పోతున్నాయి. తెలంగాణలో పరిస్థితిని మార్చేలా తీసుకుంటున్న చర్యలు సత్ఫలితాలు ఇస్తున్నారు. రైతులకు పెట్టబడతో పాటు రాయితీ విత్తనాలు,ఎరువులు అందుతున్నాయి. అలాగే బీమా సౌకర్యం రాబోతున్నది. ఇకపోతే 24 గంటల ఉచిత కరెంట్ అందుతోంది. సేంద్రియ వ్యవసాయానికి ప్రోత్సాహకాలు పెంచాలి. అంతేగాకుండా బలవంతంగా సేంద్రియ వ్యవసాయాన్ని ప్రోత్సహించాలి. ఇవన్నీ జాతీయస్థాయిలో జరగాలి. ఆయా రాష్ట్ర ప్రభుత్వాలుకూడా తెలంగాణ తరహాలో చొరవ తీసుకోవాలి. అప్పుడే మార్పు కనిపిస్తుంది. రైతులకు భరోఎసా దక్కి వ్యవసాయం ముందుకు సాగుతుంది. తెలంగాణలో రైతుబంధు సాయం అందడంతో ఇప్పుడు వీరిలో కొంత భరోసా పెరగింది. రైతు ఏ కారణంతో చనిపోయినా ఆ కుటుంబ సభ్యులు ఇబ్బందులు పడకుండా బీమా పరిహారంలో రూ.5 లక్షలు అందజేస్తారు. గ్రామాల్లోని రైతు సమన్వయ సమితుల సభ్యులు అధికారులకు సహకారం అందిస్తున్నారు. గ్రామాల్లోని రైతులు అధికారులకు పట్టాదారు పాసుపుస్తకాల్లోని వివరాలు, ఆధార్‌కార్డు, నామినీ, ఇతర విషయాలను చెబుతున్నారు.

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్
SHRIRAM Finance
స్వాధీనత నోటీసు
తేది: 15.04.2025
సం/- అధీకృత అధికారి శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

# సౌకర్యాలు లేమితో.. సతమతం

- ఎండ వేడిమికి ఇబ్బందులు పడుతున్న ఉపాధి కూలీలు
- గ్రామాల్లో ముమ్మరంగా కొనసాగుతున్న పనులు
- కనీసం కనిపించని మౌలిక వసతులు



**కోదాడ, (నినాదం):** ఉపాధి హామీ పనుల వద్ద మౌలిక వసతులు లేకపోవడంతో కూలీలు ప్రత్యామ్నాయ మార్గాలను వెతుక్కుంటున్నారు. పనులు జరిగే వద్ద టెంట్లు ఏర్పాటు చేయకపోవడంతో చెట్ల కింద కూలీలు కొంత సేపు తలదాచుకుని సేద తీర్చుకుంటున్నారు. ఇళ్లల్లో పనులు పూర్తి చేసుకుని ఉదయం 8 గంటలకే ఉపాధి పనులకు వెళ్తున్నారు. టెంట్లు లేకపోవడం, మెడికల్ కిట్లు ఇవ్వకపోవడం, మంచి నీటి సౌకర్యం కల్పించకపోవడంతో కూలీలు పడుతున్న ఇబ్బందులు వర్ణనాతీతం. ఎండ వేడిమిని తట్టుకోలేక సమీపంలోని చెట్లను ఆశ్రయిస్తున్నారు.గ్రామాల్లో కూలీల వలసల నివారణకు గాను 2005లో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని అప్పటి కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టింది. కూలీలకు ఉపాధి కల్పించేందుకు సంవత్సరంలో 100 రోజులు పనులు కల్పిస్తున్నారు. కూలీల వేతనాలు కూడా పెంచారు. కానీ పనుల వద్ద మాత్రం సౌకర్యాలు కల్పించకపోవడంతో ఉపాధి కూలీలు పడుతున్న ఇబ్బందులు వర్ణనాతీతం. పనుల వద్ద తగిన సౌకర్యాలు కల్పించకపోవడం తో అధికారులు విమర్శల పాలవుతున్నారు. మౌలిక వసతులు లేక ప్రత్యామ్నాయ మార్గాలను వెతుక్కుంటున్నారు. కనీసం పనుల వద్ద ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచడం లేదు. మెడికల్ కిట్లు సైతం అందజేయడం లేదని కూలీలు అంటున్నారు. ఎండలకు పని చేస్తున్న నేపథ్యంలో వడదెబ్బ తగలకుండా ఉండేందుకు ఓఆర్ఎస్ ప్యాకెట్లను అధికారులు అందుబాటులో ఉంచాలి. . మంచి నీళ్లు కూడా కూలీలు ఇంటి వద్ద నుండి బాటిల్స్ తెచ్చుకుని తాగుతున్నారు.

**జిల్లాలో 2.63 లక్షల జాబ్ కార్డులు...**

సూర్యాపేట జిల్లాలోని 23 మండలాల్లో 475 గ్రామాల్లో రెండు మాసాలుగా ఉపాధి పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. ఏప్రిల్, మే మాసాల్లో పనులు మరింత వేగవంతం కానున్నాయి. ఈ నేపథ్యంలో పనుల వద్ద సౌకర్యాలు కల్పించకపోవడం సరైంది కాదని కూలీలు అంటున్నారు. ఇదిలా ఉండగా పనులకు వచ్చే కూలీల వివరాలను ఎప్పటికప్పుడు నమోదు చేసేందుకు గాను నూతన సాంకేతిక పద్ధతిని అవలంభిస్తున్నారు. నేషనల్ మొబైల్ మానిటరింగ్ సిస్టమ్ ద్వారా పనులకు హాజరైన వారి వివరాలు పోర్టల్లో నమోదు చేస్తారు. జిల్లాలో 2.63 లక్షల మంది కూలీలకు జాబ్కార్డులు ఉన్నట్లు అధికారులు పేర్కొన్నారు. వేతనాలు కూడా రూ.300లకు పెంచారు. పెంచిన రూ.300 ఏప్రిల్ మాసం నుండి ఒకటి నుండి అమలు చేస్తున్నారు. .

**పనులు కలిపించకపోవడంలో అలసత్వం..**

కోదాడ నియోజకవర్గంలోని అనంతగిరి నడిగూడెం మునగాల మండలంలోని పలు గ్రామాలలో ఉపాధి హామీ కూలీలకు పనులు కల్పించడంలో అధికారులు విఫలం అయ్యారని,ఆయా గ్రామాల ప్రజల ఆరోపిస్తున్నారు. పనులు కల్పించే విషయంలో గ్రామాలలో ఏకపక్షంగా కొన్ని గ్రూపులకు మాత్రమే పని కల్పిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఫీల్డ్ అసిస్టెంట్లను విధులు నుండి తొలగించి పంచాయతీ కార్యదర్శులకు ఆ బాధ్యతల అప్పగించింది. కానీ వారిని విధుల్లోకి తీసుకోవాలని తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జర్నలిస్టు సంఘాలతో పాటు అన్ని సంఘాలు మద్దతు తెలపడంతో ప్రభుత్వం తన నిర్ణయం వెనక్కి తీసుకొని తిరిగి వారిని వీధుల్లోకి తీసుకుంది. విధుల్లో చేరిన ఫీల్డ్ అసిస్టెంట్ ల మాత్రం తమ పద్ధతిని మార్చుకోకుండా గ్రామాలలో గ్రామస్థాయి అధికారులతో కలిసి ఇష్టానుసారంగా పనులు చేయిస్తున్నారని గ్రామస్తుల నుండి బలమైన వాదనలు వినిపిస్తున్నాయి. మండల స్థాయి అధికారుల పర్యవేక్షణ సైతం కొరవడింది . దీంతో గ్రామీణ ప్రాంతాలలో ఉపాధి హామీ పని నమ్ముకుని జీవనం కొనసాగించాలనుకుంటున్న కూలీలకు ఇబ్బందికర పరిస్థితులు ఏర్పడుతున్నాయి... అధికారులు స్పందించి పూర్తిస్థాయిలో ఉపాధి హామీ పనులపై నిఘా ఉంచాలని, ప్రతి ఒక్కరికి పని కల్పించేలా ప్రణాళికలో ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

## ఉపాధి హామీ కూలీలకు వసతులు కల్పించాలి...

**– సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు, బద్దం కృష్ణారెడ్డి...**



ప్రస్తుతం ఎండలు మార్చేలోనే ప్రజలను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. అధికార యంత్రాంగం క్షేత్ర స్థాయిలో పర్యటించి గ్రామీణ జాతీయ ఉపాధి హామీ పథకంలో పని చేస్తున్న కూలీల సమస్యలు పరిష్కరించాలి.కూలీలకు పనిచేసే ప్రదేశాల్లో తాగు నీటితో పాటు సేద తీరడానికి టెంటు, అదే విధంగా ఓఆర్ఎస్ ప్యాకెట్లు, ప్రథమ చికిత్స పెట్టె వంటి కనీస సౌకర్యాలు కూడా కల్పించాలి. చాలా మంది కూలీలకు జాబ్ కార్డులు లేవని వారు పని చేసినా వారి ఖాతాలో డబ్బులు జమ కావడం లేదన్నారు. వెంటనే కొత్త జాబ్ కార్డులు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. పని చేస్తున్న కూలీలకు రూ.10 లక్షల ఇన్సూరెన్స్ వర్తింప చేయాలని డిమాండ్ చేశారు

కెనరా బ్యాంక్ ఎ ఎస్ రావు నగర్, రికవరీ సెక్షన్, రీజనల్ ఆఫీస్ హైదరాబాద్ సౌత్. ఫోన్: 040-23208655/8332940061
Ref: HYD/ASRNGR/13432/APR-2025 Date: 08-04-2025
విక్రయపు ప్రకటన నోటీస్
తేది: 08.04.2025, ప్రదేశం: హైదరాబాద్ అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

IN THE COURT OF THE HON'BLE III JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURTS. AT: HYDERABAD.

O.S. NO. 1442 OF 2025.

Between:
Riyaz Fathima and others.
Vs.
----PLAINTIFF.
The Tahsildar, Nampally Mandal and another.
---DEFENDANTS.

NOTICE

To
All Concerned.
---DEFENDANT No 2.

Sir/Madam,
Please take notice that the plaintiff has filed suit for declaration to declare the legal status of Late Mohammed Ashfaq in O.S.No. 1442 of 2025 and the same is posted to 07-05-2025 at 10.30 A.M. for objections. Incase anybody having any claims in the above suit, they may approach the above mentioned Hon'ble Court with their claim. Otherwise the matter will be decided in ex-parte.

(BY ORDER OF THE COURT)
M/s N.RAVINDER REDDY
M. RAJESH YADAV
Advocates
COUNSEL FOR PLAINTIFF

# అమ్మ కళ్ళు.. ఇద్దరికి వెలుగులు..!

- దుఃఖంలోనూ కొడుకులు, కూతురు తల్లి నేత్రాలు దానం
- ఎల్వీ ప్రసాద్ ఐ బ్యాంక్ కు నేత్రాలు తరలింపు
- కుటుంబాన్ని అభినందించిన సదాశయ ప్రతినిధులు



**గోదావరిఖని, ఏప్రిల్15 (నినాదం):** అమ్మ మరణించినా... ఆమె కళ్ళు మాత్రం ఈ లోకాన్ని చూస్తూనే ఉన్నాయి. అమ్మ కళ్ళను మట్టికో నిప్పుకో అర్పించకుండా... దుఃఖంలో కూడా మరో ఇద్దరు అంధులకు వెలుగులు ప్రసాదించడానికి మృతురాలి భర్త, కొడుకులు, కూతురు నేత్రదానం చేసి అందరికీ స్ఫూర్తిగా నిలిచారు. గోదావరిఖనికి చెందిన సంద చంద్రకళ(60) అనే గృహిణి అనారోగ్యంతో సోమవారం రాత్రి మృతి చెందగా, ఆమె నేత్రాలను కుటుంబ సభ్యులు మంగళవారం దానం చేసి మరో ఇద్దరికి కంటి చూపును ప్రసాదించి ఆదర్శంగా నిలిచారు. స్థానిక మార్కండేయ కాలనీకి చెందిన సంద గోపతి అనే సింగరేణి రిటైర్డ్ ఉద్యోగి భార్య చంద్రకళ, సోమవారం రాత్రి గుండెపోటుతో మృతి చెందింది. ఆమె నేత్రాలను దానం చేస్తే, ఇద్దరికి చూపును ప్రసాదించవచ్చని ఎల్వీ ప్రసాద్ ఐ బ్యాంక్ సీనియర్ టెక్నీషియషన్ ప్రదీప్ నాయక్ అవగాహన కల్పించారు. దీంతో మృతురాలి భర్త గోపతి. కొడుకులు, కోడళ్లు సాగర్-జ్యోతి, కుమార్-సౌజన్య, కూతురు, అల్లుడు స్వప్న-మధు స్పందించి ముందుకు వచ్చారు. మృతురాలి నేత్రాలను టెక్నీషియన్ ప్రదీప్ నాయక్ సేకరించి, హైదరాబాద్లోని ఎల్వీప్రసాద్ ఐ బ్యాంక్కు తరలించారు. తల్లిని కోల్పోయిన విషాదంలో కూడా మరో ఇద్దరు అంధులకు వెలుగులు పంచడానికి నేత్రదానం చేయడానికి ముందుకు వచ్చిన కొడుకులు, కూతురును సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్ష, కార్యదర్శులు టి.శ్రవణ్ కుమార్, లింగమూర్తి, భీష్మాచారి, గౌరవ అధ్యక్షుడు సానా రామకృష్ణారెడ్డి, సలహాదారులు నూక రమేశ్, ప్రచార కార్యదర్శి కే.ఎస్.వాసు, జిల్లా మహిళా అధ్యక్షురాలు వెల్ది కవిత అనంతరాములు, పట్టణ కార్యదర్శి బోళ్ల చంద్రశేఖర్, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు పి.మల్లికార్జున్ తో సుధీర్ గౌడ్ తదితరులు అభినందించారు. ఆమె మృతి పట్ల సంతాపాన్ని, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.

హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్
HDFC BANK
టెలి నెం. 18002100018/040-66588491- CIN L65920MH1994PLC080618 వెబ్‌సైట్: www.hdfcbank.com
డిమాండ్ నోటీస్
* చెల్లింపు తేది వరకు మరియు/లేదా వసూలయ్యేంత వరకు అయిన తదుపరి వడ్డీ, వ్యయాలు ఛార్జీలు, మొదలైన వాటితో.
సదరు రుణగ్రహీతలు పైన పేర్కొన్న విధంగా HDFCకు చెల్లింపుచేయడంలో విఫలమైతే, ఖర్చులు మరియు పరిణామాలకు పూర్తిగా సదరు రుణగ్రహీత(లు) బాధ్యతలపై సదరు చట్టంలోని సెక్షన్ 13(4) మరియు వర్తించు నియమాల క్రింద తెలిపిన సెక్యూర్డ్ ఆస్తి (ఆస్తులు / స్థిరాస్తి (స్థిరాస్తులపై) HDFC ముందుకు సాగుతుంది.
HDFC ముందస్తు వ్రాత పూర్వక అనుమతి లేకుండా పైన తెలిపిన సెక్యూర్డ్ ఆస్తి (ఆస్తులు)/స్థిరాస్తి (స్థిరాస్తులు) అమ్మకం. లీజు, ఇతరత్రా ఏ విధంగానైనా బదిలీ చేయటానికి సదరు చట్టం క్రింద సదరు రుణగ్రహీత(లు) నిరోధించబడినారు. ఏ వ్యక్తి అయినా సదరు చట్టంలోని నిబంధనలను లేదా దాని క్రింద రూపొందించిన నియమాలను ఉల్లంఘిస్తే, లేదా ఉల్లంఘించేందుకు ప్రేరేపిస్తే చట్టం క్రింద ఏర్పాటు చేసిన విధంగా కారాగార శిక్ష మరియు / లేదా జరిమానా విధించబడుటకు బాధ్యులవుతారు.
తేది: 15-ఏప్రిల్-2025 హెచ్‌డిఎఫ్‌సి లిమిటెడ్ తరపున
ప్రదేశం: హైదరాబాద్ సం/- అధీకృత అధికారి
రిజిస్టర్డ్ కార్యాలయం: హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ హౌస్, సేనాపతి బాపట్ మార్గ్, లోయర్ పరేల్ (వెస్ట్), ముంబయి - 400020

# విన్నర్ సిటీ సివిల్ కోర్టు




**హైదరాబాద్, నినాదం:** నగరంలోని పలు కోర్టులలో పనిచేస్తున్న సిబ్బంది 12, 13, 14 తేదీలలో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు. ఈ టోర్నమెంట్ లో సిటీ సివిల్ హైదరాబాద్ కోర్టు సిబ్బంది మొదటి బహుమతి, నాంపల్లి కోర్టు సిబ్బంది రెండవ బహుమతి సాధించారు. మంగళవారం సిటీ సివిల్ హైదరాబాద్ కోర్టు భవనాల సముదాయంలో విజేతలకు బహుమతుల ప్రధాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఎంప్లాయిస్ యూనియన్ ప్రెసిడెంట్ ఎస్.వి. సుబ్బయ్య ముఖ్యఅతిథిగా హాజరై బహుమతుల ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆటలు క్రీడాస్ఫూర్తితో పాటు శరీర దృఢత్వానికి దోహదం చేస్తాయన్నారు. కార్యక్రమంలో బోధన లక్ష్మారెడ్డి,వంశీలత, సురేందర్, నరేష్, రాకేష్ పాల్గొన్నారు.

# కంపు కొడుతున్న పట్టించుకోరా...!

- కూరగాయల మార్కెట్ వెనకవైపు పడి వేసిన చెత్త
- భయంకరమైన దుర్వాసన
- పట్టించుకోని మున్సిపల్ అధికారులు

**కోదాడ, ఏప్రిల్ 15(నినాదం న్యూస్) :** చెత్తాచెదారం నిల్వ ఉండి కంపు కొడుతున్న మున్సిపల్ అధికారులు పట్టించుకోవడం లేదు. దీంతో పట్టణ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కూరగాయల మార్కెట్ వెనుక వైపు చెత్త పేరుకుపోయి దుర్వాసన వెదజల్లుతుంది. దుకాణా దారులు వ్యర్థ పదార్థాలను తీసుకువచ్చి ఇక్కడ వేస్తున్నడంతో ఈ చెత్త పేరుకు పోతుంది. ఎప్పటికప్పుడు చెత్తను తొలగించాల్సిన మున్సిపల్ అధికారులు మాత్రం పట్టించుకోవడంలేదని మార్కెట్కు వచ్చే ప్రజలు ఆరోపిస్తున్నారు.మార్కెట్ కు వచ్చి బయటకు వెళ్లేవారు, లోపలికి వచ్చేవారు దుర్వాసన వస్తుండడంతో ముక్కు మూసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. రోజుల తరబడి చెత్త నిలువ ఉండడంతో జంతువులు ఆ చెత్తను చెల్లా చెదురు చేస్తూ రహదారిపైకి తీసుకువస్తున్నాయి. మార్కెట్ వెనుక వైపు ఉన్న డ్రైనేజీ సైతం బురద పేరుకుపోయి దుర్వాసన వెదజల్లుతుందని తక్షణమే మున్సిపల్ అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని ప్రజల కోరుతున్నారు.



# చేపల మార్కెట్‌కి స్థలాన్ని కేటాయించాలి

- ఫిషర్‌మెన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పింగిళి రాకేష్
- మున్సిపల్ కమిషనర్‌కి వినతిపత్రం



**జమ్మికుంట, ఏప్రిల్ 15 (నినాదం న్యూస్) :** జమ్మికుంట పట్టణంలో చేపలు అమ్ముకోవడానికి స్థలాన్ని కేటాయించాలని ఫిషర్ మెన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి పింగిలి రాకేశ్ మున్సిపల్ కమిషనర్ అయాజ్ కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పింగలి రాకేష్ మాట్లాడుతూ కొన్ని సంవత్సరాలుగా రైల్వే స్టేషన్ దగ్గర ఉన్న రోడ్డుపై ఫుట్ పాత్‌పై మత్స్యకారులు అష్టకష్టాలు పడి చేపలను అమ్ముతున్నారన్నారు. అక్కడ ఎలాంటి వసతులు లేకపోవడంతో అమ్ముకునే చాపలు కూడా త్వరగా చనిపోతున్నాయని దీంతో మత్స్యకారులకు నష్టం వాటిల్లుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆ రోడ్డు మార్గంలో వెళ్లే ప్రయాణికులకు ట్రాఫిక్ సమస్య కూడా ఏర్పడుతుందని వీటిని దృష్టిలో పెట్టుకొని ఇప్పటికైనా పాత మార్కెట్ లోని రూములలో కొన్ని మత్స్య కారులకు కేటాయించి జీవనభృతికి తోడ్పడాలని విజ్ఞప్తి చేశారు.



# రష్యా బాటలోనే.. ట్రంప్ యుద్ధం !

సంపాదకీయం

ఉక్రెయిన్ యుద్ధం ఇంకా ముగియనే లేదు...ట్రంప్ రూపంలో మరో యుద్ధం మొదలయ్యింది. ఉక్రెయిన్‌పై రష్యా దాడులతో ప్రపంచ ఆర్థిక వ్యవస్థ అనేక ఒడిదుడుకులను ఎదుర్కొంటోంది. ఇది ఇంకా కొనసాగు తుండగానే గాజాపై ఇజ్రాయిల్ దాడులు కూడా ప్రభావం చూపాయి. ఇలా అంత ర్జాతీయంగా జరుగుతున్న దాడుల కారణంగా ప్రపంచ మార్కెట్లు కుదుపునకు గురవుతున్నాయి. తాజాగా ట్రంప్ అమెరికా అధ్యక్షుడు కాగానే మరో రకమైన యుద్ధానికి తెరతీసారు. సుంకాలతో ప్రపంచ దేశాల ఆర్థిక వ్యవస్థపై దాడి మొదలు పెట్టారు. ఇది తమకూ వర్తిస్తుందని గుర్తించడం లేదు. అందుకే చైనా ధీటుగానే స్పందిస్తోంది. కొన్ని వస్తువులపై అమెరికాకు పోటీగా సుంకాలు విధించడంతో పాటు, మరికొన్న వస్తువులను అమెరికాకు సరఫరా చేయడం ఆపేసింది. ఉక్రెయిన్‌పై రష్యా దాడితో ఒక్క ఉక్రెయినే కాకుండా రష్యా కూడా కోలుకోలేని విధంగా దెబ్బతింది. అంతేగా కుండా యుద్ధానికి దిగితే విరమించుకోవడం అంత ఈజీ కాదని తెలిసి వచ్చింది. ఈవ్యవహారం సమసిపోక ముందే ఇప్పుడు ట్రంప్ తీరుతో ప్రపంచ ఆర్థిక వ్యవస్థ అనేక విధాలుగా ఒడిదుడుకులను ఎదుర్కొంటోంది. అంతకుమించి అమెరికాలో కూడా ప్రజలు తీవ్ర ఆందోళనకు గురవుతు న్నారు. రోడ్డెక్కి ధర్నాలు చేస్తున్నారు. ట్రంప్ విధానాలను తూర్పారా బడుతున్నారు. అయినా ట్రంప్‌లో ఏ మాత్రం పశ్చాత్తాపం కనిపించడం లేదు. ప్రపంచ దేశాలు అన్నిటినీ ట్రంప్ వచ్చీరాగానే ఆందోళ నలో పడేశాడు. అమెరికాలో చదువుకుంటున్న వారిని, అక్కడికి వెళ్లి ఉంటున్న వారిలో సైతం కంటిమీద కునుకు లేకుండా చేశాడు. ప్రపంచ దేశాల ప్రజలు ట్రంప్ చర్యలు చూసి నవ్వుకుంటు న్నారు. సకల దేశాలపై విధించిన సుంకాల వివరాలను ట్రంప్ ప్రకటించారు. కొన్ని దేశాల విషయంలో మాత్రం కొంత ఉదారతను చూపారు. నిరుద్యోగం భారీగా పెరగడం, ద్రవ్యోల్బణం కట్టడి చేయడం లక్ష్యంగా సమస్యలను తొలగిం చేందుకు ట్రంప్ సంకల్పించారు. అమెరికా మహా సంపన్న దేశం. మహాశక్తిమంత మైన దేశం. వైజ్ఞానిక, సాంకేతిక నవకల్పనలు అన్నీ ఆ దేశ ప్రతిభా ఫలాలే. ప్రపంచ అత్యుత్తమ విశ్వవిద్యాలయాలు, ప్రయోగ శాలలు, ఉత్కృష్ట కంపెనీలు అమెరికా లోనే ఉన్నాయి. అమెరికా డాలర్ రిజర్వ్ కరెన్సీగా ప్రపంచ దేశాల ఆమోదం పొందింది. అమెరికా గ్రీన్ కార్డ్, అమెరికా పాస్‌పోర్ట్ ప్రపంచ వ్యాప్తంగా ఎంతో మందిని ఆకర్శిస్తోంది. ఉద్యోగం దొరికితే చాలు అక్కడే స్థిరపడి పోవాలను కునే భారతీయులు ఎందరో. చైనా, ఇండియాతో సహా అనేక దేశాలు తమ విదేశ మారక ద్రవ్య నిల్వలలో అత్యధిక భాగాన్ని అమెరికా బాండ్ల రూపంలో భద్రపరచు కుంటున్నాయి. ప్రపంచంలో ద్రవ్యలోటు లేని ఏకైక దేశం అమెరికాయే గనుక ఆ దేశ బాండ్లు తమకు ఆర్థిక భద్రత సమకూరుస్తాయని ప్రపంచ దేశాలు భావిస్తు న్నాయి. దురదృష్ట వశాత్తు తమకు ఎలాంటి లబ్ధిని సమకూర్చడం లేదని ట్రంప్‌ను గెలిపించిన అమెరికా ప్రజలు భావిస్తున్నారు. ఆయన ఏ ఉద్దేశ్యంతో ఈ సుంకాల యుద్ధం మొదలు పెట్టారో కానీ...అమెరికా అధ్యక్షుడుగా రెండోసారి గెలిచిన తరువాత డోనాల్డ్ ట్రంప్ నిర్ణయాలు, చర్యలు సంచలనం కలిగిస్తున్నాయి. వాటి పర్యవసానాలు సుదీర్ఘకాలం ప్రపంచాన్ని, ఆర్థిక వ్యవస్థను ప్రభావితం చేయనున్నాయి. దేశదేశాల నుంచి ప్రతిభా వంతుల వలసలు అమెరికాకు నిలిచిపోతాయన్న ఆందోళనలను ట్రంప్ పట్టించుకోవడం లేదు. సరుకుల వాణిజ్యానికి గణనీయమైన విఘాతం కలుగుతుంది. సరఫరా చైన్ ఒడిదుడుకులు ఎదు ర్కొంటుంది. ట్రంప్ విధానాల పర్యవసానాలను ఎదుర్కోవడంలో చాలా సంపన్న దేశాలు చాలా జాగ్రత్తగా వ్యవహరిస్తున్నాయి. ట్రంప్ ఏవో భ్రమలతో దబాయిస్తున్నారని అందరికీ అర్థమవుతుంది. అమెరికాలోకి దిగుమతి అవుతున్న సరుకులపై భారీ సుంకాలతో సంభవించే ధరల పెరుగుదలను అమెరికా ప్రజలు భరించలేరు. ద్రవ్యోల్బణం పెచ్చరిల్లుతుంది. లక్షలాది ప్రజలు ఉద్యోగాలు కోల్పోయే ప్రమాదమున్నది. ట్రంప్ చర్యల కారణంగా అక్కడ ప్రస్తుతం నిత్యావసర వస్తువులు ధరలు అమాంతంగా పెరుగుతున్నాయి. ఇటువంటి పరిస్థితులను అమెరికా ప్రజలు సహించరు. అమెరికా ఫస్ట్ నినాదాన్ని స్వాగతిస్తూనే ట్రంప్ తీరును ఎండగడుతున్నారు. అమెరికన్లు కూడా ద్రవ్యోల్బణం తాకిడికి తీవ్రంగా గురవుతారు. ఇప్పటికే అమెరికా వ్యాప్తంగా అన్ని పెద్ద నగరాలలోను వేలాదిగా ప్రజలు వీధుల్లోకి వచ్చి ఆందోళనలు చేస్తున్నారు. ద్రవ్యోల్బణం, నిరుద్యోగిత పెరిగినప్పుడు ఈ ఆందోళనలు మరింత తీవ్రం కాక తప్పవు. అమెరికా ప్రజల ఆగ్రహావేశాలకు ట్రంప్ ఎలా ప్రతి స్పందిస్తారన్నది తెలియాల్సి ఉంది. అనవసరంగా తేనెతుట్టెను కదిపిన ట్రంప్, తనకూ పుతిన్‌కు పెద్దగా తేడా లేదని నిరూపించుకున్నారు. ఆధునిక యుద్ధాలు ప్రజల జీవన ప్రమాణాలను దెబ్బతీస్తా యని అనుభవంలోకి వచ్చింది. అమెరికా బాండ్లపై వడ్డీ రేట్ల తీరుతెన్నులను ఆయన తప్పక పరిగణ నలోకి తీసుకోవలసి ఉంటుంది. ట్రంప్ సుంకాల దెబ్బను కొన్ని దేశాలు తీవ్రంగానే ప్రతిఘటిస్తు న్నాయి. స్పందిస్తున్నాయి. ప్రతీకార సుంకాలను చైనా విధించింది. నీ బెదిరంపులను పట్టుకోబోమని తేల్చింది. కెనడా, యూరోప్ గట్టిగా ప్రతిఘటిస్తున్నాయి. సుంకాల సమరాన్ని అమెరికా అనివార్యం చేస్తే, చైనా వెనుకడుగు వేసే ప్రసక్తే లేదు. రాజీ లేని పోరుకు బీజింగ్ సమాయత్తమై ఉన్నది. ట్రంప్ ప్రారంభించిన వాణిజ్య యుద్ధంపై భారత్ ఆచితూచి అడుగేస్తోంది. మోదీ ప్రభుత్వం ఈ విషయమై జాగరూకతతో వ్యవహరించడం కూడా ముఖ్యమే. ప్రపంచ దేశాలపై విధించిన సుంకాలను 90 రోజుల పాటు నిలిపివేస్తున్నట్టు ట్రంప్ ప్రకటించడంతో అందరూ సంతోషిస్తున్నారు. ఈ యుద్ధ విరామంతో, ఆయనను ఆర్థిక వివేకం కలిగి ఆలోచన చేస్తే ఆయనతో పాటు..ప్రపంచ దేశాలకు కూడా మంచిదే. కానీ ఇలాగే సుంకాల యుద్ధం కొనసాగిస్తే...దానికి ఫలితం కూడా అనుభవించక తప్పదు. ట్రంప్ విధానాలతో ప్రపంచం ఆర్థిక మాంద్యంలోకి వెడుతోందని ఆర్థికవేత్తలు చాలా మంది గట్టిగా అభిప్రాయపడుతున్నారు. ఆర్థిక మాంద్యం ముంచుకు వస్తోందని కూడా పలువురు ఘంటాపథంగా చెబుతున్నారు.

# అటకెక్కిన మొక్కల పెంపకం

## ఎక్కడా కానరాని నర్సరీల హడావిడి
## సామాజిక అడవుల బాధ్యతను విస్మరించిన మంత్రి



నిజామాబాద్: తెలంగాణలో చేపట్టిన హరితహారం మంచి ఫలితాలు ఇచ్చింది. అయితే అందులో మంచి చెడులను విశ్లేషించి ముందుకు సాగాల్సిన కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దగా ఎక్కడా ఆ కార్యక్రమానికి ప్రాధాన్యం ఇవ్వడం లేదు. మొక్కలను నాటాలని సోషల్ ఫారెస్ట్, ఈజీఎస్ శాఖల అధికారులు దృఢనిశ్చయంతో గతంలో పనిచే శారు. కోతులు వాపస్ పోవాలన్న కెసిఆర్ నినాదాం కూడా బాఆనే పని చేసింది. కానీ ఇప్పుడు అలా జరగడం లేదు. మానవజాతి మనుడగకు చెట్లు సజీవసాక్ష్యం. వృక్షాలు అంతరించడం వల్లనే సరైన వర్షాలు కురువడం లేదని గుర్తించిన ముఖ్యమంత్రి కేసీఆర్ హరితహారం కార్యక్రమానికి అంకురార్పణ చేశారు. వరుణ దేవుడు కరుణించడంతో చాలాచోట్ల నాటిన మొక్కలు జీవం పోసు కున్నాయి. అయితే ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నా ఇది నిరంతరాయంగా కొనసాగాలి. దీనికి పెద్దపీట వేయాలి. హరితహారాన్ని ఒక మహోత్తర ఉద్యమంగా ముందుకు తీసుకెళ్లాలని కెసిఆర్ సన్నాహాలు చేసారు. మొక్కలు నాటించి ఈజీఎస్ కూలీల ద్వారా నాటిన మొక్కల చుట్టూ రక్షణ కంచెలు సైతం ఏర్పాటు చేయడానికి సన్నాహాలు చేసారు. గత హరితహారంలో పాఠశాల, ప్రభుత్వ దవాఖాన, ఎంపీడీవో, తహసీల్దార్ కార్యాలయాల ఆవరణలో నాటిన మొక్కలకు ప్రతిరోజు నీరుపట్టేలా ఏర్పాట్లు చేశారు. ప్రభుత్వం కోట్లాది రూపాయల ఖర్చుతో వివిధ శాఖల ఆధ్వర్యంలో పండ్లు, పూలు, అటవీ, మిశ్రమ జాతి మొక్కలతో ఇతర మొక్కల పెంపకాన్ని చేపట్టింది. వన విభాగం కింద ఒకటి, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఆధ్వర్యంలో నర్సరీలను నెలకొల్పి మొక్కల పెంపకం చేపట్టారు. ఈ నర్సరీల్లో పండ్ల విభాగంలో జామ, ఉసిరి, నిమ్మ, బొప్పాయి, కర్జూరా, ఫ్లవరింగ్, సాధారణ మొక్కలు కానుగ, చింత, నీలగిరి, కుంకుడు, వెదురు, వంటి మొక్కలు పెంచారు. నర్సరీలో ఉన్న మొక్కలకు నీరుపట్టి బతికించేందుకు సంబంధిత అధికారులు చొరవ తీసుకుంటూ, ఆయా నర్సరీ బాధ్యులకు ఎప్పటి కప్పుడు సూచనలు ఇస్తూ, వాటిని సందర్శిస్తూ, మొక్కల ఎదుగుదల తీరును పరిశీలించారు. వర్షాకాలం ప్రారంభం కాగానే జూలైలో కార్యక్రమం ప్రారంభం అయ్యేది. కానీ అటవీశాఖ మంత్రిగా కొండా సురేఖ అడవుల రక్షణ పెంపకంపై ఎక్కడా శ్రద్ధ పెట్టడం లేదు. నిరంతరాయంగా మొక్కలు పెంచే విధంగా కార్యాచారణ చేయడం లేదు. దీంతో మొక్కల పెంపకం అటకెక్కింది.

# పర్యావరణ విధ్వంసం పట్లని ప్రజలు

## పెరుగుతున్న ఎండలతో జనం అవస్థలు - మొక్కలు నాటాలన్న స్పృహ లేని సమాజం

పర్యావరణ విధ్వంసంపై దృష్టి పెట్టకపోవడంతో భానుడు చెలరేగి పోతున్నాడు. ఎండ వేడిమి, వడ గాడ్పులతో ప్రజలు అల్లాడిపోతు న్నారు. ఉత్తరభారతం అయితే క్రమంగా నిప్పుల కొలిమిలా తయార వుతోంది. గతంలో ఎప్పుడూ లేనంతగా ఈ యేడు చలికాలం వణికిస్తే.. ఎండాకాలం ఉడికిస్తోంది. ఇలాంటి విపరీత వాతావరణ పరిస్థితులకు మనం చేస్తున్న విధ్వంసం కారణమని గుర్తించడం లేదు. పాలకులతో పాటు.. ప్రజలు కూడా ఇందుకు బాధ్యులే. కొన్ని రోజులుగా క్రమంగా పెరుగుతున్న ఉష్ణోగ్రతలు రికార్డు స్థాయికి చేరుతున్నాయి. గాలిలో తేమ శాతం తగ్గిపోతోంది. మేఘాలు తొలగిపోయి పూర్తిగా పొడి వాతావరణం ఏర్పడడంతో సూర్యుని కిరణాలు నిటారుగా తాకుతుండ టంతో రేడియేషన్ పెరిగి భూమి బాగా వేడెక్కి ఉష్ణోగ్రతలు పెరుగుతు న్నాయి. మే వరకు ఇదే పరిస్థితి కొనసాగ నుందని వాతావరణ శాఖ నిపుణులు చెబుతున్నారు. ఈ క్రమంలో పరిశుభ్రత, పారిశుద్ధ్యానికి పెద్దపీట వేయాల్సిఉంది. పర్యావరణ పరిరక్షణ తమ బాధ్యత కాదన్న రీతిలో ఉండడం వల్లనే చెట్లను నరికేస్తున్నా చోద్యం చూశారు. అందుకే ఏటా మొక్కలు నాటుతున్నా..భూగర్భ జలాలు ఇంకేలా చేస్తున్నా.. ఏయేటి కాయేడు దేశంలో ఎండలు మండి పోతున్నాయి. ఇకపోతే ప్రస్తుత పరిస్తితులు చూస్తుంటే ఇదంతా మనకుగా మనం చేసుకున్న పర్యావరణ విధ్వంసానికి ప్రత్యక్ష నిదర్శనంగా చెప్పుకోవాలి. అడవు లను నరకడం, కాంక్రీట్ జంగల్‌ను పెంచడం, మొక్కల పెంపకాన్ని విస్మరించడం, భూగర్భ జలాలను తోడేయడం, ఇసుకను తవ్వితీయడం వంటి అనేకానేక చర్యలు ఇందుకు కారణ మయ్యాయి. దీనికితోడు పర్యావరణ విధ్వంసానికి తోడ్పడే ప్లాస్టిక్ విపరీతంగా వినియోగి స్తున్నాం. ప్లాస్టిక్ ఎంతటి విధ్వంసం సృష్టిస్తుందో ఎండలను బట్టి అర్థం చేసుకోవచ్చు. ఏటా విధ్వంసం జరుగుతున్నా దానిని అడ్డుకునే కఠిన చర్యలను అవలంబించడం లేదు. ఎవరికి వారు మాకేంటి లే అన్న ధోరణిలో ఉన్నారు. ఇవే మనలను అనేకానేక రోగాలకు కారణం చేస్తున్నాయి. ప్రధానంగా గతంలో ఎన్నడూ లేని విధంగా మంచినీటి సమస్య కూడా తీవ్రం అయ్యింది. ఇలాగే మనం ముందుకు సాగితే దేశం ఎడారిగా మారుతుందనడంలో సందేహం లేదు. దశాబ్దాలుగా దేశంలో పర్యావరణ హితమైన చర్యలకు పాలకులు కట్టుబడకపోవడం వల్ల పచ్చదనం మాయమయ్యింది. పచ్చదనం అన్నది లేకుండా పల్లెల్లో ఉన్న చెట్లను ఎక్కడిక్కడ నరికి వేశారు. గతంలో ఇంటిముందు ఉండే చెట్లను కూడా డబ్బుకోసం అమ్ముకున్నారు. ఇప్పుడు చాలా గ్రామాల్లో కోతుల బెడద కారణంగా చెట్లను తెగనరికే స్తున్నారు. అందుకే తెలుగు రాష్ట్రాలు ఎండవేడిమికి అతలాకుతలం అవుతు న్నాయి. ఉష్ణోగ్రతలు రోజురోజుకూ పెరిగి పోతున్నాయి. మండే ఎండలకు తోడు రెండు రాష్ట్రాల్లోను తాగునీటికి కటకట ప్రారంభం అయింది. మూడునుంచి నాలుగు డిగ్రీలు సాధారణ ఉష్ణోగ్రతలకు అదనంగా నమోదవుతుండ టంతో ప్రజలు బేజారెత్తుతున్నారు. ఉదయం నుండే మొదలవుతున్న ఎండవేడిమి సాయంత్రం అయినా ఎక్కడా తగ్గకపోవడం మరింత ఆందోళన కలిగిస్తోంది. ఏటా ఎండాకాలం బాధలను వానాకాలంటో గుర్తుంచుకోక పోవడం వల్ల మంచినీటి సమస్యలు పునరావృతం అవు తున్నాయి. తాగునీరు కాదుకదా రోజువారీ వాడకానికి సరిపడా నీటికి కూడా కటకట తప్పడం లేదు. ప్రధాన జలాశయాలు అడుగంటి పోవడంతో భూగర్భ జలాలు పాతాళానికి చేరుకున్నాయి. పాలకులు



కూడా కఠినంగా చర్యలు తీసుకుని పర్యావరణ విధ్వంసాన్ని ఆపకపోతే రానున్న రోజులు మరింత భయంకరంగా ఉండడం ఖాయమని పర్యా వరణ వేత్తలు హెచ్చరిస్తున్నారు. ఇంతకాలం మనం చేసిన విధ్వంసం కారణంగానే అన్ని ప్రాంతాల్లో సాధారణం కన్నా మించి ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. కనీసం ఒక్కొక్కరు ఒక్కో మొక్క నాటుతూ పోయినా కొంతయినా ఉపశమనం లభించేది. పరిసరాలను పరిశు భ్రంగా ఉంచుకోకపోతే వైరస్‌లు ఇకముందు కూడా దాడి చేస్తాయని గుర్తించాలి. ప్రభుత్వాలను తిడుతూ కూర్చునే బదులు మన ఇంటినుంచే పరిశుభ్రత అన్నద అలవాటు కావాలి. మొక్కలను పెంచడం మన బాధ్యత కావాలి.

# పెరుగుతున్న విద్యుత్ వినియోగం

## మండుటెండలతో అధిక వాడకం

**అమరావతి:** ఎపిలో ఇటీవల విద్యుత్ కోతల కారణంగా ఉత్పత్తి కూడా తగ్గడంతో సరఫరాలో తీవ్రిబ్బందులు తప్పడం లేదు. నానాటికీ పెరు గుతున్న ఉష్ణోగ్రతల కారణంగా సదరన్ డిస్కం పరిధిలోని జిల్లాల్లో విద్యుత్ వినియోగం గణనీయంగా పెరుగుతోంది. గతేడాది మార్చితో పోల్చుకుంటే ఈ ఏడాది మార్చిలో యూనిట్లు అధికంగా వినియో గించారు. ఈ ఏడాది ఫిబ్రవరి నుంచే ఉష్ణోగ్రతలు పెరుగు తూ వచ్చాయి. మార్చిలో గణనీయంగా పెరిగిన ఎండలతో ఇనియోగం ఆ మేరకు పెరిగింది. దీంతో ప్రజలు ఫ్యాన్లు, ఏసీలు, కూలర్ల వినియోగం పెంచారు. దీన్ని దృష్టిలో ఉంచుకొని అధికారులు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేపట్టే పనిలో ఉన్నారు. కోతలతో పాటు వినియోగం తగ్గించాలని సూచిస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లోనూ విద్యుత్ వినియోగం పెరిగినందున గ్రామీణ ట్రాన్స్‌ఫార్మర్ల సామర్థ్యం పెంచకపోతే సరఫరాలో ఆటంకాలు ఏర్పడే ప్రమాదం ఉందని అధి కారులు అంటున్నారు. గతంలో ఎన్నడూ ఇంతగా వినియోగంలేదని విద్యుత్‌శాఖ గణాంకాలు తెలుపుతున్నాయి. పెరుగుతున్న విద్యుత్ విని యోగానికి అనుగుణంగా ట్రాన్స్‌ఫార్మర్ల సామర్థ్యం పెంచుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిరది. ప్రస్తుతం రాష్ట్రంలో విద్యుదుత్పత్తి, సరఫరా బాగానే ఉన్నా, ట్రాన్స్‌ఫార్మర్ల సంఖ్యను తగినంతగా పెంచుకోకుంటే అవి తరచూ పేలిపోయే ప్రమాదం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు తీవ్ర వేడి కొనసా గడంతో ప్రజలు అల్లాడిపోతున్నారు. మధ్యాహ్న సమయంలో ఇంటి నుంచి బయటకు రావడానికే భయపడుతున్నారు. కోస్తా, రాయల సీమల్లో పలు చోట్ల 40 డిగ్రీలకు చేరువవుతోంది. మరో రెండుమూడు రోజులు ఎండ తీవ్రత పెరగనుందని వాతావరణ శాఖ తెలిపింది. ఇప్పుడే ఇలా ఉంటే ఇక మే నెలలో ఎలా ఉంటుందోనని ప్రజలు భయ పడుతున్నారు. మధ్యాహ్నం 12 నుంచి 3 గంటల వరకూ రోడ్లపై జన సంచారం కనిపించట్లేదు. భూగర్భజలాలు అడుగంటడం, భూతాపం పెరిగిపోవడంతో మంచినీటిసమస్య కూడా అధికం అవుతున్నది. బోర్లువేసి నీటిసమస్య కొంత తగ్గించాలని భావించినా ఎంత లోతుకు తవ్వినా నీళ్లు రాని పరిస్థితులు దాపురించాయి. వేసవి తాపంనుంచి ఉపశమనం పొందేందుకు ప్రభుత్వాలపరంగా ప్రత్యామ్నాయ ప్రణా ళికలు లేవు. రాష్ట్రంలోని జలాశయాల్లో కూడా నీటివనరులు వేసవి తాపానికి ఆవిరి అవుతున్నాయి. మండుతున్న ఎండలు అటు శారీరక అస్వస్థతలు పెంచడంతో పాటు ప్రజల దాహార్తిని కూడా పెంచు



తున్నాయి. ఉష్ణోగ్రతకు పక్షులు, పశువులు అసువులు బాస్తున్నాయి. ఉదయం పదిగంటలు దాటినప్పటినుంచీ రహదారులన్నీ నిర్మా నుష్యంగా మారుతున్నాయి. ఉష్ణోగ్రత ప్రభావం, వడగాడ్పులు తీవ్రతరం కావడంతో రాష్ట్రంలో రేడియేషన్ ప్రభావం కూడా పెరుగు తున్నదని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

# నవయుగ వైతాళికుడు వీరేశలింగం

3తెలుగులో తొలి నవల రచనకు నాంది పలికిన గొప్ప కవి ఆయన. మొదటి స్వీయ చరిత్ర రాసిన మహోన్నత వ్యక్తి ఆయనే. తెలుగులో తొలి ప్రహసనం వ్రాసింది కూడా ఆయనే. మొట్ట మొదటి వితంతు వివాహం జరిపించిన గొప్పతనం ఆయనదే. ఆయనే నవయుగ వైతా ళికుడిగా ప్రఖ్యాత గాంచిన కందుకూరి వీరేశలింగం పంతులు. బాల్య వివాహాల రద్దుకోసం ఉద్యమించిన మహోన్నతుడు, గొప్ప సంఘ సంస్కర్త. మూఢ నమ్మకాలపై యుద్ధం ప్రకటించిన బహుముఖ ప్రజ్ఞాశాలి కందుకూరి వీరేశలింగం పంతులు 1848 ఏప్రిల్ 16 రాజ మండ్రిలో జన్మించారు. బ్రిటిష్ హయాంలో బాల్య వివాహాలను నిరసిస్తూ ఆయన పెద్ద ఎత్తున ఉద్యమమే నిర్వహించారు. దీంతోపాటు అనేక సంఘ సంస్కరణలకు పాటు పడ్డారు. సామాజిక దురాచారాల నిర్మూలన కోసం నిరుప మానంగా కృషి చేశారు. ఆధునికాంధ్ర సమాజ పితామహుడిగా కీర్తి గడించిన కందుకూరి, బాల్య వివాహాలు రద్దు కోసం ఉద్యమిస్తూనే .. వితంతు వివాహలు జరిపించాలని కోరేవారు. దేశంలో మొదటి వితంతు వివాహం జరిపింది ఆయనే. సాహితీ వ్యాసంగంలోనూ విశేషంగా కృషిచేశారు కందుకూరి వీరేశ లింగం పంతులు. బహుముఖ ప్రజాశాలి అయిన కందుకూరి. మొట్ట మొదటి సహవిద్యా పాఠశాలను కూడా ప్రారంభించారు. తెలుగులో తొలి నవల వ్రాసింది. మొదటి స్వీయ చరిత్ర రాసింది కూడా ఆయనే. అంతేగాక తొలి ప్రహసనం కూడా కందుకూరి చేతినుంచి జాలువా రింది. కందుకూరి జయంతిని నాటకరంగ దినోత్సవంగా జరుపుకుం టారు. జాతికి నవయుగ వైతాళికుడు, సంఘ సంస్కర్త, మన తెలుగు జాతి గర్వించదగ్గ మహోన్నత వ్యక్తి . సంఘ సంస్కరణకు, సామాజిక దురాచారాల నిర్మూలనకు,తెలుగు సాహితీ వ్యాసంగంలోనూ నిరుప మానమైన కృషి చేసిన బహుముఖ ప్రజ్ఞాశాలి. యుగకర్త గా, హేతువా దిగా ప్రసిద్ధి పొందిన ఆయనకు గద్య తిక్కన అనే బిరుదు ఉంది. ఒక వ్యక్తిగా, సంఘసంస్కర్తగా, రచయితగా అనేక విషయాలలో ఆంధ్రులకు ఆయన ఆద్యుడు, ఆరాధ్యుడు. తెలుగు కవుల జీవిత చరిత్ర రాసిన మొదటి వ్యక్తి. విజ్ఞాన శాస్త్ర గ్రంథాలను తెలుగులోకి అనువదిం చిన తొలి తెలుగు రచయిత. ఆంధ్ర దేశంలో బ్రహ్మ సమాజం స్థాపకులు. యువజన సంఘాల స్థాపన కూడా ఆయనతోనే మొదల యింది. సమాజ సేవ కొరకు హితకారిణి అనే ధర్మ సంస్థను స్థాపించి, తన యావదాస్తిని దానికి ఇచ్చేశారు. 25 సంవత్సరాల పాటు రాజ మండ్రిలో తెలుగు పండితుడిగా పనిచేసి, మద్రాసు ప్రెసిడెన్సీ కళాశా లలో తెలుగు పండితుడిగా ఐదేళ్ళు పని చేసారు. తాము నమ్మిన సత్యాన్ని, సిద్ధాంతాన్ని తు.చ. తప్పకుండా పాటించిన ఆదర్శ వ్యక్తి. యుగకర్త గా ప్రసిద్ధి పొందిన ఆయనకు గద్య తిక్కన అనే బిరుదు ఉంది. ఆంధ్ర సమాజాన్ని సంస్కరణాల బాట పట్టించిన సంస్కర్త, వీరే శలింగం. ఆయన చేసిన ఇతర సంస్కరణా కార్యక్రమాలొక ఎత్తు, వితంతు పునర్వివాహాలొక ఎత్తు. అప్పటి సమాజంలో బాల్యంలోనే ఆడపిల్లలకు పెళ్ళిళ్ళు చేసేవారు. కాపురాలకు పోకముందే భర్తలు చనిపోయి, వితంతువులై, అనేక కష్టనష్టాలు ఎదుర్కొనే వారు. దీనిని రూపుమాపేందుకు వితంతు పునర్వివాహాలు జరిపించాలని విస్తృత ప్రచారం చేసారు. వీరేశలింగం హేతువాది. ఆయన జీవితం సంఘ సంస్కరణ, సాహిత్య కృషి రెండింటితో పెనవేసుకు పోయింది. ప్రభు త్వంలోని అవినీతిని ఏవగించుకుని ప్రభుత్వ ఉద్యోగ ప్రయత్నాన్ని, అబద్ధాలు ఆడక తప్పదని న్యాయవాద వృత్తిని వదులుకున్న వ్యక్తి అటువంటి దురాచారాలపై ధ్వజమెత్తి, తన సంస్కరణా భిలాషను నిరూపించు కున్నారు. ఉన్నత విద్యానంతరం వీరేశలింగం అధ్యాపక వృత్తిని చేపట్టారు. రాజమండ్రి, కోరంగి, ధవళేశ్వరం, మద్రాసులలోని పాఠశాలల్లో పని చేశారు. అధ్యాపకుడిగా పనిచేస్తుండడంతో 'పంతులు'గారని, వీరేశలింగం పంతులుగారని ప్రాచుర్యం పొందారు. సామాజిక రుగ్మతలను రూపుమాపడానికి 1876లో ఉపాధ్యావృత్తి నుండి జర్నలిస్టుగా మారి 'వివేకవర్ధిని' అనే మాసపత్రికను ప్రారంభిం చారు. మొదట ఈ పత్రిక మద్రాసు నుండి వచ్చేది. తర్వాత కొంతమంది స్నేహితులతో కలిసి, రాజమండ్రి లోనే సొంత ప్రింటింగ్ ప్రెస్ ఏర్పాటు చేసుకుని అక్కడి నుంచి పత్రికను నిర్వహించారు.ఆ రోజుల్లోనే లంచగొండితనం, మూఢ నమ్మకాలు, బాల్య వివాహాలు... ఇలా ఎన్నో అన్యాయాలు సమాజంలో జరుగుతుండేవి. వాటిపైకి తన పత్రిక 'వివేకవర్ధిని'ని ఆయన ఎక్కుపెట్టారు. ఉపన్యాసాలకే పరిమితం కాకుండా ప్రత్యక్షంగా, ఆచరణాత్మకంగా సంస్కరణలకు శ్రీకారం చుట్టారు. తొలి వితంతు పునర్వివాహాన్ని 11 డిసెంబర్ 1881న తన ఇంట్లోనే జరిపించారు. నవల, వ్యాసం, ఉపన్యాసం, విమర్శ వంటి ప్రక్రియలకు ఆద్యులు. తెలుగులో వచ్చిన తొలి సాంఘిక నవల 'రాజ



శేఖర చరిత్ర' (1878) పంతులు గారు రాసిందే. సంఘసేవలో వీరేశ లింగం ఎంత కృషి చేసారో, సాహిత్యం లోనూ అంతే కృషి జరిపారు. చదువుకునే రోజుల్లోనే రెండు శతకాలు రాసాడు. పత్రికలకు వ్యాసాలు రాస్తూ ఉండేవారు. వివేకవర్ధనిలో సులభశైలిలో రచనలు చేసేవారు. వ్యావహారిక భాషలో రచనలు చేసిన ప్రథమ రచయితలలో ఆయన ఒకరు. తెలుగు, సంస్కృతం, ఇంగ్లీషు భాషల్లో అద్వితీయ ప్రతిభ కలవారు కందుకూరి. ఆయన 130కి పైగా గ్రంథాలు రాసాడు. అన్ని గ్రంథాలు రాసిన వారు తెలుగులో అరుదు. సాంఘిక దురాచారాలను సంభాషణాత్మకంగా, వినోదాత్మకంగా విమర్శించే ప్రహసనాల వంటి ప్రయోగానికి వీరేశలింగమే ఆద్యుడు.ఆంధ్ర సమాజాన్ని సంస్కరణల బాట పట్టించిన సంస్కర్త, వీరేశలింగం 1919 మే 27 న మరణిం చారు. వీరేశలింగం గొప్ప సంస్కర్తే కాదు, గొప్ప కవి, రచయిత. తెలుగు సాహిత్యంలో ఆయన స్పృశించని సాహితీ ప్రక్రియ లేదు. ఆయన రచనలు, కవిత్వాల్లో కూడా అభ్యుదయ భావాలు నిండి ఉండేవి. తెలుగు సాహిత్యంలో ఆయనకు సమున్నతమైన స్థానం ఉంది. నవలలు, కథలు, వ్యాసాలు అన్ని రకాల సాహితీ ప్రక్రియల్లో వీరేశలింగం గారు తన దైన ముద్ర వేశారు. తెలుగు సాహిత్యం ఉన్నంత వరకూ వీరేశలింగం ఉంటారు. సంస్కరణోద్యమం ఉన్నంత వరకూ ఆయన పేరు చిరస్థాయిలో నిలుస్తుంది. ఆయన వ్యక్తి కాదు,గొప్ప వ్యవస్థ అనేది నూటికి నూరుపాళ్లు నిజం.

**రామ కిష్టయ్య సంగన భట్ల... 9440595494**

# పేరడీకి పెట్టింది పేరు ఎం.ఎస్

ఎమ్. ఎస్. నారాయణ (ఏప్రిల్ 16, 1951 – జనవరి 23, 2015) గా పిలువ బడే మైలవరపు సూర్యనారాయణ తెలుగు సినిమా హాస్యనటుడు, దర్శకుడు. దాదాపు 700 చిత్రాలలో నటించారు. కొడుకు, భజంత్రీలు చిత్రాలకు దర్శకత్వం వహించారు. ఆయన తాగుబోతు పాత్రలను పోషించడంలో పేరొందారు. గతంలో ఆయన భీమవరంలో తెలుగు అధ్యాపకుడిగా పనిచేశారు. శ్రీకాంత్, కృష్ణంరాజు నటించిన "మా నాన్నకు పెళ్ళి" చిత్రం ద్వారా తెలుగు చలనచిత్ర రంగానికి పరిచయమయ్యారు. అంతకు ముందు సినీ కథా రచయితగా పనిచేశారు. కథా రచయితగా పేరుపడ్డ తొలిచిత్రం వేగుచుక్క పగటిచుక్క. స్వగ్రామం పశ్చిమ గోదావరి జిల్లా లోని నిడమర్రు. వీరిది మధ్యతరగతి రైతు కుటుంబము. వీరి తండ్రి మైలవ రపు బాపిరాజు రైతు, తల్లి వెంకట సుబ్బమ్మ. పదవ తరగతి పూర్తి అయిన తరువాత నాలుగు మైళ్ళ దూరంలో ఉన్న పత్తేపురంలోని ప్రాచ్య కళాశాలలో ఐదు సంవత్సరాల భాషా ప్రవీణ కోర్సు చేశారు. పత్తేపురంలోని మూర్తిరాజు కళాశాలలో సినీ రచయిత పరుచూరి గోపాలకృష్ణ లెక్చరర్‌గా పని చేసేవారు. ఆయన వద్ద ఎంఎస్ శిష్యరికం చేశారు. అది ఆయన జీవితంలో రచయితగా స్థిర పడడా నికి పునాది వేసిందంటారు. తన క్లాస్‌మెట్ అయిన కళాప్రపూర్ణను ప్రేమించగా పరుచూరి వారే దగ్గరుండి పెళ్ళి చేయించడం విశేషం. వీరిది కులాంతర ప్రేమ వివాహము. పశ్చిమ గోదావరి జిల్లా కె.జి.ఆర్ కళాశాలలో అధ్యాపకుడిగా పనిచేశారు. కళారంగంపై ఉన్న ఆస్తకితో అధ్యాపకుడి పదవికి రాజీనామా చేసి నటనా రంగంలోకి అడుగులు వేశారు. మొదటగా రచయితగా చిత్ర పరిశ్ర మలోకి ప్రవేశించారు. ఎనిమిది చిత్రాలకు రచయితగా పనిచేశారు. ఎమ్మెస్ నటించిన తొలి సినిమా యమ్.ధర్మరాజు ఎం.ఎ. అయన కుమారుడు విక్రం కొడుకు చిత్రం ద్వారా తన చిత్ర ప్రస్థానాన్ని ప్రారంభించారు. తల్లి సుబ్బమ్మ ప్రోత్సాహంతో ఉన్నత విద్యాభ్యాసం చేసిన ఎంఎస్ ఖాళీ రోజుల్లో మాత్రం నాటకాలు వేస్తు గడిపే వారు. తన స్నేహితులతో కలిసి "బాలనాగమ్మ, భట్టి విక్రమార్క" వంటి పౌరాణిక నాటకాలు వేశారు. సాంఘిక నాటకాలకు తానే పాత్రలను ఎంపిక చేసుకుని దర్శకుడిగా నాటకాలు వేసి అందర్నీ మెప్పించే వారు. భీమవరం కేజీఆర్ఎల్ కళాశాలలో తెలుగు లెక్చరర్‌గా పనిచేస్తున్న సమయంలో దివిసీమ ఉప్పెన సంభవించగా తోటి కళాకారులతో కలిసి వివిధ ప్రాంతాల్లో నాటకాలు వేసి విరాళాలు సేకరించి దివి సీమ ప్రజలకు అందిం చారు. 1996లో "పెదరాయుడు" చిత్రంలో తొలిసారిగా వెండి తెరపై కనిపించారు. అయితే అంతుకు ముందే వెగుచుక్క–పగటి చుక్క, ప్రయత్నం, ముగ్గురు మొనగాళ్లు, పేకాట పాపారావు చిత్రా లకు అద్భుతమైన కథలు అందించి సినీ రంగంలో తన స్థానాన్ని సుస్థిరం చేసుకున్నారు. దర్శకుడు రవిరాజా పినిశెట్టితో రుక్మిణీ సినిమా కథ చర్చల్లో ఆయన హావ భావ ప్రదర్శనకు ముగ్దుడై హాస్య నటుడిగా ఎమ్ ధర్మరాజు ఎం. ఏ. అవకాశం కల్పించారు. పుణ్య భూమి నాదేశం, రుక్మిణి (సినిమా) చిత్రాల్లో చిన్న పాత్రలు వేసినప్ప టికి 1997లో ఈవీవీ దర్శకత్వంలో మా నాన్నకు పెళ్ళి సినిమాలో తాగుబోతు తండ్రి పాత్ర ఆయనకు ఎంతో పేరు తెచ్చి పెట్టింది.

# నిర్ధోషి అయితే కాకాణి ఎందుకు పారిపోయినట్లు?




**నెల్లూరు,ఏప్రిల్15(నినాదం న్యూస్):** మాజీ మంత్రి కాకణి గోవర్ధన్ రెడ్డి మోసాలకు వ్యతిరేకంగా పోరాడిన తనపై అక్రమ కేసులు పెట్టించారని మాజీ మంత్రి, సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఆరోపించారు. తాను నిర్ధోషినని చెప్పుకునే కాకణి నెల్లూరు నుంచి ఎందుకు పారిపోయారని సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ప్రశ్నించారు. కరోనా ఆనందయ్య మందు కేసులో మంగళవారం నెల్లూరు రైల్వే కోర్టుకు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి హాజరయ్యారు. నర్మదా రెడ్డి ఆనందయ్య మందును ఆన్‌లైన్లో అమ్మకాలు పెట్టారని చెప్పారు. ఈ సందర్భంగా సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి మాట్లాడుతూ.. కాకణి లాంటి పనికిమాలిన వ్యక్తులను మంత్రులుగా, జిల్లా అధ్యక్షుడిగా జగన్ చేశారని మండిపడ్డారు. వైఎస్ భారతి గురించి మాట్లాడిన టీడీపీ నాయకులను పార్టీ నుంచి తీసేసిన నేత చంద్రబాబు అని చెప్పారు. వల్లభనేని వంశీ, కాకణి లాంటి నేతలు ఇళ్లల్లో ఆడవాళ్లను తిడితే జగన్ అసెంబ్లీలో నవ్వుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మెహుల్ చొక్సీ పంజాబ్ నేషనల్ బ్యాంక్ మోసగాడు, బాంబు బ్లాస్టింగ్ కేసులో ఉన్నా వారిని సైతం పోలీసులు పట్టుకున్నారని.. కానీ కాకణి మాత్రం పోలీసులకు చిక్కకుండా తప్పించుకు తిరుగుతున్నారంటే అంతకుమించిన ఘనుడు కాకణి అని సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి విమర్శలు గుప్పించారు. కాకణి తన మీద 17 కేసులు పెట్టించారని అన్నారు. తాను కాకణిపై చేస్తున్న విమర్శలకు తనను, తన తల్లిదండ్రులను సైతం అసభ్యంగా తిట్టారని సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. తనను కాకాని తిట్టించిన వైసిపీ మాజీ ఎమ్మెల్యే భాషా, ఎమ్మెల్సీలను ఇలానే తిట్టిస్తాను బరిస్తారా అని ప్రశ్నించారు. పట్టపగలు అనుమతులు లేకుండా క్వాడ్జిని కాకణి దోచుకున్నారని ఆరోపించారు. రౌడీలు, హిజ్రాలను పంపి తనను బద్నామ్ చేయాలని చూశారని అన్నారు. అలాంటి వ్యక్తిని జిల్లా అధ్యక్షుడిగా పెట్టిన వైసిపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆలోచించాలని అన్నారు. తప్పుచేసిన కాకణి పోలీసులకు దొరకకుండా పారిపోయి తిరుగుతున్నారని ఆరోపించారు. మీడియా ముందు మాట్లాడే వైసీపీ నేతలు.. కాకణి తప్పు చేయకపోతే పోలీసులకు అప్పగించాలని సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి సవాల్ విసిరారు. కాకణి చేసిన పాపాలకు తానే అనుభవిస్తున్నాడని సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అన్నారు. తన మీద కాకణి తప్పుడు కేసులు పెడితే పోలీస్ స్టేషన్‌లో పోలీసులకు సహకరించానని తెలిపారు. కాకాణి, వంశీ వంటి నేతలను జగన్ అదుపు చేయలేదని.. అందుకే వైసీపీ 11 సీట్లకు మాత్రమే పరిమితమైందని సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అన్నారు. 61వేల టన్నుల క్వార్ట్జ్ అక్రమంగా తవ్వేశారని 2003 లోనే మైనింగ్ అధికారులు ఫిర్యాదు చేశారని.. అప్పట్లో పోలీసులు పట్టించుకోలేదన్నారు. నేదురు మల్లి, ఆనం బ్రదర్స్‌తో తాను ధీటు-గా పోరాడా నని గుర్తుచేశారు. ఎన్నడూ లేని విధంగా కాకాణి తనపై 17 అక్రమ కేసులు పెట్టించారని మండిప డ్డారు. తాను ధీటు-గా ఎదుర్కొన్నానని..కాకాణిలా పారిపోలేదని.. పోలీసులకు సహకరించానని తెలి పారు. వైసీపీ నేతలు తనపై లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

## అమరావతి పునర్నిర్మాణ కార్యక్రమం

**-మే 2న రానున్న ప్రధాని మోడీ**

**-మంత్రులు పనితీరు మార్చుకోవాల్సిందే**

**-కేబినేట్ భేటీ తరవాత మంత్రులతో చంద్రబాబు**



**అమరావతి, ఏప్రిల్15 (నినాదం న్యూస్):** ఆంధ్రప్రదే శ్‌లో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అమరా వతి పునః నిర్మా ణంపై పరత్యేక దృష్టిసారించింది.. ఇప్పటికే పలు రకాల పనులకు సీఆర్డీఏ అథారిటీ, ఏపీ కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చే శాయి.. అయితే, గతంలో అమరావతి శంకుస్థాపన కార్యక్రమానికి హాజరైన ప్రధాని నరేంద్ర మోడీ.. ఇప్పుడు, అమరావతి పునఃనిర్మాణానికి కూడా రాబోతు న్నారు.. మే 2వ తేదీన అమరావతిలో ప్రధాని నరేం ద్రమోడీ పర్యటన కొనసాగనుంది.. అమరావతి పునర్నిర్మాణ పనుల్లో భాగంగా మోడీ పర్యటన ఉంటుందని సీఎం చంద్రబాబు నాయుడు మంత్రు లకు తెలిపారు.. మూడేళ్లలో శాశ్వత సచివా లయం, అసెంబ్లీ , హైకోర్టు, రహదారులు పూర్తి చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నట్టు వివరించారు ఇంఛార్జ్ మంత్రుల పర్యటనల్లో మూడు పార్టీల నేతల భాగస్వామ్యం ఉండాలని స్పష్టం చేశారు సీఎం చంద్రబాబు నాయుడు.. రెవెన్యూ సంబంధిత అంశాలను త్వరితగతిన వరిష్కరించాలని సూచిం చారు.. రెవెన్యూ సమస్యల్లో పోలీసుల జోక్యం అంశాలను పరిష్కరించాలన్న సీ ఎం. సూర్యఘర్ పథకం అమలు మరింత వేగం పెంచాలని దిశానిర్దేశం చేశా రు.. వచ్చే నెల 2వ తేదీన ఏపీకి ప్రధాని నరేంద్ర మోడీ వస్తారని ఈ సందర్భంగా మంత్రులకు వివరించారు ముఖ్యమంత్రి నారా చం ద్రబాబు నాయుడు.. కాగా, కేబినెట్ భేటీ- ముగి డడడసిన తర్వాత మంత్రులతో ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. కొన్ని విషయాల్లో ఎన్నిసార్లు చెప్పినా మార్పు రాదా? అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు.. తిరుపతిలో గోవుల మృతిపై వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అసత్య ప్రచారాన్ని తిప్ప కొట్టడంలో మంత్రులు వైఫల్యం చెందారని మండిపడ్డారు. దేశంలో ఎక్కడా అమలు చేయలేని సంక్షేమ కార్యక్రమాలు మనం అమలు చేస్తుంటే.. ప్రజల్లోకి తీసుకెళ్లడంలో మంత్రులు విఫలం అవుతున్నారని దుయ్యబట్టారు.. జిల్లాలు యూనిట్‌గా తీసుకొని పార్టీ.. ప్రభుత్వం.. మంత్రులు సమన్వయంతో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి బలంగా తీసుకుని వెళ్లాలన్నారు..

### నిబంధనలను ఉల్లంఘించే

# మిల్లర్లను ఉపేక్షించం



**-ధాన్యం సకాలంలో మద్దతు ధరలకు కొనాల్సిందే**

**-ధాన్యం కొన్న 24 గంటల్లోనే రైతుల ఖాతాల్లో నగదు**

**-పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్**

**విజయవాడ,ఏప్రిల్15(నినాదం న్యూస్):** రైతుకు కష్టం.. నష్టం కలిగితే సహించేది లేదని.. నిబంధ నలు ఉల్లంఘించే మిల్లులను డీ ట్యాగ్ చేస్తామని.. చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని, అవ సరమైతే ఇతర జిల్లాల మిల్లర్ల ద్వారా సేకరిస్తామని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ స్పష్టం చేశారు.వివిధ మార్కెట్‌యార్డులో ని కొనుగోలు కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. ధాన్యపు రాశుల్ని పరిశీలించి, రైతులతో మాట్లాడారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఖరీఫ్‌లో కనీవిని రీతిలో దాదాపు 38 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని రూ. 8,300 కోట్లతో ఆరు లక్షల మంది రైతుల నుంచి కొనుగోలు చేయడం జరి గిందని.. రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమమే ధ్యే యంగా ప్రణాళికాయుతంగా వ్యవహరించి ధాన్యం సేకరణ చేసినట్లు తెలిపారు. 24 గంటల్లోపే ధాన్యం సొమ్ము నేరుగా రైతుల ఖాతాల్లో జమయిం దన్నారు. చిన్నచిన్న లోటుపాట్లు- ఉన్నా సరిదిద్దు కొని ముందడుగు వేయడం జరిగిందని, గౌరవ ముఖ్యమంత్రి కూడా ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. మార్చి 31న ఖరీఫ్ ధాన్యం కొనుగోలు పూర్తయిన వెంటనే రబీ సీజన్‌కు సంబంధించి మొట్టమొదట నెల్లూరు జిల్లాపై దృష్టిసారించినట్లు తెలిపారు. గత రెండేళ్ల కాలంలో ఆ జిల్లా నుంచి ఒక్క బస్తా కూడా కొనుగోలు చేయలేదన్నారు. అక్కడి రైతులు, స్థానిక ప్రజాప్రతినిధుల కోరిక మేరకు తొలిసారిగా 1,30,000 మెట్రిక్ టన్నులు కొనుగోలు చేయడం జరిగిందని.. ఖరీఫ్ నుంచి రబీకి వచ్చినందున ఇంకా కొనుగోళు జరుగుతున్నాయని వివరించారు. ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధర మేరకు మిల్లర్లు ధాన్యం సేకరించడం లేదని, అదేవిధంగా తరుగు పేరిట అధిక కోతలు విధిస్తున్నట్లు కొందరు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని, పరిస్థితిని స్వయంగా తెలుసుకునేందుకు క్షేత్రస్థాయిలో పర్యటిస్తున్నట్లు తెలిపారు. నిబంధనలు ఉల్లంఘించే మిల్లర్లపై చట్టపరంగా కఠినంగా వ్యవహరిస్తామని, ఏ ప్రభుత్వం చేయని విధంగా కూటమి ప్రభుత్వం రైస్ మిల్లర్లకు అండగా నిలిచిందని, గత ప్రభుత్వం వదిలివెళ్లిన రూ. 400 కోట్ల బకాయిలను కూడా చెల్లించడం జరిగిందన్నారు. రైతులు ఇబ్బందిపడేలా మిల్లర్లు వ్యవహరించొద్దన్నారు. ఎన్‌టీ-ఆర్, కృష్ణా జిల్లాల్లో లక్ష మెట్రిక్ టన్నులు అయినా రెండులక్షల మెట్రిక్ టన్నులు అయినా సేకరిస్తామని, రైతులు ఆందోళనతో తక్కువ ధరకు అమ్ముకోవద్దని సూచించారు. ఆర్‌ఎస్‌కే ద్వారా తమ ధాన్యాన్ని మద్దతు ధరకే అమ్ముకోవచ్చని.. ట్రక్ షీట్ ఆధారంగా 24 గంటల్లోపే ధాన్యం సొమ్ము రైతుల ఖాతాల్లో పడుతుందని మంత్రివర్యులు భరోసా కల్పించారు. ఎన్‌టీఆర్ జిల్లాకు సంబంధించి బుడమేరు వరదల కారణంగా నష్టపోయిన రైతులకు సంబంధించి దాళ్వా పంట ఆలస్య మైనందున ఈ-పంటలో నమోదైన ఖరీఫ్‌ని రబీలోకి వచ్చేలా వెసులుబాటు కల్పించాలని శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాద్ విజ్ఞప్తి చేశారని.. ఈ మేరకు వెంటనే అధికారులను అప్రమత్తం చేసి ఆ మేరకు వెసులు బాటు కల్పించినట్లు తెలిపారు. రబీ కొనుగోళ్లు ప్రారంభమైనా అకాల వర్షాల వల్ల రైతులు కొంత ఇబ్బందికర పరిస్థితుల్లో తడిస్తే ధాన్యం పాడవుతుందనే ఉద్దేశంతో త్వరత్వరగా మిల్లులకు పంపించాలనుకోవడం.. దాన్ని ఆసరాగా చేసుకొని కొందరు మిల్లర్లు రైతులను ఇబ్బందిపెడుతున్నారని మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాద్ అన్నారు. మంత్రి క్షేత్రస్థాయిలో పర్యటించినట్లు తెలిపారు. కూటమి ప్రభుత్వం రైతులకు అండగా ఉంటుందని, బుడమేరు వల్ల నష్టం వాటిల్లినా ఈసారి దిగుబడి వచ్చిందన్నారు.

# టిటిడి గోశాలపై అసత్య ఆరోపణలు

**-మాజీ ఛైర్మన్ భూమనపై చర్యలు**

**-ఎస్పీకి ఫిర్యాదు చేసిన బోర్డు సభ్యుడు భాను**




**తిరుపతి,ఏప్రిల్15(నినాదం న్యూస్):** వైసీపీ నేత, టిటిడి బోర్డు మాజీ ఛైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డిపై తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు అధికారులు చర్యలు తీసుకునేందుకు సిద్ధమయ్యారు. ఎస్వీ గోశాలలో గోవులు మృతి చెందాయని అసత్య ప్రచారాలపై భూమనపై ధర్మకర్తల మండలి ఫిర్యాదు చేసింది. ఈ సందర్భంగా బోర్డు సభ్యుడు భాను ప్రకాష్ రెడ్డి జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజుకు ఫిర్యాదు చేశారు. ఎస్వీ గోశాలలో 100 గోవులు మరణించాయని, పవిత్రమైన గోశాలను గోవధ శాలగా మార్చారంటూ కరుణాకర్ రెడ్డి తప్పుడు ఆరోపణలు చేశారని భాను ప్రకాష్ రెడ్డి ఫిర్యాదులో పేర్కొన్నారు. ఇలాంటి నిరాధార ఆరోపణలు చేసిన భూమన కరుణాకర్ రెడ్డిపై కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని పోలిసులను లిఖిత పూర్వకంగా కోరారు. భక్తుల మనోభావాలు దెబ్బతినేలా భూమన కరుణాకర్ రెడ్డి వ్యవహరించారని భాను ప్రకాష్ రెడ్డి తెలిపారు. ఎస్వీ గోశాలపై అసత్య, అబద్ధపు ప్రచారాన్ని చేశారు.. కరుణాకర్ రెడ్డి దృష్టికి లోపం ఉంది ఏమో.. ఇష్టం వచ్చినట్లుగా అసత్య ప్రచారం చేస్తున్నారు.. నోరు ఉంది కదాని ఇష్టం వచ్చినట్లు- మాట్లాడారు.. నిరాధార ఆరోపణలు చేసిన భూమనపై పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేయామని కోరాం.. కరుణాకర్ రెడ్డి ఛైర్మన్ గా ఉన్నప్పుడు పెద్ద సంఖ్యలో గోవులు చనిపోయాయి.. గతంలో మేము వైసీపీ హాయంలో జరిగిన అక్రమాలపై ఆధారాలతో బయట పెట్టామని తేల్చి చెప్పారు. వైసీపీ హాయంలో పురుగులు పట్టిన ఆహారాన్ని గోవులకు పెట్టారని భాను ప్రకాష్ రెడ్డి ఆరోపించారు.అలాగే టిటిడిలో జరుగుతున్న అక్రమాలపై విజిలెన్స్ విచారణ కొనసాగుతోంది అని భాను ప్రకాష్ రెడ్డి పేర్కొన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు వైసీపీ చేసినా అక్రమాల అన్నిటిపైనా చర్యలు తీసుకుంటుందన్నారు. భూమన కరుణాకర్ రెడ్డి ఒక్కడే కాదు.. అందరి అవినీతిని బయటకు తీస్తానని చెప్పుకొచ్చారు. తాను స్థానికుడిని కావడంతో టిటిడి కన్నా తనవద్దే ఎక్కువ సమాచారం ఉంటుంది.. భవిష్యత్తులో టీటీడీపై ఎలాంటి ఆధారాలు లేకుండా అసత్య ప్రచారాలు చేసినా, మాట్లాడినా ఏ స్థాయి వ్యక్తి పైనా అయినా సరే కఠినమైన చర్యలు తీసుకుంటాం.. ఆ దిశగా బోర్డులో నిర్ణయం తీసుకుంటామని భాను ప్రకాష్ రెడ్డి వెల్లడించారు.

# చిత్తూరులో పరువు హత్య

**-మతాంతర వివాహం చేసుకున్న యువతి మృతి**

**-కూతురును కుటుంబమే కడతేర్చిందన్న అనుమానం**

**-ఆ దిశగా దర్యాప్తు చేపట్టిన పోలీసులు**




**చిత్తూరు, ఏప్రిల్ 15 (నినాదం న్యూస్):** చిత్తూరు నగరంలో దారుణం జరిగింది. మతాంతర వివాహం చేసుకున్న ఓ యువతి పుట్టింట్లో అనుమానాస్పద స్థితిలో మృతి చెందడంతో పరువు హత్యగా పోలీసులు భావిస్తున్నారు. తన భార్యను పుట్టింటి వారికి అప్పగించి.. తిరిగి వచ్చిన మరుసటి రోజే చనిపోయిందని, ఇది పరువు హత్యగా పోలీసులు అనుమానిస్తున్నారు. ఆ దిశగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. చిత్తూరు పట్టణానికి చెందిన యాస్మిన్ భాను అనే యువతి.. చిత్తూరు జిల్లాలోని పూతలపట్టుకు చెందిన సాయితేజను ప్రేమించింది. ఈ విషయం తెలుసుకున్న ఇరు కుటుంబాలు వారి వివాహానికి ఒప్పుకోలేదు. దీంతో గత ఫిబ్రవరిలో ఇద్దరూ ఇంట్లో నుంచి వెళ్ళిపోయి నెల్లూరులో ప్రేమ వివాహం చేసుకొని అక్కడే నివాసం ఉంటున్నారు. కాగా ఇటీవల యువతి తండ్రికి సీరియస్‌గా ఉందని కుటుంబ సభ్యులు ఆమెకు ఫోన్ చేయడంతో యాస్మిన్ కన్నవారింటికి వచ్చింది. అయితే మారుసటి రోజు యాస్మిన్ అనుమానాస్పదరీతిలో మృతి చెందింది. సమాచారం అందుకున్న పోలీసులు విచారణ చేపట్టగా.. ప్రేమ వివాహం చేసుకొని పరువు తీసావని తండ్రి తిట్టడంతో, మనస్తాపం చెంది రాత్రి తన గదిలో ఉరి వేసుకుందని ఆమె తల్లి పోలీసులకు తెలిపింది. దీంతో పోలీసులు ఆ గదిలో పరిశీలించారు. ఉరి వేసుకున్న ఆనవాళ్ళు ఏమీ లేకపోవడంతో అనుమానించి యాస్మిన్ తల్లిని, సోదరిని అదుపులోకి తీసుకున్నారు. తండ్రితో పాటు పలువురు బంధువులు పరారీలో ఉన్నారు. వారి కోసం గాలిస్తున్నట్లు పోలీసులు చెప్పారు. ఈ కేసును పరువు హత్య కోణంలో దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు. అయితే విషయం తెలుసుకున్న భర్త.. తన భార్యను కన్నవారే చంపేసి, మార్చురీలో శవాన్ని చూపించారంటూ తీవ్రంగా విలపించాడు. ఈ ఘటన ఆదివారం జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. చిత్తూరు స్థానిక బాలాజీ నగర్‌కు చెందిన యాస్మిన్‌బాను (26) ఎంబీఏ పూర్తి చేసిందని, బీటెక్ చదివిన సాయితేజ్‌తో కాలేజీ రోజుల్లోనే ఏర్పడిన పరిచయం ప్రేమకు దారితీసిందని, ఈ క్రమంలో వారిద్దరూ వివాహానికి సిద్ధమయ్యారన్నారు. అయితే సాయితేజ ఎస్సీ వర్గానికి చెందిన వాడు కావడంతో ముస్లిం అయిన యాస్మిన్ తల్లిదండ్రులు షౌకత్ అలీ, ముంతాజ్ అంగీకరించలేదన్నారు. దీంతో వారు ఈ ఏడాది ఫిబ్రవరి 9న నెల్లూరులో వివాహం చేసుకున్నారు. అయితే తమ తల్లిదండ్రుల నుంచి ప్రాణహాని ఉందని, తమకు రక్షణ కల్పించాలని అదే నెల 13న తిరుపతి డీఎస్పీని కలిసి కోరారన్నారు. దీంతో పోలీసులు ఇరు కుటుంబాలను పిలిపించి కౌన్సెలింగ్ ఇచ్చి పంపించినట్లు చెప్పారు. కొద్ది రోజుల తర్వాత యాస్మిన్ కుటుంబ సభ్యులు ఫోన్‌లో కుమార్తెతో మాట్లాడటం మొదలుపెట్టారు. తండ్రి షౌకత్ అలీకి ఆరోగ్యం బాగాలేదని, ఒకసారి వచ్చి చూసి వెళ్లాలని యాస్మిన్‌ను పదేపదే కోరడంతో ఆదివారం ఉదయం సాయితేజ తన భార్యను తీసుకువచ్చి యాస్మిన్ కన్నవారింట్లో దించి వెళ్లిపోయాడు. ఆ తర్వాత కాసేపటికే సాయితేజ తన భార్యకు ఫోన్ చేస్తే కలవలేదు. దీంతో అనుమానం వచ్చి నేరుగా వారింటికి వెళ్లగా.. యాస్మిన్ ఇంట్లో లేదని, ఆత్మహత్య చేసుకోవడంతో ప్రభుత్వాసుపత్రి మార్చురీలో ఉందని సమాధానం చెప్పడంతో.. ఆసుపత్రికి వెళ్లి భార్య మృత దేహాన్ని చూసి బోరున విలపించాడు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

### లిక్కర్ స్కామ్ కేసులో

# కీలక పరిణామం

**-మాజీ ఎంపి విజయసాయికి సిట్ నోటీసులు**



**అమరావతి,ఏప్రిల్15(నినాదం న్యూస్):** వైసీపీ హయాంలో జరిగిన లిక్కర్ స్కామ్ కేసులో కీలక పరిణామం చోటు- చేసుకుంది. మాజీ ఎంపీ విజయసాయిరెడ్డికి సిట్ అధికారులు నోటీసులు జారీ చేశారు. ఈనెల 18వ తేదీన విచారణకు రావాలని నోటీసుల్లో పేర్కొన్నారు. విజయవాడ సీపీ కార్యాలయంలో విచారణకు హాజరు కావాలని ఆదేశించారు. గతంలో లిక్కర్ స్కామ్ కేసుపై సాయిరెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ మేరకు సాక్షిగా వాంగ్మూలం ఇచ్చేందుకు రావాలంటూ సిట్ అధికారులు నోటీసుల్లో పేర్కొన్నారు. ఇదిలా ఉండగా.. మద్యం కుంభకోణంలో కీలక పాత్ర పోషించిన వైఎస్ జగన్ మోహన్ రెడ్డి బంధువు, వైసీపీ ప్రభుత్వ ఐటీ- సలహాదారు రాజ్ కసిరెడ్డి కోసం పోలీసులు, సిట్ అధికారులు గాలింపు చర్యలు ముమ్మరం చేశారు. విచారణకు హాజకావాలని హైకోర్టు చెప్పినా.. ఆదేశాలను లెక్కచేయకుండా కసిరెడ్డి తప్పించుకుని తిరుగుతున్నాడు. ఈ మేరకు హైదరాబాద్‌లో సోమవారం నాడు ఏకకాలంలో 15 చోట్ల సిట్ అధికారులు సోదాలు నిర్వహించారు. రాయదుర్గం, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌లో ఉన్న కసిరెడ్డి ఇళ్లు, కార్యాలయాల్లో తనిఖీలు చేశారు. అలాగే అతని బంధువులు, స్నేహితులు, ఆత్మీయుల ఇళ్లలోనూ సోదాలు చేశారు. ఏక్తా హైట్స్, కసిరెడ్డి భార్య డైరెక్టర్‌గా ఉన్న అరేటి ఆస్పత్రి, అలాగే అతని అత్త ఇంట్లోనూ దాడులు నిర్వహించారు. మద్యం కుంభకోణంలో ప్రతి నెలా రూ.60 కోట్ల చొప్పున ఐదేళ్లపాటు- దాదాపు రూ.3 వేల కోట్లు- వసూలు చేయడంలో కసిరెడ్డి ప్రధాన ప్రాతధారిగా ఉన్నట్లు- అధికారులు గుర్తించారు. ఈ మేరకు విచారణ హాజరుకావాలని కోరగా.. ఇటీ-వల హైకోర్టును ఆశ్రయించారు. అక్కడ చుక్కెదురు కావడంతో తప్పించుకుని తిరుగుతున్నాడు. మరోవైపు అతను దేశం విడిచి పారిపోకుండా అధికారులు లుక్ అవుట్ నోటీ-సులు సైతం జారీ చేశారు.

# జిల్లాలో పీ-4 సర్వే ఆధారంగా గుర్తింపు

**-గుర్తించిన కుటుంబాలకు ఆర్థిక, సామాజిక ప్రణాళిక**

**-కలెక్టర్ లక్ష్మీశ వెల్లడి**



**విజయవాడ,ఏప్రిల్15(నినాదం న్యూస్):** జిల్లాలో పీ-4 సర్వే ఆధారంగా గుర్తించిన ప్రతి బంగారు కుటుంబానికీ ఆర్థిక, సామాజిక అభివృద్ధి ప్రణాళిక రూపకల్పనకు కృషిచేయడం జరుగుతోందని, ఇందులో భాగంగా గ్రామ, వార్డు సచివాలయ స్థాయిలో బంగారు కుటుంబాల నుంచి సమాచా రాన్ని సేకరించడంలో జిల్లాస్థాయి అధికారులు.. క్షేత్రస్థాయి అధికారులతో పటిష్ట సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ ఆదేశించారు. బంగారు కుటు-ంబాలు- మార్గదర్శుల అనుసంధానం, బంగారు కుటుంబాల ఆర్థిక, సామాజిక అభివృద్ధి ప్రణాళికల రూపకల్పనకు తీసు కోవాల్సిన చర్యలపై కలెక్టర్ లక్ష్మిశ మంగళవారం ఎంపీడీవోలు, మునిసిపల్ కమిషనర్లతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. అనంతరం కలెక్టరేట్ శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో డీఎల్‌డీ వోలతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి దార్శనికతకు అనుగుణంగా పీ-4 విధానం అమల్లో భాగంగా గుర్తించిన బంగారు కుటుంబాల సమగ్రాభివృద్ధికి మార్గదర్శులతో అనుసంధానం చేయాల్సిన అవసరముందని, ప్రతి బంగారు కుటుంబ స్థితిగతులు, అందుబాటులో ఉన్న వనరులు, ప్రస్తుతం ప్రభుత్వం నుంచి అందుతున్న సహాయం, మార్గదర్శుల నుంచి అవసరమయ్యే వనరుల మద్దతు తదితరాలతో ప్రతి బంగారు కుటుంబానికీ స్వల్పకాలిక, మధ్యకాలిక, దీర్ఘకాలిక ప్రణాళికలను రూపొందించి, అమలుచేయాల్సిన అవసరముందన్నారు. ఈ నేపథ్యంలో తొలిదశలో గుర్తించిన సచివాలయాల పరిధిలోని 2,260 బంగారు కుటుంబాల్లో గ్రామ, వార్డు సచివాలయ సిబ్బంది ప్రతి బంగారు కుటుంబాన్ని సందర్శించి, 18 అంశాలకు సంబంధించిన సమాచారాన్ని తీసుకోవాలని, వీటి ఆధారంగా అధికారులు నివేదికలు రూపొందించి, సమర్పించాలన్నారు. డీఎల్‌డీవోలు, ఎంపీడీవోలు, మునిసిపల్ కమిషనర్లు దీనిపై ప్రత్యేకంగా దృష్టిసారించాలని, పక్రియను సమర్థవంతంగా పర్యవేక్షించాలని ఆదేశించారు. తర్వాతి దశలో తలసరి ఆదాయం (పీసీఐ), జిల్లా స్థూల రాష్ట్రీయోత్పత్తి (జీడీడీపీ), ప్రతి రంగంలోనూ స్థూల విలువ జోడింపు (జీవీఏ)లో వృద్ధికి ప్రణాళికాయుత చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ లక్ష్మిశ వివరించారు.సమావేశంలో గ్రామ, వార్డు సచివాలయాల ప్రత్యేక అధికారి జి.జ్యోతి, విజయవాడ డీఎల్‌డీవో నిర్మల, తిరువూరు డీఎల్‌డీవో శ్యామల తదితరులు హాజరయ్యారు.

### అమెరికాలో

# రోడ్డు ప్రమాదం

**-తెలుగు విద్యార్థిని పరిస్థితి విషమం**

**గుంటూరు,ఏప్రిల్15(నినాదం న్యూస్):** అమెరికా టెక్సాస్‌లోని డెంటన్ నగరంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు తెలుగు విద్యార్థినిలు తీవ్రంగా గాయపడగా, వారిలో ఒకరి పరిస్థితి విషమంగా ఉంది. ఈ ఘటన గత శనివారం తెల్లవారు జామున జరిగింది. ఎన్.బోనీ బ్రే స్ట్రీ డబ్ల్యు. యూనివర్శిటీ డ్రైవ్ సమీపంలో ఈ ప్రమాదం జరిగినట్టు తెలుస్తుంది. ఆంధ్రప్రదేశ్‌లోని గుంటూరు జిల్లాకు చెందిన దీప్తి వంగవోలు, ఆమె స్నేహితురాలు కలిసి గత శనివారం తెల్లవారు జామున కాలినడకన ఇంటికి చేరుకోబోతుండగా, వేగంగా వచ్చిన గుర్తు తెలియని వాహనం వారిద్దరినీ ఢీకొట్టింది. వెంటనే ఆ వాహనం డ్రైవర్ అక్కడి నుంచి పారిపోయాడు. దీప్తి తలకు లోతైన గాయం అయిందని, ఆమెకు శస్త్ర చికిత్స జరుగుతోందని స్థానిక మీడియా తెలిపింది. మరో విద్యార్థిని కూడా తీవ్రంగా గాయపడిందని అయితే ఆమెకు ప్రాణాపాయం లేదని అమెరికా మీడియా నివేదికలు తెలిపాయి. డెంటన్ పోలీసులు ఈ హిట్ అండ్ రన్ ఘటనపై దర్యాప్తు చేపట్టారు. పరారీలో ఉన్న డ్రైవర్‌ను, ప్రమాదానికి కారణమైన వాహనాన్ని గుర్తించడానికి ప్రజల సహాయం కోరుతూ అధికారులు ప్రకటన విడుదల చేశారు.

# ప్రభుత్వ పథకాల లబ్దిదారులకు అందేలా పకడ్బందీగా కార్యాచరణ చేపట్టాలి

- ఇందిరమ్మ ఇండ్ల మంజూరు ప్రక్రియ వేగవంతం చేయాలి
- వేసవిలో త్రాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని చర్యలు చేపట్టాలి
- రెవెన్యూ సదస్సులకు కార్యాచరణ చేపట్టాలి
- రాజీవ్ యువ వికాసం, ఇందిరమ్మ ఇండ్లు, త్రాగునీరు, భూ భారతి పై అధికారులతో సమీక్ష చేసిన ఇంచార్జ్ కలెక్టర్ డాక్టర్ శ్రీజ



**ఖమ్మం, ఏప్రిల్15( నినాదం న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న పథకాల లబ్ది అర్హులకు అందేలా పకడ్బందీగా కార్యాచరణ అమలు చేయాలని ఇంచార్జ్ కలెక్టర్ డా. పి. శ్రీజ అన్నారు. మంగళవారం ఇంచార్జ్ కలెక్టర్, కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో అధికారులతో రాజీవ్ యువ వికాసం, ఇందిరమ్మ ఇండ్లు, త్రాగునీరు, భూ భారతి లపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంచార్జ్ కలెక్టర్ మాట్లాడుతూ, యువతకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించడం కోసం రాజీవ్ యువ వికాసం పథకం ప్రవేశపెట్టినట్లు, ఈ పథకం ద్వారా చిన్న తరహా పరిశ్రమలు లేదా యూనిట్ల ఏర్పాటుకు యువతకు సబ్సిడీతో 4 లక్షల వరకు ఆర్థిక సహాయం అందించనున్నట్లు తెలిపారు. జిల్లాలో ఎస్సి కార్పొరేషన్ ద్వారా 29091, గిరిజన సంక్షేమ శాఖ ద్వారా 14220, బీసీ కార్పొరేషన్ ద్వారా 41881, మైనారిటీ కార్పొరేషన్ ద్వారా 6658 దరఖాస్తులు, మొత్తంగా 91850 దరఖాస్తులు సోమవారం నాటికి అందినట్లు, అన్ని దరఖాస్తులు ఆన్లైన్ ప్రక్రియ పూర్తిచేసినట్లు ఇంచార్జ్ కలెక్టర్ అన్నారు. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం దరఖాస్తుల పరిశీలన ప్రక్రియకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల విషయమై అర్హులై, ప్లాట్లు ఉన్న ఎల్1 జాబితాను ఎంపిడివో సంతకంతో తీసుకొని, ఆమోదం కొరకు ఇందిరమ్మ కమిటీ ముందు ఉంచాలన్నారు. ఇందిరమ్మ కమిటీ ఆమోదం తర్వాత మండల ప్రత్యేక అధికారి ఆయా జాబితాను జిల్లా ఇంచార్జ్ మంత్రివర్యుల ఆమోదం కొరకు సమర్పించాలన్నారు. ఇంచార్జ్ మంత్రుల ఆమోదం తప్పనిసరి అని తెలిపారు. వేసవి దృష్ట్యా జిల్లాలో త్రాగునీటికి ఎక్కడా సమస్యలు తలెత్తకుండా అన్ని చర్యలు చేపట్టాలని ఇంచార్జ్ కలెక్టర్ అన్నారు. నియోజకవర్గాల వారిగా కావాల్సిన పనుల విషయమై నివేదిక సమర్పించాలన్నారు. ఇంట్రా, గ్రిడ్ లకు 1 లేదా 2 బఫర్ లు పెట్టాలన్నారు. క్రొత్తగా కాలనీలు, హాబీటేషన్ లు ఏర్పడ్డ చోట పైప్ లైన్ పొడిగింపుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. వనరుల మరమ్మత్తులు, ప్రత్యామ్నాయ వనరులు, వనరులు లేనిచోట ముస్నగు వాటికి ఖర్చు విషయమై క్షేత్ర స్థాయిలో పరిశీలన చేసి ప్రతిపాదనలు సమర్పించాలన్నారు. అత్యవసర త్రాగునీటి అవసరాల నిమిత్తం కలెక్టర్ వద్ద నిధుల మంజూరికి పనుల గుర్తింపు వెంటనే చేపట్టాలన్నారు. భూ భారతి అమలుకు ప్రభుత్వం చర్యలు చేపడుతున్నట్లు ఇంచార్జ్ కలెక్టర్ అన్నారు. భూ భారతి అమలు విషయమై పైలట్ ప్రాజెక్ట్ క్రింద జిల్లాలోని నేలకొండపల్లి మండలాన్ని ఎంపిక చేశారని తెలిపారు. మండల హెడ్ క్వార్టర్స్ లో భూ భారతి చట్ట అమలుపై అవగాహన కార్యక్రమం చేపడతామన్నారు. గ్రామాల్లో రెవెన్యూ సదస్సుల ఏర్పాటుకు షెడ్యూల్ రూపొందించాలన్నారు. గ్రామాల్లో రెవెన్యూ సదస్సుల విజయవంతానికి తహసీల్దార్, ఎంపిడివో, ఎంపీవో, పంచాయతీ కార్యదర్శులు సమన్వయంతో లబ్ధిదారుల సమీకరణ, అవగాహన కల్పనకు పటిష్టమైన ఏర్పాటు చేయాలన్నారు.

ఈ సమావేశంలో జెడ్పి సిఇఓ దీక్షా రైనా, జిల్లా పంచాయతీ అధికారిణి ఆశాలత, మిషన్ భగీరథ ఇఇ పుష్పలత, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, ఎంపిడిఓ లు, ఎంపీవో లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పథకాల పటిష్ట అమలుకు నియోజకవర్గ ప్రత్యేక అధికారుల నియామకం

**- ఉత్తర్వులు జారీచేసిన ఇంచార్జ్ కలెక్టర్ డా. శ్రీజ**



**ఖమ్మం, ఏప్రిల్15( నినాదం న్యూస్):** జిల్లాలో ఇందిరమ్మ ఇండ్లు, రాజీవ్ యువ వికాసం పథకాలు అర్హులైన లబ్ధిదారులకు అందేలా పటిష్ట పర్యవేక్షణకు నియోజకవర్గ స్థాయి ప్రత్యేక అధికారులను నియమిస్తూ ఇంచార్జ్ కలెక్టర్ డా. పి. శ్రీజ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఖమ్మం నియోజకవర్గానికి జెడ్పి సిఇఓ దీక్షా రైనా, పాలేరు కు ఎస్డీసి ఎం. రాజేశ్వరి, మధిర కు జిల్లా పంచాయతీ అధికారిణి ఆశాలత, వైరా కు డివిజనల్ పంచాయతీ అధికారి టి. రాంబాబు, సత్తుపల్లి నియోజకవర్గానికి ఎల్. రాజేంద్ర గౌడ్‌లు ప్రత్యేక అధికారులుగా నియమించినట్లు ఆ ఉత్తర్వుల్లో తెలిపారు. దరఖాస్తుల సర్వే, వందశాతం అర్హులైన లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియకు నియోజకవర్గ ప్రత్యేక అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేస్తారన్నారు. పథకాల గ్రౌండింగ్ కు నియోజకవర్గ ప్రత్యేక అధికారులు చర్యలు చేపట్టాలని, ఒక్క ఫిర్యాదు రాకుండా ప్రత్యేక శ్రద్ధతో పర్యవేక్షణ చేపట్టాలని ఇంచార్జ్ కలెక్టర్ ఆదేశించారు.

## అగ్ని మాపక వారోత్సవాల పోస్టర్ల ఆవిష్కరణ



**నిజామాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 15 (నినాదం న్యూస్) :** అగ్ని మాపక వారోత్సవాల పోస్టర్లను రైల్వే ఎస్సై సాయారెడ్డి మంగళవారం రైల్వే స్టేషన్‌లోని పోలీస్ స్టేషన్‌లో ఆవిష్కరించారు. 14నుంచి20వ తేదీ వరకు అగ్నిమాపక వారోత్సవాలను నిర్వహించనున్నట్లు ఫైర్ ఆఫీసర్ నర్సింగ్ రావు, అగ్నిమాపక సిబ్బంది తెలింపారు. వన్ టౌన్ ఎస్సై మొగిలయ్య, ఏఎస్సై హమీద్ ఖాన్, రైల్వే సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పెట్రేగిపోతున్న అక్రమ గ్రావెల్ తోలకాల అక్రమార్కుల ఆగడాలు

**ప్రజలు తిరుగుబాటుతో నిలిచిపోయిన తోలకాల**




**మణుగూరు ఏప్రిల్ 15( నినాదం న్యూస్) :** మణుగూరులో అక్రమ తోల కాల అక్రమార్కుల ఆగడాలు రోజురోజుకీ రెచ్చిపోతున్నారు. తమను ఎవరు పట్టించుకోరు అనే ధీమాతో ఇసుక అక్రమార్కులు, గ్రావెల్ తోలకాల అక్రమార్కులు ఆగడాలు అడ్డు అదుపు లేకుండా పోతున్నాయి. మణుగూరు మండలంలో సాంబయ్య గూడెం పగిడేరు తదితర ప్రాంతాల్లో గ్రావెల్ అక్రమార్కులు గడిచిన రెండు నెలలుగా ఎటువంటి అనుమతులు లేకుండానే గ్రావెల్ తోలుకాలకు తెర లేపారు. ముందుగా సాంబయ్య గూడెం గుట్టపై అక్రమ తోలకాలకు పాల్పడ్డ అక్రమార్కులు ప్రజలు రాజకీయ పార్టీలు తిరుగుబాటు చేయడం తోఅక్కడి నుంచి పనులు నిలిపివేయడం జరిగింది. మరల రాజకీయ నాయకుల అండ దండలతో సాంబయ్య గూడెం పగిడేరు మధ్యన ఉన్న పేరంటాల చెరువులో అక్రమ తొల కాలు సాగిస్తున్నారు. సంబంధిత అధికారులు ఎవరు అక్రమార్కులని నిలుపుదల చేయకపోవడంతో రోజురోజుకు మరింత రెచ్చిపోతున్నారు. ప్రభుత్వము నుండి అనుమతులు తీసుకొని రైల్వే ట్రాక్ పనులకు గ్రావిల్ తోలకాలను జరపాల్సి ఉంది. రైల్వే ట్రాక్ పనుల్లో కూడా అనేక అక్రమాలకు పాల్పడుతూ, గ్రావెల్ తోల కాళ్లకు తెగబడ్డారు. మణుగూరు సింగరేణి నుంచి భద్రాద్రి పవర్ పాయింట్ కి బొగ్గును సరఫరా చేసే రైల్వే ట్రాక్ పనుల్లో ఉపయోగించవలసిన గ్రావెల్ మెటల్ ను, విస్మరించి చెరువు మట్టిని తోలడంతో ప్రజలు తిరుగుబాటు చేశారు. సాంబయ్య గూడెం పగిడేరు మధ్య ఉన్న పేరంటాల చెరువులో అక్రమ తవ్వకాలు జరుపుతుండగా ఇరు గ్రామాలకు చెందిన ప్రజలు తిరుగుబాటు చేసి గుత్తేదారు పనులను నిలుపుదల చేశారు. అయినా సంబంధిత అధికారులు ఎవరు అక్కడికి వచ్చి తొంగి కూడా చూడలేదు. ఈ అక్రమార్కులు స్థానిక అధికారులు అండదండలతోనే అక్రమ తవ్వకాలకు పాల్పడుతున్నట్లు ప్రజల ఆరోపిస్తున్నారు.

బొగ్గుతో వెళ్లే ట్రైన్ ట్రాక్ పనులు ఎంతో పగడ్బందీగా నాణ్యమైన పనులు నిర్వించాల్సిన కాంట్రాక్టర్లు పెద్ద ఎత్తులో అవినీతికి పాల్పడుతున్నట్లు ప్రజల ఆరోపిస్తున్నారు. బొగ్గులోడితో వెళ్లే రైలు మార్గానికి ఏదైనా ప్రమాదం జరిగితే ఎవరు బాధ్యత వహించాలని ప్రజలు ముక్తకంఠంతో ఆరోపిస్తున్నారు. రేపు రైల్వే ట్రాక్ మీద ప్రమాదాలు జరిగితే దీనికి బాధ్యత ఎవరు వహించాలని ప్రజలు అధికా రులను నిలదీస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి అక్రమార్కుల ఆగడాలపై కొరడా జూలించాలని ప్రజలు కోరుతున్నారు.

## ఉద్యమకారుల ప్లీనరీ పోస్టర్ ఆవిష్కరణ



**మహాదేవపూర్ ఏప్రిల్ 15, ( నినాదం న్యూస్):** ఈనెల 21న హైదరాబాదులో జరిగే తెలంగాణ ఉద్యమకారుల రాష్ట్ర మహాసభ ప్లీనరీ సమావేశాల పోస్టర్ను ఉద్యమకారుల ఫోరం మహదేవపూర్ మండల అధ్యక్షుడు సట్ల సత్యనారాయణ ప్రధాన కార్యదర్శి కలికోట దేవేందర్‌లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ హైదరాబాదులో టఫ్ ఆధ్వర్యంలో ఉద్యమకారుల కు ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని కోరుతూ ప్లీనరీ సమావేశాలను ఏర్పాటు చేస్తున్నట్లు వారు తెలిపారు. ప్రభుత్వం ఉద్యమకారులకు 250 గజాల స్థలం తో పాటు పెన్షన్ ఉద్యమకారుల ఫోరం బోర్డు ఏర్పాటు చేసి పదివేల కోట్ల రూపాయలు కేటాయించాలని అలాగే ఉద్యమకారులను గుర్తించడానికి కమిటీ వేసి గుర్తింపు కార్డులు అందజేయాలని కోరుతూ సభ నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉద్యమకారులు అన్నారి ప్రభాకర్, కేదారి ప్రవీణ్, పోత రమేష్, సిరిపురం శ్రీమన్నారాయణ, కొక్కు శ్రీనివాస్, కోల అశోక్, అక్రమ్, ఠాకూర్ కేసర్ సింగ్ తో పాటు పలువురు ఉద్యమకారులు పాల్గొన్నారు.

## తక్షణమే సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టాలి

**- బిజెపి పార్టీ మండల అధ్యక్షులు శ్రీనివాసచారి**



**ఆళ్లపల్లి, ఏప్రిల్ 15 (నినాదం న్యూస్) :** మండల పరిధిలోని నడిమిగుడెం గ్రామపంచాయతీ పరిధిలోని సందిబంధం గ్రామంలో గత 20 సంవత్సరాల నుండి మా వీధికి కనీసం గ్రావెల్ పోసిన పాపాన పోలేదని. ఎలక్షన్ అప్పుడే ప్రజలు సర్పంచులకు అధికారులకు గుర్తుకొస్తారని ఉమ్మడి గ్రామపంచాయతీ మర్కోడు సర్పంచ్ సాయం పాపయ్య, లక్ష్మయ్య వాళ్ళ ఆధ్వర్యంలో పోసిన గ్రావెల్ తప్ప ఇప్పటివరకు కూడా మా గ్రామం అధికారులకు గుర్తు రాలేదని గ్రామస్తులు బిజెపి పార్టీ మండల అధ్యక్షులు తాటికొండ శ్రీనివాసచారికి వారి సమస్యలను మొరపెట్టుకున్నారు. తక్షణమే వారి గ్రామాన్ని గుర్తించి పోతయ్య, ఇంటి నుండి బొమ్మల పాపారావు ఇంతవరకు గ్రావెల్ పోసి, సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టాలని బిజెపి పార్టీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. లేనియెడల బిజెపి పార్టీ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం చేపడతామని వారన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## రజతోత్సవ సభ విజయవంతం చేయాలి




**జిన్నారం/పటాన్ చెరు ఏప్రిల్ 15 (నినాదం న్యూస్):** బీఆర్ఎస్ పార్టీ అధినేత, మాజీ సీఎం కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ఆధ్వర్యంలో ఈ నెల 27వ తేదీన వరంగల్‌లో జరగనున్న భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని పటాన్ చెరులో పార్టీ శ్రేణులు సమీకృతంగా కృషి చేస్తున్నారు. ఈ నేపథ్యంలో, పటాన్ చెరు పట్టణ, మండల పరిధిలోని బీఆర్ఎస్ ముఖ్యనాయకులు, కార్యకర్తల సమావేశం ముత్తంగి గ్రామంలోని పి ఎస్ ఆర్ ఫంక్షన్ హాల్‌లో ఘనంగా జరిగింది. కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజావ్యతిరేక పాలనను ఖండిస్తూ ఈ సభకు భారీ జనసమావేశాన్ని సమీకరించేందుకు కార్యాచరణ ప్రణాళిక రూపొందించారు. సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కేసీఆర్ నాయకత్వంలో బీఆర్ఎస్ ప్రభుత్వం సాధించిన అభివృద్ధిని ప్రజలకు తెలియజేయాల్సిన అవసరం ఉందని, వరంగల్ సభ తెలంగాణ ప్రజానీకానికి పునః ఆశాభాస్పదమైన సందేశాన్ని అందించనున్నదని పేర్కొన్నారు. గ్రామ స్థాయి నుండి నాయకులు, కార్యకర్తలు పూర్తి స్థాయిలో పాల్గొనాలని, ప్రతి గ్రామంలో పార్టీ జెండాలు ఎగురవేసి ఉత్సాహంగా బయలుదేరాలని సూచించారు. సమావేశానికి పటాన్ చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ కార్యకర్తలతో కలిసి భారీ ర్యాలీగా హాజరయ్యారు. కార్యక్రమంలో కోఆర్డినేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి, మాజీ జడ్పిటిసి గడిల శ్రీకాంత్ గౌడ్, బాల్ రెడ్డి, తొంట అంజయ్య యాదవ్, శ్రీధర్ చారి, మిరాజ్ ఖాన్, ఐలాపూర్ మాణిక్ యాదవ్, సత్యనారాయణ, కొండల్, టెలికం చందు, వేద శ్రీను, శ్యామ్, జయశ్రీ, పద్మ, అజ్మీర్ బేగం తదితరులు పాల్గొన్నారు. పటాన్చెరు నియోజకవర్గానికి చెందిన మాజీ జడ్పిటిసిలు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపిటిసిలు, ఇతర బీఆర్ఎస్ ముఖ్య నాయకులుకార్యకర్తలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

## 15 మాసాల్లోనే అభాసుపాలైన ఏకైక పార్టీ కాంగ్రెస్

- 10 ఏండ్లల్లో కేసీఆర్ బ్రహ్మాండమైన పాలన అందించారు
- రాష్ట్ర అభివృద్ధిపై తపనా నాయకుడు కేసీఆర్
- 27న జరగబోయే సభ చరిత్రలో నిలుస్తుంది
- మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్‌కుమార్



**ఎల్కతుర్తి, ఏప్రిల్ 15 (నినాదం న్యూస్):** అధికారంలోకి వచ్చిన 15 నెలల్లో పాలనా పరంగా అభాసుపాలైన ఏకైక ప్రభుత్వం నేటి కాంగ్రెస్ ప్రభుత్వమని మాజీ ఎంపీ, ప్రణాళిక సంఘం మాజీ ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్ కుమార్ పేర్కొన్నారు. బీఆర్ఎస్ అవిర్భవించి 25 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఈ నెల 27న ఎల్కతుర్తిలో నిర్వహించనున్న రజతోత్సవ బహిరంగ సభ ఏర్పాట్లను ఆయన ఎమ్మెల్సీ తక్కళ్లపల్లి రవీందర్ రావు, మాజీ ఎమ్మెల్యేలు వొడితెల సతీశ్‌కుమార్, పెద్ది సుదర్శన్రెడ్డిలతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా సభా ప్రాంగణంలో ఏర్పాటు చేస్తున్న సభావేదికను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా వినోద్ కుమార్ మాట్లాడుతూ ఎన్నో ఉచిత హామీలతో అమల్లోకి వచ్చిన కాంగ్రెస్ వాటిని నెరవేర్చడంలో పూర్తిగా వైఫల్యం చెందిందన్నారు. బహుషా ఏ ప్రభుత్వం కూడా ఇంత తొందరగా ప్రజల చేత ఛీ కొట్టించుకున్న సందర్భాలు లేవని చెప్పారు. కాంగ్రెస్ కూడా ఇంత ప్రజా వ్యతిరేకత వస్తదని ఊహించి ఉండకపోవచ్చన్నారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ గత 10 ఏండ్లలో ఎన్నో సంక్షేమ పథకాలు, అభివృద్ధితో బ్రహ్మాండమైన పరిపాలన అందించారని పేర్కొన్నారు. ఆనాడు ఉద్యమ సమయంలో ప్రాణాలను సైతం లెక్కచేయకుండా తెలంగాణ ఏర్పాటు కోసం కేసీఆర్ పోరాడన్నారు. నాడు తెలంగాణసాధిస్తామని చెప్పి సాధించిన ఏకైక పార్టీ గులాబా జెండా అన్నారు. తెలంగాణ వెనకబడి ఉన్న ప్రాంతమన్న అభిప్రాయం ఉందేదని, కానీ పాలక పగ్గాలు చేపట్టిన కేసీఆర్ అభివృద్ధి చేసుకోవచ్చని చేసి రుజువు చేశారని కొనియాడారు. దురదృష్టవశాత్తు పార్టీలు గెలుస్తాయి. ఓడుతాయని, కానీ ప్రజలకు మంచి చేస్తేనే ఎవరినైనా గుర్తు పెట్టుపెట్టుకుంటారని వివరించారు. ఈ ప్రాంత అభివృద్ధి, సంక్షేమంపై కేసీఆర్కు ఉన్న తపన మరే నాయకునికి, పార్టీకి ఉండదని స్పష్టం చేశారు. 25 ఏండ్లు నిండిన పార్టీగా బీఆర్ఎస్ నేడు రజతోత్సవ వేడుకలకు సిద్ధమైందని, 27న జరగబోయే బహిరంగ సభకు ప్రజల నుంచి స్పందన చాలా బాగుందన్నారు. స్వచ్ఛందంగా సభకు తరలివచ్చేందుకు ప్రజలు ఉత్సాహం. చూపుతున్నట్లు తెలిపారు. అలాగే ఎల్కతుర్తి మండల కేంద్రంలో బీఆర్ఎస్ రజతోత్సవ బహిరంగ సభ ఏర్పాట్లు దాదాపుగా పూర్తి కావస్తున్నాయని హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే వొడితెల సతీశ్ కుమార్ చెప్పారు. సభా వేదికను కేసీఆర్ సూచనల మేరకు 500 మంది ప్రతినిధులు కూర్చునేలా ఏర్పాటు చేస్తున్నామన్నారు. సభా ప్రాంగణం, పార్కింగ్ కోసం ఇప్పటికే 1200 ఎకరాలు సేకరించాం. వరంగల్ సిద్దిపేట- కరీంనగరల నుంచి వచ్చే వాహనాలకు ఆయా రూట్లలో పార్కింగ్ స్థలాలను గుర్తించాం. ఆయా ప్రాంతాల నాయకులు వచ్చి ముందుగానే పార్కింగ్ స్థలాలను చూసుకుని వెళ్తున్నారు. ట్రాఫిక్ నియంత్రణకు సైతం చర్యలు తీసుకుంటున్నట్లు సతీకుమార్ తెలిపారు.

## అంగన్వాడి కేంద్రాల పరిరక్షణకు కృషి : సిడిపిఓ, సక్కుభాయి



**చింతపల్లి, ఏప్రిల్ 15(నినాదం న్యూస్):** అంగన్వాడి కేంద్రాల పరిరక్షణకు కృషి చేస్తానని ఐసిడిఎస్ సిడిపిఓ సక్కుభాయి అన్నారు. మండలంలోని గొడకొండ్ల అంగన్వాడీ రెండవ కేంద్రాన్ని మంగళవారం ఆమె ఆకస్మిక తనిఖీ చేశారు. పోషణ్ పక్వాడ కార్యక్రమంలో భాగంగా శిశు పెరుగుదల పర్యవేక్షణ కార్యకలాపాల విడుదల రికార్డులను పరిశీలించారు. శిశువు పెరుగుదల పర్యవేక్షణ కార్యకలాపాల రికార్డులో బరువు, ఎత్తు, కొలతల నమోదు సక్రమంగా చేయాలని ఉపాధ్యాయులను ఆమె ఆదేశించారు. లోప పోషణ పిల్లలను గుర్తించి వారికి సక్రమంగా పోషకాహారం అందించాలని సూచించారు. ప్రభుత్వం నుంచి అందించే బాలామృతం, పాలు, గుడ్లు, అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ సుగుణ, అంగన్వాడీ ఉపాధ్యాయులు యాదమ్మ, స్వప్న, చిన్నారుల తల్లులు, తదితరులు పాల్గొన్నారు.


## కళలతో భావజాల వ్యాప్తికి కృషి చేయాలి

**- టీసీజీఓ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ భీంరాజ్**



**కొడంగల్, ఏప్రిల్ 15 (నినాదం న్యూస్):** తెలంగాణ జానపద కళలతో అంబేద్కర్ భావజాల వ్యాప్తికి ప్రతి ఒక్కరు బాధ్యతగా కృషి చేయాలని అసిస్టెంట్ రిజిస్ట్రార్, తెలంగాణ సహకార శాఖ గెజిటెడ్ (టీసీజీఓ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ డి. భీంరాజ్ అన్నారు. తన స్వగ్రామం బొంరాస్ పేట్ మండల పరిధిలోని కొత్తూరులో ఆయన మాట్లాడుతూ మూడు దశాబ్దాల క్రితం కొడంగల్ ప్రాంతంలో అప్పటి మేధావులు, స్ఫూర్తిదాతలతో అంబేద్కర్ భావజాలానికి విత్తనం నాటామన్నారు. అప్పట్లో దళితులపై జరిగిన మూకుమ్మడి దాడి సంఘటన ఉద్యమ స్ఫూర్తిని రగిలించిందన్నారు. ఆ ఉద్యమ చైతన్యమే స్ఫూర్తినిచ్చి నేడు పల్లెపల్లెన సంఘాలుగా ఏర్పాటై చైతన్యం రావడం హర్షనీయమన్నారు. ఈ నాటకం పుస్తక ముద్రణతో పల్లెకు చేరా లనే ఉద్దేశ్యంతో ముద్రణకు స్వచ్ఛందంగా ముందుకు వచ్చారు. అన్ని రకాల సంఘాలు, నాయకులు అంబేద్కర్ భావజాల వ్యాప్తికి కృషి చేయాలన్నారు. సామాన్య జనాన్ని చైతన్యం చేయాలి. జయంతులు, వర్ధంతులే కాక అన్ని రకాల కార్యక్రమాలు నిర్వహించారు. అందుకు మా వంతు సహకారం ఎప్పటికీ ఉంటుందన్నారు. ఆడియో రికార్డింగుకు తన వంతు కృషి చేస్తానని జిల్లా ఎస్సి ఎస్టీ మైనార్టీ హక్కుల పోరాట సమితీ అధ్యక్షుడు చంద్రయ్య హామీ ఇచ్చారు. ఇందులో కేవీన్ పీఎస్ మండలాధ్య క్షుడు అంజిలయ్య, మండల ఉపాధ్యక్షుడు బాల్రా మ్, నాయకులు గుణశేఖర్ తదితరులున్నారు.

## అఖిలభారత కిసాన్ సభ జిల్లా ప్రతినిధిగా గంటి సురేష్ కుమార్



**కొడంగల్, ఏప్రిల్ 15 (నినాదం న్యూస్):** తమిళనాడులోని నాగపట్నంలో ఈనెల 15, 16, 17 తేదీలలో జరిగే అఖిల భారత 30వ కిసాన్ మహాసభలకు వికారాబాద్ జిల్లా ప్రతినిధిగా గంటి సురేష్ కుమార్ ఎంపికయ్యారు. అఖిలభారత కిసాన్ మహాసభలకు అందరికి అవకాశం రాదని ఈ ఎన్నికకు అనేక కొలమానాలు ఉంటాయని సురేష్ అన్నారు. ఈ ఎన్నికకు సహకరించిన జిల్లా, రాష్ట్ర నాయకత్వానికి ధన్యవాదాలు తెలిపారు, రైతుల హక్కుల కోసం చట్టాలను చేయాలని, రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని ఉద్యమాన్ని నిర్వహించి అనేకమంది పోరాట యోధులు ఈ మహాసభకు హాజరవుతున్నారు. ఈ మహాసభలో అనేక విషయాలు చర్చించి భవిష్యత్తు కార్యాచరణ రూపొందించుకోవడం జరుగుతుందని వివరించారు.

## ఘనంగా డిసిసిబి డైరెక్టర్ దొండపాటి అప్పిరెడ్డి జన్మదిన వేడుకలు



**నేరేడుచర్ల ఏప్రిల్ 15(నినాదం న్యూస్):** నేరేడుచర్ల పట్టణ బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం రోజు డిసిసిబి డైరెక్టర్ దొండపాటి అప్పి రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ హుజూర్ నగర్ నియోజకవర్గ సమన్వయకర్త ఒంటెద్దు నరసింహారెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు అరిబండి సురేష్ బాబు, మున్సిపల్ మాజీ చైర్మన్ జయ బాబు, మాజీ ఎంపీపి చెన్న బోయిన సైదులు, గ్రంథాలయ మాజీ చైర్మన్ గుర్రం మార్కండేయ, పట్టణ ప్రధాన కార్యదర్శి చిత్తలూరి సైదులు, రాపోల్ నవీన్, ఇనుపాల పిచ్చిరెడ్డి, మాజీ సర్పంచ్ పల్లె పంగు నాగరాజు కంపసాటి అంజయ్య, మల్గిరెడ్డి రామిరెడ్డి, కంపసాటి ఉపేందర్, ఇంజమూరి రాజేష్, చిట్యాల శీను, లావుడి శీను నాయక్, జింకల భాస్కర్, పోలగాని భరత కుమార్, హుస్సేన్, బుడిగె సతీష్ బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మానసిక, శారీరక వైకల్యంతో బాధపడే పిల్లలకు బాసటగా భవిత కేంద్రాలు

- భవిత కేంద్రాల ఆధునీకీకరణ పై అధికారులతో సమీక్ష నిర్వహించిన ఇంచార్జ్ కలెక్టర్ డాక్టర్ శ్రీజ



**ఖమ్మం, ఏప్రిల్15( నినాదం న్యూస్):** మానసిక, శారీరక వైకల్యంతో బాధపడే బాలలకు భవిత కేంద్రాలు బాసటగా నిలవాలని ఇంచార్జ్ కలెక్టర్ డా. పి. శ్రీజ అన్నారు. మంగళవారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో అధికారులతో భవిత కేంద్రాల ఆధునీకీకరణ పై ఇంచార్జ్ కలెక్టర్ సమీక్ష నిర్వ హించారు. ఈ సందర్భంగా ఇంచార్జ్ కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో 8 భవిత కేంద్రాలు ఉన్నట్లు, ఇందులో ప్రత్యేక అవసరాల పిల్లలు విద్యతో పాటు, వారిని సాధారణ పిల్లలుగా తీర్చిదిద్దుటకు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. జిల్లాలోని భవిత కేంద్రాలను, మోడల్ అంగన్వాడి కేంద్రాలను తీర్చిదిద్దినట్లుగా, మోడల్ భవిత కేంద్రాలుగా చేయాలన్నారు. మోడల్ భవిత కేంద్రాల్లో ఏమేం అవసరాలు ఉన్నాయో, నిష్ణాతులైన బృందం, కాంపౌండ్ వాల్, టాయిలెట్లు, బెంచీలు, ఉపకరణాలు, వీల్ చైర్ లు తదితర అన్ని రకాలుగా సౌకర్యాల కల్పనకు చర్యలు చేపట్టాలన్నారు. భవిత కేంద్రాల్లో పిల్లలు ఎక్కువగా నమోదై, అవసరాలు ఉన్న దానిని పూర్తిస్థాయిలో ఆధునీకీకరణకు వెంటనే చర్యలు తీసుకోవాలని, ఒకవేళ భవనం శిథిలావస్థలో ఉంటే, క్రొత్త భవనం నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని అన్నారు. ఇందుకుగాను ప్రతిపాదనలు సిద్ధం చేసి శనివారంలోగా సమర్పించాలన్నారు. అవసరమున్న చోట రవాణాకు బస్ సౌకర్యం గురించి ప్రణాళిక చేయాలన్నారు. భవిత కేంద్రాల్లో ఉపకరణాలు, వసతుల కల్పనకు ఏర్పాటుచేసిన 3 మెన్ కమిటీ భవిత కేంద్రాల క్షేత్ర స్థాయి తనిఖీలు చేసి, కేంద్రంలో ఉన్న విద్యార్థుల సంఖ్యను బట్టి, ఏలాంటి డిజైన్, కావాల్సిన వసతులు, ఉపకరణాల గురించి కార్యాచరణ చేయాలన్నారు. మే నెలలో చేపట్టి బడిబాట కార్యక్రమంలో ఐఈఆర్పీ లు ప్రత్యేక అవసరాలు గల పిల్లల గుర్తింపు సర్వే చేపట్టి, వారు ఏ పాఠశాల ఎక్కడ విద్య నభ్యసించుచున్నది, ఒకవేళ ఇంట్లోనే ఉంటే దగ్గర్లోని భవిత కేంద్రానికి మ్యాపింగ్ చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. డోర్ టు డోర్ సర్వే చేపట్టి, ఈ ప్రక్రియ ఖచ్చితత్వం తో చేయాలన్నారు. సర్వేలో వైకల్యంతో బాధపడే వారిని గుర్తించి, వారిని భవిత కేంద్రాలకు రప్పిస్తూ, వైద్య సేవలతో మెరుగయ్యేలా తీర్చిదిద్ది, సమీప ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి విద్య అందించాలన్నారు. ఫిజియోథెరపి, యోగా, వ్యాయామాలు చేయించుటకు చర్యలు తీసుకోవాలని, అభ్యాసనా సామర్థ్యం పెంపొందేలా ప్రత్యేక చర్యలు చేపట్టాలని అన్నారు. జనాభాలో 1.4 శాతం ప్రత్యేక అవసరాలు గల పిల్లలు ఉంటారని, ఈ దిశగా సర్వే ప్రాపర్ గా చేపట్టాలన్నారు. మండలాల వారిగా పదో తరగతి పూర్తయినవారి జాబితా తీసుకొని, వారు ప్రభుత్వ కళాశాలల్లో నమోదు అయ్యేలా కార్యాచరణ చేయాలన్నారు. జిల్లాలో 14 ప్రభుత్వ జూనియర్ కళాశాలలు, వీటితోపాటు ప్రభుత్వ కెజిబివి, రెసిడెన్షియల్ కళాశాలలు ఉన్నట్లు, వీటిలో 100 శాతం నమోదులు జరిగేలా పటిష్ట కార్యాచరణ అమలు చేయాలని ఇంచార్జ్ కలెక్టర్ అన్నారు.


ఈ సమావేశంలో జిల్లా సంక్షేమ అధికారి కె. రాంవగోపాల్ రెడ్డి, విద్యాశాఖ ఆర్ఎంఓ రాజశేఖర్, 3 మెన్ కమిటీ సభ్యులైన మండల విద్యాధికారులు, ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యాభివృద్ధికి కృషి చేయాలన్నదే సంకల్పం..



**నూతనకల్, ఏప్రిల్ 15 నినాదం న్యూస్:** మండలంలో పరిధిలో సోమ్ల తండా, జాల్ తండా, బక్కహేమ్లతండా, టీక్యతండా, ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో మంగళవారం విద్యార్థులకు పరీక్ష సామాగ్రి అందించేందుకు దాతలు ముందుకు రావడం అభినందనీయమని విద్యాభివృద్ధికి కృషి చేయాలన్నదే సంకల్పమని ఎల్ఎఫ్ఎల్ జిల్లా అధ్యక్షుడు వెంకన్న నాయక్ అన్నారు.ఎమ్మార్వో ప్రసాద్ నాయక్ ప్రభుత్వ పాఠశాల బలోపేతనికి ముందుకు రావడం పేద పిల్లలను ప్రోత్సహించడం ద్వారా చదువులలో రాణిస్తారని అన్నారు. తన సొంత ఖర్చులతో జాల్ తండా పాఠశాలకు తాసిల్దార్ దేశ్యనాయక్ ప్రహరీ గోడ నిర్మించడం సంతోషదాయకమని అన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసి కార్యదర్శి కృష్ణ నాయక్, వివిధ పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, ఇంద్రారెడ్డి, శ్రీదేవి, శ్రీనివాస్ రెడ్డి,ఎస్టీ సెల్ అధ్యక్షుడు శంకర్ నాయక్, అంగన్వాడి టీచర్ సుజాత, ఆయా, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## అత్యుత్తమ ప్రతిభకు బెస్ట్ సేల్స్ అవార్డు




**డోర్నకల్/మరిపెడ ఏప్రిల్ 15 (నినాదం న్యూస్):** ఇంజనీర్స్ ఇండియా లిమిటెడ్ సంస్థ సేల్స్ విభాగంలో అత్యుత్తమ పనితీరు ప్రతిభ కనబరిచిన సేల్స్ లీడర్ లకు ప్రతి యేట బెస్ట్ సేల్స్ అవార్డును అందజేస్తుంది.. 2024-25 సంవత్సరం గోవాలో నిర్వహించిన కార్యక్రమంలో బెస్ట్ సేల్స్ లీడర్ గా కిసాన్ పరివార్ సేవా సంస్థ వ్యవహారాల ఇంచార్జ్ మద్దెల సురేష్ అవార్డును అందుకున్నారు... ఈనాటి పోటీ ప్రపంచాన్ని ఎదుర్కొని సేల్స్ విభాగంలో అత్యంత ఉత్తమ ప్రతిభ కనబరచడం సాహసోపేతమనే చెప్పాలి... భవిష్యత్తులో మరిన్ని ఉత్తమ అవార్డులు అందుకోవాలని కిసాన్ పరివార్ సేవా సంస్థ జిల్లా ఇంచార్జ్ హరిబాబు,మండల కోఆర్డినేటర్లు విష్ణు నాయక్,ఏడెల్లి వెంకన్న,కారంపూరి వెంకటేశ్వర్లు,శివ వర్మ,శంకర్ నాయక్,రామ్మూర్తి నాయక్,రవి నినాదం మనస్ఫూర్తిగా కోరుకున్నారు.

## పరిహారం కోరుతూ జాతీయ రహదారి దిగ్బంధం



**నర్సంపేట, ఏప్రిల్ 15(నినాదం):** నర్సంపేట డివిజన్ ఖానాపురం మండల కేంద్రంలో నష్టపోయిన పంటలకు పరిహారం ఇప్పించాలని జాతీయ రహదారి పై మంగళవారం ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ ధర్నా ఉద్దేశించి మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు మాట్లాడుతూ రైతులకు చేతి కందిన పంటలు నష్టపోయి పది రోజులైనా అధికారులు సర్వే చేయక పోవడం దారునమన్నారు. పాఖాల ఆయకట్టు తుంగబంధం, సంగెమ్-1,2 జాలుబంధం రైతులు రెండు సార్లు నష్ట పోయారన్నారు.రైతులకు ఎకరాకు 25 వేల రూపాయలు పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. పరిహారం అందించలేకనే స్థానిక ఎమ్మెల్యే, అధికార పార్టీ నాయకులు, అధికారులు కుమ్మక్కయి రైతులను నిండా ముంచుతున్నారని ఏద్దేవా చేశారు. రెండు రోజుల్లో సర్వే చేసి పరిహారం ఇచ్చే దాకా వదిలిపెట్టే ప్రసక్తి లేదని ప్రకాష్ రావు తెలిపారు.ధర్నా కార్యక్రమంతో భారీగా ట్రాఫిక్ ఏర్పడటంతో ఎస్.ఐ రఘుపతి తహశీల్దార్ తో మాట్లాడించడంతో రెండు రోజుల్లో సర్వే చేపట్టి రైతులకు న్యాయం చేస్తామని తెలపడంతో ధర్నాను విరమించారు.ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్ గౌడ్,మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, సొసైటీ డైరెక్టర్లు, రైతులు, మాజీ రైతు బంధు కమిటీ అధ్యక్షులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పోషణ పక్వాడాపై అవగాహన



**మల్హర్, ఏప్రిల్ 15 (నినాదం న్యూస్):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హర్ మండల అంగన్వాడీ ప్రాజెక్ట్. సి డి పి ఓ రాధిక, సూపర్‌వైజర్ భాగ్యలక్ష్మి ,ఆదేశాల మేరకు, మల్లారం గ్రామంలో అంగన్వాడి కేంద్రంలో పోషణ పక్వాడ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమని అంగన్వాడి టీచర్స్ కోరుకంటి రుద్రమదేవి, బొంగురాల కాంతమ్మ , గడ్డం పద్మ , సిహెచ్ విజయ, ఏఎన్ఎం లక్ష్మి నిర్వహించారు. బాలింతలు తమ బిడ్డకు పాలు ఇచ్చినప్పుడే రోగ నిరోధక శక్తి పెరుగుతుందన్నారు గర్భిణీలకు పిల్లలకు రాష్ట్ర ప్రభుత్వం అందించే ప్రోటీన్లతో కూడిన పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం అందుతుందన్నారు. అంగన్వాడి కేంద్రాల్లో ద్వారా బాలింతలకు గుడ్లు పాలు బాల అమృతం అందించాలన్నారు. ఇందులో ఆశ వర్కర్ అంగన్వాడి ఆయాలు రజిని , మల్లమ్మ ,దేవక్క , సమ్మక్క, పాల్గొన్నారు.

## టిప్పర్ ఢీకొని బాలుడి మృతి



**నర్సంపేట, ఏప్రిల్ 15(నినాదం):** రోడ్డు ప్రమాదంలో టిప్పర్ ఢీకొని పదేళ్ల బాలుడు మృతి చెందిన సంఘటన వరంగల్ జిల్లా నర్సంపేట డివిజన్ చెన్నారావుపేట మండలం పుల్లయ్యబోడు గ్రామంలో మంగళవారం జరిగింది. గ్రామస్తులు, కుటుంబ సభ్యులు తెలిసపిన వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన భూక్య జ్యోతి -వెంకన్న కు కూతురు, కుమారుడు ప్రవీణ్ (10)ఉన్నారు. నెక్కొండ -గూడూరు రహదారి ప్రక్కన వెంకన్న నివాసం ఉంది. మంగళవారం మధ్యాహ్నం గూడూరు నుండి నెక్కొండ వైపు అతి వేగంతో వెళుతున్న టిప్పర్ ప్రవీణ్ ను ఢీ కొట్టింది. దీంతో బాలుడి తల నుజ్జు నుజ్జయి అక్కడికక్కడే మరణించడం జరిగింది. అప్పుడివరకు కళ్ళ ముందే కదలాడిన కొడుకు ప్రవీణ్ విగత జీవిగా మారడంతో తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరవుతున్నారు.టిప్పర్ డ్రైవర్ మద్యం మత్తులో నుండి వాహనం నడిపినట్లు స్థానికులు తెలిపారు. ప్రమాదానికి సంబందించి పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## పాఠశాలలకు వంట సామాగ్రి పంపిణీ



**చింతపల్లి, ఏప్రిల్ 15 (నినాదం న్యూస్) :** మండలంలోని 34 పాఠశాలలకు గాను వంట సామాగ్రిని మంగళవారం మండల విద్యాధికారి నీరుడు అంజయ్య పంపిణీ చేశారు. ప్రతి పాఠశాలకు 40,20 ,15 , 10 కిలోల అన్నం వండే వంట గిన్నెలను పంపిణీ చేశారు.వంట గిన్నెల తో పాటు చారు బకెట్ లు, నీళ్ల జెగ్గులు, అన్నం బేసెన్ లు, చారు గంటెలు, పెద్ద గంటెలనుకూడా పంపిణీ చేశారు. వంట చేయడానికి కావాల్సిన వంటసామాగ్రిని జిల్లా విద్యాశాఖ అధికారి ఆదేశాల మేరకు మండలంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత 34 పాఠశాలకు పంపిణీ చేసినట్లు ఆయన తెలిపారు.

# భూభారతి చట్టంపై ప్రజలకు అవగాహన కల్పించాలి

- అన్ని మండలాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి
- మండల తహసీల్దార్లు, ఎంపీడీవోలతో కలెక్టర్ టెలి కాన్ఫరెన్స్



**భూపాలపల్లి, ఏప్రిల్ 15 (నినాదం న్యూస్):** భూ భారతి నూతన రెవెన్యూ చట్టంపై ప్రజలకు అవగాహన కల్పనకు అన్ని మండలాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహణకు షెడ్యూల్ తయారు చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. మంగళవారం భూ భారతి నూతన రెవెన్యూ చట్టం, ఇందిరమ్మ ఇండ్లు లబ్దిదారుల ఎంపిక ప్రక్రియపై అన్ని శాఖల జిల్లా అధికారులు, అన్ని మండలాల తహసీల్దార్లు, ఎంపీడీఓలతో టెలి కాన్ఫరెన్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 17వ తేదీ నుంచి 30వ తేదీ వరకు ప్రతి మండలంలో భూమాత నూతన రెవెన్యూ చట్టంపై ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహణకు షెడ్యూల్ రూపకల్పనతో పాటు అన్ని ఏర్పాట్లు చేయాలని తహశీల్దార్లను ఆదేశించారు. ప్రతి తహసిల్దార్ కార్యాలయంలో భూ భారతి చట్టం హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేసి చట్టంపై ప్రజలకు సలహాలు, సూచనలు అందచేయాలని సూచించారు. మండల స్థాయిలో రెవెన్యూ సమస్యలపై సమగ్రమైన నోట్స్ తయారు చేయాలని ఆయన స్పష్టం చేశారు. నూతన చట్టం ప్రకారం మాత్రమే రిజిస్ట్రేషన్లు, మ్యుటేషన్లు, సక్సేషన్లు, సాదా బైనామ చేయాలని తెలిపారు. భూ భారతి నూతన రెవెన్యూ చట్టంపై రెవెన్యూ అధికారులు సమగ్రమైన అవగాహన కలిగి ఉండాలన్నారు. భూ సమస్యల పరిష్కారం కొరకు వచ్చే ప్రజలతో గౌరవప్రదంగా వ్యవహరించాలని, ప్రజల సమస్యలను సావధానంగా విని పరిష్కారానికి కృషి చేయాలని తెలిపారు. హెల్ప్ డెస్క్ కు వచ్చే ప్రజల వివరాలు రిజిష్టర్ లో నమోదు చేయాలని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని పైలెట్ ప్రాజెక్ట్ క్రింద ములుగు, ఖమ్మం నారాయణపేట, కామారెడ్డిలలో ఒక్కొక్క మండలాన్ని ఎంపిక చేసిందని తెలిపారు మే నెలలో మన జిల్లాలో ఒక మండలాన్ని పైలట్ ప్రాజెక్టుగా ఎంపిక చేయాల్సి ఉంటుందని తెలిపారు. క్షేత్ర స్థాయిలో ప్రజల నుండి వచ్చే సమస్యలను పరిగణలోకి తీసుకుని ప్రభుత్వానికి నివేదికలు పంపాల్సి ఉంటుందని తెలిపారు. వేసవి దృష్ట్యా అవగాహన సదస్సులు నిర్వహణ లో అన్ని జాగ్రత్తలు పాటించాలని సూచించారు.

### ఇందిరమ్మ ఇండ్ల గురించి మాట్లాడుతూ..

ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికలో పూరెస్టు ఆఫ్ ది పూర్ కుటుంబాలను ఎంపిక చేయాలని తెలిపారు. ఎంపిక ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా, నిష్పక్షపాతంగా ఉండాలని సూచించారు. ప్రతి గ్రామం నుండి లబ్ధిదారుల జాభితా తయారు చేయాలని అట్టి జాబితా ప్రకారం విచారణకు గెజిటెడ్ అధికారులను విచారణ అధికారులుగా నియమించనున్నట్లు తెలిపారు. ప్రతి గెజిటెడ్ అధికారికి 200 మంది లబ్ధిదారుల జాభితా ఇవ్వడం జరుగుతుందని, ప్రతి రోజు కనీసం 25 మంది లబ్ధిదారుల విచారణ చేపట్టి ఇట్టి ప్రక్రియను 8 రోజుల్లో పూర్తి చేయాలని తెలిపారు. ఈ నెల 21వ తేదీ వరకు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల జాభితా అందజేయాలని, 22 నుంచి 30 తేదీ వరకు ప్రత్యేక అధికారులు క్షేత్రస్థాయిలో విచారణ నిర్వహించి అర్హుల ఎంపిక చేయాలన్నారు. ఈ టెలి కాన్ఫరెన్సులో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, అన్ని శాఖల జిల్లా అధికారులు, తహసిల్దారులు, ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు.

## మర్డర్ కేసులో నిందితునికి జీవిత ఖైదు



**మహాదేవపూర్ ఏప్రిల్ 15 (నినాదం న్యూస్):** 2018లో మహాదేవపూర్ మండలంలోని బ్రాహ్మణపల్లి ఇసుక క్వారీలో పనిచేస్తున్న కిషోర్ ను గొడ్డలితో నరికి హత్య చేసిన ఎడపల్లి గ్రామానికి చెందిన గోగుల విజయ్ గొడ్డలితో నరికి హత్య చేసిన సంఘటనలో కోర్టు జీవిత ఖైదు విధించినట్లు మహాదేవపూర్ ఎస్సై పవన్ కుమార్ తెలిపారు. ఎస్ఐ కథనం ప్రకారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తూర్పుగోదావరి జిల్లా సీతా నాగారం గ్రామానికి చెందిన సింగిశెట్టి కిషోర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం బ్రాహ్మణ పల్లి ఇసుక క్వారీలో సూపర్వైజర్ గా పని చేస్తూ ఉండేవాడు కిషోర్ స్నేహితుడు ఇసుక క్వారీ ఇన్చార్జ్ అయిన విజయనగరం కు చెందిన చోడవరపు నరసింహమూర్తి ఎడపల్లి గ్రామానికి చెందిన గోగుల లలితను ప్రేమ వివాహం చేసుకోవడానికి విజయనగరం తీసుకుపోయాడు అందుకు నరసింహమూర్తి స్నేహితుడు కిషోర్ సహకరించాడని కోపంతో సదరు యువతీ తమ్ముడు గోగుల విజయ్ గొడ్డలితో దాడి చేసి మర్డర్ చేశాడని ఈ విషయంపై మృతుని తండ్రి సింగిశెట్టి దుర్గారావు మహాదేవపూర్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా అప్పుడు ఎస్హెచ్ఓ గా ఉన్న డి విజయ్ కుమార్ కేసు నమోదు చేయగా అప్పటి సీఐ గా ఉన్న రంజిత్ కుమార్ నిందితున్ని అరెస్ట్ చేసి రిమాండ్ కు పంపినట్లు వివరించారు. ఆ తర్వాత వచ్చిన సీఐ అంబటి నరసయ్య నిందితుడి పై సరైన సాక్షాదారాలతో ఛార్జ్ షీట్ ఫైల్ చేసి కోర్టులో లైసెన్ ఆఫీసర్ గాండ్ల వెంకన్న ఆధ్వర్యంలో కోర్టు కానిస్టేబుల్ వినోద్ మరియు రమేష్ లు కోర్టులో సాక్షాలను ప్రవేశపెట్టగా పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీనివాస్ వాదనను వినిపించారని, నిందితునిపై నేరం రుజువయినందున భూపాలపల్లి జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి నారాయణ బాబు నిందితుడికి జీవిత ఖైదీతో పాటు 10000 రూపాయల జరిమానా విధిస్తూ తీర్పు ఇచ్చినట్లు ఆయన తెలిపారు. ఈ కేసులో సరైన సమయంలో సాక్షులను కోర్టులో ప్రవేశపెట్టడానికి కృషిచేసిన ప్రస్తుత కాటారం డిఎస్పి రామ్మోహన్ రెడ్డి సిఐ రామచంద్రరావు మరియు ఎస్ఐ పవన్ కుమార్ లను అప్పటి దర్యాప్తు అధికారులను కోర్టు లైసెన్ ఆఫీసర్ మరియు కోర్టు కానిస్టేబుల్ లను జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే అభినందించారు.

## ట్రాఫిక్ సిబ్బందికి చలువ కళ్లద్దాలు

- చీఫ్ గెస్ట్‌గా హాజరై అందించిన ఎస్పీ కిరణ్ ఖరే



**భూపాలపల్లి, ఏప్రిల్ 15 (నినాదం న్యూస్):** భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ట్రాఫిక్ పోలీసు స్టేషన్ సిబ్బందికి మంగళవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ కిరణ్ ఖరే చలువ కళ్లద్దాలు అందించారు. ఎండ తీవ్రతను ఎక్కువగా ఉండటంతో సిబ్బందికి కంటికి చల్లధనన్నాన్నీ ఇచ్చే కంటి అద్దాలను ఎస్పీ ప్రత్యేక చొరవతో తెప్పించి, సిబ్బందికి ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ అతినీల లోహిత కిరణాల వలన జబ్బులు వచ్చి అనారోగ్యానికి గురయ్యే ప్రమాదం ఉన్నందున, కంటి అద్దాలను సిబ్బందికి అందజేశామని, సిబ్బంది తప్పకదరించి సద్వినియోగం చేసుకోవాలని కోరారు. చలువ కళ్ళద్దాల వలన దుమ్ము, ధూళితో కంటికి ఎలాంటి ప్రమాదం కలుగదని అన్నారు. అలాగే సిబ్బంది ఎప్పటికప్పుడు తగినంత మంచినీరును తాగాలని, ట్రాఫిక్ సిబ్బంది, అధికారులు, ప్రజలతో మర్యాదతో వ్యవహరించాలని, సమర్థవంతంగా విధులు నిర్వహించాలని, సిబ్బందికి ఎలాంటి అవసరాలు ఉన్నా తన దృష్టికి తీసుకురావాలని ఎస్పీ కిరణ్ ఖరే పేర్కొన్నారు. ఈ కార్యాక్రమంలో భూపాలపల్లి, డిఎస్పీ ఎ.సంపత్ రావు, భూపాలపల్లి సిఐ డి.నరేష్ కుమార్, ట్రాఫిక్ ఎస్సై శ్రీనివాస్, ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

## బహిరంగ సభకు ప్రజలు స్వచ్ఛందంగా తరలిరావాలి



**నర్సంపేట, ఏప్రిల్ 15(నినాదం):** ఈ 27న జరిగే బీఆర్ఎస్ పార్టీ బహిరంగ సభ కు ప్రజలు స్వచ్ఛందంగా తరలి వచ్చి జయప్రదం చేయాలని మండల పార్టీ అధ్యక్షులు నామాల సత్యనారాయణ అన్నారు.మండలం లోని గురి జాల,జి.జి.ఆర్ పల్లి,చిన్న గురిజాల గ్రామాలలో మంగళవారం సమావేశాలు నిర్వహించారు. ఈ సమావేశంలో మండల పార్టీ అధ్యక్షుడు నామాల సత్యనారాయణ మాట్లాడుతూ కార్యకర్తల కృషి వల్ల మన పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రాన్ని తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వములో సాధించుకున్నామన్నారు. రెండు పర్యాయాలు అధికారంలో ఉండి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్ళడం జరిగిందని వివరించారు.కాంగ్రెస్ ప్రభుత్వం అన్నీ రంగాల్లో విఫలం అయిందని, మళ్ళీ కేసీఆర్ ముఖ్యమంత్రి కావాలని ప్రజలు ఎదురుచూస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి ఈర్ల నరసింహారములు,క్లస్టర్ ఇన్చార్జి లు మోతే పద్మా నాభ రెడ్డి,కొమల్ల గోపాల్ రెడ్డి,మంచిక నర్సయ్య,మోటురి రవి,కోడారి రవి,తల్లపెల్లిరాంప్రసాద్,కడారి కుమారస్వామి,గురిజాల గ్రామ పార్టీ అధ్యక్షుడు చిన్నపెల్లి నర్సింగం,జి.జి.ఆర్ పల్లి గ్రామ పార్టీ కార్యదర్శి పురాణి రవీందర్,మాజీ ఎంపీటీసీలు బండారి శ్రీలత - రమేష్,గడ్డం కొమురయ్య,మాజీ సర్పంచ్ లు తుత్తురు కోమలరమేష్,గడ్డం సుజాత - రాజు,మండల పార్టీ ఉపధ్యక్షుడు అల్లి రవి,పోతు శంకర్,మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు పత్రీ కుమారస్వామి,మాజీ ఉప సర్పంచ్ లు కంకణాల రాజు,మంచిక హరీష్,పిఏసిఎస్ డైరెక్టర్లు నామాల సోమయ్య,ఎడ్ల రవీందర్,మాజీ వార్డు సభ్యులు ముదురు రమేష్,పత్రీ రజినీ - అశోక్,కోక్కు రాంరాజు,మున్నూరు కాపు సంఘం గౌరవ అధ్యక్షుడు బండారి చిన్న వెంకటేశ్వర్లు,గౌడ సంఘం అధ్యక్షుడు మాంచిక దేవేందర్,సహాయ కార్యదర్శి గౌడిశాల అశోక్,కురుమ సంఘం అధ్యక్షుడు డ్యాక శ్రీనివాస్,ఉప అధ్యక్షుడు అరె సుధాకర్,బిరన్న ఆలయ కమిటీ మాజీ అధ్యక్షుడు డ్యాక రవి,మాల సంఘం అధ్యక్షుడు జకమల్ల సాంబయ్య,మాజీ ఎస్ఎంసి చైర్మన్ కొమ్మ రవి,మాజి గ్రామ పార్టీ అధ్యక్షుడు దుడేల ప్రకాష్,గుంటూర్ పల్లి గ్రామ ఇన్చార్జి సంగెం శ్రీకాంత్,మార్త నవీన్,ముచింపుల చిన్న రవి,సార కొమ్మలు,దూడేల ప్రవీణ్,పోషాల భిక్షపతి,యశోద నర్సింగం,గట్టు సంపత్,బండారి గోపి,బండారి మధుకర్,అరేపెల్లి రాజు,కునమల్ల సంపత్,కునమల్ల కిరణ్,పెద్దరపు వీరాస్వామి,పత్రీ రాజు,పత్రీ పవన్ కళ్యాణ్,చిన్నపెల్లి రాజు తదితరులు ఉన్నారు.

## చిల్లర రాజకీయాలు మానుకోవాలి

- యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నరేందర్



**మంగపేట, ఏప్రిల్ 15 (నినాదం):** కాంగ్రెస్ పార్టీపై బిఆర్ఎస్ నాయకులు చేస్తున్న చిల్లర రాజకీయాలను మానుకోవాలని యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మురుకుట్ల నరేందర్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశానికి హాజరైన నరేందర్ బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మణరావు కాంగ్రెస్ పార్టీ పై చేసిన ఆరోపణలను ఖండిస్తూ మాట్లాడారు.. ఇటీవల కురిసిన వడగండ్ల వానకు నష్ట పోయిన మండలంలోని మొట్లగూడెం గ్రామానికి చెందిన యాలం నర్సింహారావు అనే రైతు ఆత్మహత్య చేసుకుని మృతి చెందాడని అది చాలా బాధాకారమైన విషయమని అన్నారు. ఓ గిరిజన రైతు మరణాన్ని కూడా రాజకీయం చేస్తున్న బీఆరెస్ జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మన్ రావు చిల్లర రాజకీయాలు మానుకోవాలని హితువు పలికారు. రైతు మరణాన్ని రాజకీయం చేయడానికి కొంచమైనా ఆలోచన ఉండాలని నరేందర్ అన్నారు. లక్ష్మణ్ రావు ప్రభుత్వం పని తీరుపై మాట్లాడిన మాటలు సమంజసం కాదని అధికారం కోల్పోయి ఏం చేయాలో తెలియని పరిస్థితిలో ఏం మాట్లాడుతున్నామో అని తెలీకుండా ప్రవర్తిస్తున్నారని ఎద్దేవా చేశారు . అసత్యపు ఆరోపణలు చేసిన లక్ష్మణరావు కాంగ్రెస్ ప్రభుత్వానికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. నాడు వరి వేస్తే ఉరి అన్న మీకు నేడు వరివేస్తే సిరి అనే మాకు చాలా తేడా ఉందని ఆ తేడా మీకు కనపడటం లేదా అని ప్రశ్నించారు. నాడు మిర్చి రైతులను జైల్లో వేసిన మీకు నేడు మిర్చి రైతులకు విత్తనాలకు సబ్సిడీలు ఇస్తున్న మాకు చాలా తేడా ఉందన్నారు. మీరు అధికారం లో ఉన్నప్పుడు సంభవించిన వరదల్లో చిక్కుకున్నవారు హెలికాప్టర్ పంపితే బ్రతుకుతారని మా ఆడబిడ్డ సీతక్క వేడుకున్నా పంపకుండా వారి ప్రాణాలు పోవడానికి కారణమయిన మీరు చేసింది హత్యలుగా పరిగణిస్తారా? మీది ప్రభుత్వ హత్య అని ఒప్పుకుంటారా..? కాకులమర్రి లక్ష్మణ్ రావ్ చేసిన ఆరోపణలతో నరసింహారావు మరణం ప్రభుత్వ హత్య అవుతుందా అని ప్రశ్నించారు. వడగండ్ల వాన కురిసిన మరునాడే మంత్రి సీతక్క పంట నష్టం వేసి పంట కోల్పోయినా ప్రతి ఒక్కరికి సహాయం, పంట నష్టపరిహారం అందేలా కృషి చేస్తామని చెప్పిన మాట నిజం కాదా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం మంత్రి సీతక్క చేస్తున్న మంచి కనిపించని నీకు విమర్శలు, దుష్ప్రచారాలు చేసే హక్కు లేదన్నారు. ఇకనైనా లక్ష్మణరావు ఇలాంటి చౌకబారు, శవ రాజకీయాలు చేయడం మానుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమములో మండల ప్రదాన కార్యదర్శులు చెట్టుపల్లి ముకుందం, బాడిస ఆదినారాయణ, ఎన్ ఎస్ యు ఐ మండల అధ్యక్షులు బోడ జయరాజ్, నాగార్జున, గద్దల సాయి, కష్ప ముకుందం , ఎడ్ల నరేష్, మద్దెల ప్రవీణ్, మూగల చంటి,, ఎల్పి. కిరణ్, శివ ప్రసాద్, కబ్బాక లక్ష్మణ్, మల్యాల నరేష్, బిలిపాటి నరేష్, గద్దల మురళి, బందు రాము, బిక్షపతి, నైనరపు రాజు, నూతలకంటి రాజు ,భూక్య కుమార్, చైతన్య, శేషు, సజయ్, గోపాల నరెష్, మహేష్, లంజపల్లి రమేష్, లాలేందర్, ప్రియాకుమార్, రామచంద్రు తదితరులు పాల్గొన్నారు.

## నారాయణరెడ్డి ఆశయాలను సాధిద్దాం

- కాంగ్రెస్ మండల అధ్యక్షులు ముసుకు శ్రీనివాస్ రెడ్డి



**కోదాడ/అనంతగిరి, ఏప్రిల్ 15 (నినాదం న్యూస్):** అనంతగిరి మండల పరిధిలోని చనుపల్లి గ్రామ కాంగ్రెస్ సీనియర్ నాయకులు ముస్కు నారాయణరెడ్డి ఆశయాలను సాధిద్దాం అని వారి కుమారుడు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ముస్కు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మంగళవారం ముస్కు నారాయణరెడ్డి 10 వ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. గ్రామంలో ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు ముస్కు మధుసూదన్ రెడ్డి, ముస్కు రమణారెడ్డి, మాజీ సర్పంచ్ కుమ్మరి గురవయ్య, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు సామాగ్రి పరికరాలు పంపిణీ



**కోదాడ/రూరల్,ఏప్రిల్ 15 (నినాదం న్యూస్):** మిడ్ వేస్ట్ లిమిటెడ్ చిమిర్యాల ఆధ్వర్యంలో కోదాడ మండల పరిధిలోని నల్లబండగూడెం, మంగలి తండా గ్రామాలకు కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ యాక్టివిటీస్ లో భాగంగా సామాగ్రి పరికరాలను మంగళవారం పంపిణీ చేశారు. నల్లబండగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కు లక్ష రూపాయలు, మంగళ తండా ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి 50వేల రూపాయల విలువగల వస్తువులను అందించారు. ఈ కార్యక్రమంలో మిడి వేస్ట్ లిమిటెడ్ డీజీఎం చంగల్ రాయులు, ఎస్ఏఓ శ్రీనివాస్, హెచ్ఆర్ తరుణ్, డాక్టర్ మేనేజర్ అరుణ్, నాగరాజు పాల్గొన్నారు.

## అంబేద్కర్ బాటలో యువత ప్రయాణించాలి

- అంబేద్కర్ విగ్రహ దాత కోట తరుణ్ రెడ్డి



**డోర్నకల్/మరిపెడ ఏప్రిల్ 15(నినాదం న్యూస్):** మహబూబాద్ జిల్లా మరిపెడ మండలం బురాన్పురం గ్రామ సెంటర్‌లో కోట రవీందర్ రెడ్డి తండ్రి జ్ఞాపకార్థం కుమారుడు కోట తరుణ్ రెడ్డి గ్రామంలో బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అందరివాడు అనే నినాదంతో దాతగా నిలువెత్తు అంబేద్కర్ విగ్రహాన్ని ప్రతిష్ఠించారు..డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి కార్యక్రమంలో భాగంగా డోర్నకల్ నియోజకవర్గం ఎమ్మెల్యే రామచంద్రు నాయక్ విగ్రహావిష్కరణ చేశారు. గ్రామ అభివృద్ధి కోసం ఎల్లప్పుడూ ముందుంటానని,గ్రామ ప్రజల మన్ననాలను పొందుతూ గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందు నడిపించడానికి కృషి చేస్తానన్నారు.. బురాన్పురం గ్రామ అంబేద్కర్ విగ్రహ స్థాపన కార్య వర్గ కమిటీ గుగ్గిల పుల్లయ్య,చింత వెంకన్న,గుగ్గిల నరసయ్య, చింత వెంకన్న,సోమారపు సైదులు,పోలెపంగు వెంకన్న,గుగ్గిల గణేష్ అంబేద్కర్ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో ముందుండి నడిపించారు. నేటి యువత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాల అనుగుణంగా పనిచేయాలని, అంబేద్కర్ సాధించిన విజయాలలో కొన్నినైనా నేటి యువత సాధించి ఆయనమార్గంలో నడవాలన్నారు. అంబేద్కర్ అంటే విగ్రహం కాదు నిలువెత్తు జ్ఞాని అని, ఈ ప్రపంచంలో అందరూ స్వేచ్ఛగా జీవిస్తున్నారు అంటే ఆయన రచించిన రాజ్యాంగమే ఈరోజు అందర్నీ నడిపిస్తుందన్నారు. గ్రామాల్లో ఉండే యువత చెడుకు దూరంగా ఉండి,లక్ష్య సాధన వైపు, అంబేద్కర్ ఆశయాలను ముందుకు నడిపే విధంగా పనిచేయాలన్నారు.

## టోల్‌గేట్ విషయంలో జోక్యం చేసుకోండి

- జిల్లా కలెక్టర్‌కు సిపిఐ బహిరంగ విజ్ఞప్తి



**నేరేడుచర్ల, ఏప్రిల్ 15 (నినాదం న్యూస్):** టోల్గేట్ విషయంలో జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకొని ఈ ప్రాంత ప్రజల సమస్య పరిష్క రించాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు కోరారు. మంగళవారం ఆయన నేరేడుచర్ల లోని సిపిఐ కార్యాలయం ప్రజా భవన్‌లో మండల సిపిఐ కార్యదర్శి యల్లా బోయిన సింహాద్రి, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలకరాజు శ్రీను తో కలిసి పాత్రికేయులతో మాట్లాడుతూ.. చిల్లేపల్లి వద్ద అఖిలపక్ష ఆధ్వర్యంలో అలాగే సిపిఐ మరియు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ధర్నాలు, రాస్తారోకోలు నిర్వహించిన సందర్భంగా టోల్గేట్ సంబంధించిన యాజమాన్యం వారు స్థానిక వాహనదారులకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తామని పత్రికా విలేకరుల సాక్షిగా గరిడేపల్లి,నేరేడుచర్ల పాలకీడు సబ్ ఇన్స్పెక్టర్ల సాక్షిగా అఖిలపక్షం నాయకుల ముందు ఒప్పుకొని ఆ మర్నాడు ప్లేట్ ఫిరాయించిన యాజమాన్యం పై తక్షణ చర్యలు తీసుకోవాలని ఇంటి వద్ద నుంచి టోల్గేట్ వరకు 60 కిలోమీటర్ల వరకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తామని సాక్షాత్తు కేంద్ర మంత్రి నితిన్ గడ్కరి పార్లమెంట్లో ప్రకటించినప్పటికీ అందుకు సంబంధించిన జీవో విడుదల చేయకపోవడం విస్మయం కలిగిస్తోందని అని అన్నారు.గతంలో టోల్గేట్ నిర్వహించిన మాదిరిగానే ఇప్పుడు కూడా 20 కిలోమీటర్ల వరకు వాహనదారులకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాలని విజ్ఞప్తి చేశారు.

నినాదం
నిఖార్సైన జర్నలిజం

బుధవారం, తెలంగాణ
16 ఏప్రిల్ 2025
www.ninadam.co.in

## ఆడపడుచులకు అండగా ప్రజా ప్రభుత్వం

- లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేసిన మాజీ ఎంపీపీ రవీందర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు



**జిన్నారం/పటాన్‌చెరు, ఏప్రిల్ 15 (నినాదం న్యూస్):** కుటుంబానికి ఆడపడుచు భారం కాకూడదనే ఉద్దేశంతో కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలతో ప్రభుత్వం అండగా నిలుస్తోందని జిన్నారం మాజీ ఎంపీపీ రవీందర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారు. మంగళవారం ఉదయం పటాన్ చెరు బ్లాక్ ఆఫీసు కార్యాలయంలో లబ్ధిదారులకు అందజేశారు. మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 45 లక్షల చెక్కులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....కాంగ్రెస్ పేదల ప్రభుత్వమని, రాష్ట్రంలోని పేద వర్గాలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. పేదలకు సంక్షేమ పథకాలు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని, రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీకాంత్ రెడ్డి, వడ్డే కృష్ణ, రాజు గౌడ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సమస్యలపై జోనల్ కమిషనర్‌కు కార్పొరేటర్ వినతి



**నాచారం, ఏప్రిల్ 15 (నినాదం న్యూస్):** నాచారం డివిజన్ సమస్యలపై జోనల్ కమిషనర్‌కు కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ నాచారం డివిజన్‌లో ప్రధానంగా ఎండాకాలం అయినా కూడా పటేల్ కుంట చెరువులలో పెద్ద ఎత్తున గుర్రపు డెక్క నిలిచి ఉండడంతో విపరీతమైన దోమల సమస్యతో నాచారం ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తక్షణమే చెరువులోని గుర్రపు డెక్క తొలగించాలని కోరడం జరిగిందని తెలిపారు. అలాగే హిందూ స్మశాన వాటిక లో అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని కోరడం జరిగింది. హెచ్ఎంటి నగర్ పెద్ద చెరువుపై ఏర్పాటు చేసిన వీధి దీపాలు పనిచేయడం లేదని ఫిర్యాదు చేయడం జరిగింది. అన్ని సమస్యలపై సానుకూలంగా జోనల్ కమిషనర్ స్పందించడం జరిగిందని కార్పొరేటర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సాయిజెన్ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## వ్యర్థాల తొలగింపు పనులను పరిశీలించిన కార్పొరేటర్ ప్రభుదాస్



**నాచారం, ఏప్రిల్ 15 (నినాదం న్యూస్):** రానున్న వర్షాకాలం దృష్ట్యా మీర్పేట్ - హెచ్ బీ కాలనీ డివిజన్ పరిధిలోని లక్ష్మీనగర్ కాలనీలో డ్రైనేజీ వ్యర్థాల తొలగింపు డీసిల్టింగ్ పనులను అధికారులతో కలిసి పరిశీలించిన కార్పొరేటర్ జెర్రిపోతుల ప్రభుదాస్. అనంతరం ప్రభుదాస్ మాట్లాడుతూ మిగతా కాలనీలలో కూడా డీసెల్టింగ్ చేయవలసిందిగా అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏఈ లింగారావు, వర్క్ ఇన్స్పెక్టర్ చారి కాలనీ అధ్యక్షులు రామ్మోహన్ రావు, కోటిరెడ్డి, సలీముద్దీన్, నిసార్ అహ్మద్ గోరి తదితరులు పాల్గొన్నారు.

## సిల్ట్ తొలగించే పనులను పరిశీలిస్తున్న పన్నాల దేవేందర్ రెడ్డి



**నాచారం, ఏప్రిల్ 15 (నినాదం న్యూస్):** మల్లాపూర్ డివిజన్ పరిధిలోని భవాని నగర్ కాలనీలో నాలాలో సిల్ట్ ఎత్తివేస్తున్న పనులను పరిశీలించిన కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి, కాప్రా సర్కిల్, ఇంజనీరింగ్ అధికారులు డిఈ రూపా, ఏఈ శ్రవంతి, మరియు స్థానిక కాలనీవాసులు ధర్మారెడ్డి, కోటేశ్వరి, రాపోలు శ్రీనివాస్, పోకల నిర్మల, ప్రదీప్ సాహు, పోకల గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## కాలనీల అభివృద్ధిలో సంక్షేమ సంఘాల భాగస్వామ్యం కీలకం

- ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 15 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద 125 - గాజుల రామారం డివిజన్ కైలాష్ హిల్స్ కాలనీ నూతన వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ను మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా ప్రతినిధులకు, ప్రజలకు సంక్షేమ సంఘాలే వారధులని, కాలనీల అభివృద్ధిలో సంక్షేమ సంఘాల భాగస్వామ్యం ఎంతో కీలమన్నారు. అనంతరం కాలనీలో నెలకొని ఉన్న దోమల బెడద, రోడ్లపై మురుగునీటి ప్రవాహం వంటి సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వినతి పత్రం అందజేయగా ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారు.ఈ కార్యక్రమంలో నూతన అధ్యక్షులు కె. సందీప్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కె.సందీప్, ఉపాధ్యక్షులు వెంకటేశ్వర రావు, కోశాధికారి రామ సత్యనారాయణ, సంయుక్త కార్యదర్శి పి.వేణు, మాధవ చారి, ఇతర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## మౌలిక వసతుల కల్పనకు కృషి

- కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్



**అల్వాల్, ఏప్రిల్ 15(నినాదం న్యూస్):** మల్కాజ్గిరి శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి ఆదేశాల మేరకు గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని అన్ని కాలనీలలో ప్రణాళిక బద్ధంగా మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నామని గౌతమ్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీతా రాము యాదవ్ పేర్కొన్నారు. డివిజన్ పరిధిలోని జ్యోతి నగర్ లో 39.50 లక్షల వ్యాయామంతో చేపట్టిన సిసి రోడ్డు నిర్మాణ పనులను మంగళవారం ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని అన్ని కాలనీలలో సిసి రోడ్ల నిర్మాణం, భూగర్భ డ్రైనేజీ నిర్మాణం, వీధి దీపాలు వంటి మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బి.ఆర్.ఎస్ నాయకులు మేకల రాము యాదవ్ మరియు జ్యోతి నగర్ కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు స్థానిక నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# యువత విద్యతో పాటు క్రీడారంగంలో రాణించాలి

- మాజీ మంత్రి మల్లారెడ్డి
- క్రికెట్ టోర్నమెంట్ లోగోను ఆవిష్కరించిన మల్లారెడ్డి




**జవహర్‌నగర్, ఏప్రిల్ 15 (నినాదం న్యూస్):** యువత విద్యతోపాటు క్రీడారంగంలో రాణించాలని తద్వారా క్రీడలు మానసిక అభివృద్ధికి తోడ్పడతాయని మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి తెలిపారు. మంగళవారం బి ఆర్ఎస్ నాయకుడు బండి నవీన్ గౌడ్ యువసేన ఆధ్వర్యంలో ఏప్రిల్ 16వ తేదీ నుండి జరిగే బి ఎన్ జి క్రికెట్ టోర్నమెంట్ లోగోను పోస్టర్ను ఎమ్మెల్యే పార్టీ మేడ్చల్ నియోజకవర్గం ఇంచార్జ్ మహేందర్ రెడ్డి తో కలిసి ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ యువత విద్యతోపాటు క్రీడారంగంలో రాణించాలని, క్రీడలు మానసిక శారీరక అభివృద్ధికి తోడ్పడతాయని ఈ లక్ష్యంతోనే టోర్నమెంట్ ను నిర్వహించనున్నట్లు తెలిపారు. అనంతరం బండి నవీన్ గౌడ్ యువసేన సభ్యులు మాట్లాడుతూ యువతకు క్రీడారంగంలో తగిన ప్రాధాన్యత కల్పించాలనే లక్ష్యంతో బండి నవీన్ గౌడ్ ఆలోచనలు అమలు చేస్తూ ఈ టోర్నమెంట్లు నిర్వహిస్తున్నామని యువతకు విద్య తోపాటు క్రీడారంగంలోను రాణించాలనే లక్ష్యంతోనే నవీన్ గౌడ్ నిర్ణయాలను ముందుకు తీసుకెళ్తున్నామని తెలిపారు. ఈ టోర్నమెంటు మల్లారెడ్డి మహేందర్ రెడ్డి ఆశీస్సులతో ముందుకు సాగుతుందని వారి సహాయ సహకారాలు ఎంతో అవసరమని తెలిపారు. ఏప్రిల్ 16న మల్లారెడ్డి మహేందర్రెడ్డి ఆధ్వర్యంలో టోర్నమెంటు ప్రారంభమవుతుందని ఆసక్తి గల యువత ఈ టోర్నమెంటులో పాల్గొని ప్రతిభను చాటుకోవాలని యువతను మనస్ఫూర్తిగా కోరుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో, జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ తొలి మాజీ మేయర్ మేకల కావ్య, మేకల అయ్యప్ప, బి ఆర్ఎస్ అధ్యక్షుడు కొండల్ ముదిరాజ్, బి ఆర్ఎస్ యువ నేత భార్గవ్ రామ్, నాయకులు పిన్నోజు సుధాకర్ చారి, సిద్ధులు యాదవ్, ప్రసాద్ గౌడ్, ఆనందాస్ ప్రకాష్, వెంకట నరసయ్య, సాదిక్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కుత్బుల్లాపూర్‌ను రాష్ట్రంలోనే ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలి



- ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 15 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో జీహెచ్ఎంసీ కుత్బుల్లాపూర్, గాజుల రామారం సర్కిళ్లకు చెందిన ఇంజనీరింగ్ విభాగం అధికారులతో బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ జీహెచ్ఎంసీ పరిధిలోని ఎనిమిది డివిజన్లలో కొనసాగుతున్న అభివృద్ధి పనులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జంట సర్కిళ్ల పరిధిలో అన్ని డివిజన్లలో పెండింగ్‌లో ఉన్న సీసీ రోడ్డు, ప్రహరీ గోడ నిర్మాణ పనులను చేపట్టేందుకు సర్కిల్ కు 7 కోట్ల రూపాయల చొప్పున సుమారు 14 కోట్ల రూపాయలు మంజూరు అయ్యాయని వారు అధికారులకు తెలిపారు. గత పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో వేలకోట్ల రూపాయల నిధులు వెచ్చించి నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేశామని, ఇంకా అక్కడక్కడ మిగిలిపోయిన పనులను గుర్తించి వాటి పరిష్కారానికి ప్రణాళికలు రూపొందించి సమస్య పరిష్కారానికి కృషిచేయాలని పేర్కొన్నారు. అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తిచేసి సామాన్య ప్రజలకు ఎటువంటి అసౌకర్యంగా కలగకుండా చూడాలని తద్వారా నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలిచే నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు అధికారులు ప్రజలకు ఎప్పుడు అందుబాటులో ఉండి పనిచేయాలన్నారు. ఈ సమీక్షా సమావేశంలో ఇంజనీరింగ్ ఈఈలు లక్ష్మీ గణేష్, డీఈ పాపమ్మ, శిరీష, రూపా దేవి, ఏఈలు కళ్యాణ్, తిరుపతి, అనురాగ్, అశోక్, స్వాతి తదితరులు పాల్గొన్నారు.

## టిబి రోగులకు పౌష్టికాహారం ఎంతో ముఖ్యం

- రాష్ట్ర జాయింట్ డైరెక్టర్ డాక్టర్ రాజేశం
- ఉప్పల్ పీహెచ్‌సీలో టిబి ముక్త్ భారత్



**మేడ్చల్ మల్కాజిగిరి, ఏప్రిల్ 15(నినాదం న్యూస్):** టీ బి రోగులకు ప్లాన్ ఇండియా ఆర్గనైజేషన్ సంస్థ నిక్షయ్ మిత్రాగా నమోదు చేసుకొని వారి సహకారంతో మంగళ వారం పౌష్టికాహార కిట్ల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర జాయింట్ డైరెక్టర్ టి.బి డాక్టర్ రాజేశం పాల్గొని మాట్లాడారు. మందులతో పాటు పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా వ్యాధి నుండి త్వరగా కోలుకోవచ్చని చెప్పారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఉమా గౌరీ మాట్లాడుతూ క్షయ వ్యాధిని నివారించడంలో ముందస్తు వ్యాధి నిర్ధారణ పూర్తి కాలం మందులు వాడటం చాలా ముఖ్యమని తెలియజేశారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలోని 6 టిబి యూనిట్లలో 750 టిబి రోగులకు రెండు నెలలకు సరిపడా 1500 న్యూట్రిషన్ కిట్ల పంపిణీ కార్యక్రమాన్ని జిల్లా అంతట నిర్వహించడం జరుగుతుంది అని తెలిపారు. ప్రోగ్రాం ఆఫీసర్ టిబి డాక్టర్ శ్రీదేవి మాట్లాడుతూ ప్లాన్ ఇండియా ఆర్గనైజేషన్ సంస్థకు పౌష్టికాహార కిట్ల పంపిణీ చేసినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. నిశ్చయమిత్ర ద్వారా దాతలు ముందుకు వచ్చి టిబి బారిన పడిన రోగులకు న్యూట్రిషన్ కిట్ల అందించడంలో సహాయం చేయమని కోరారు. ఈ కార్యక్రమంల లో డిప్యూటీ డి ఎంహెచ్ ఓ డాక్టర్ సత్యవతి, పీహెచ్సీ ఉప్పల్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సౌశీల్యా , లీడర్ ప్లాన్ ఇండియా ఆర్గనైజేషన్, శ్రీనివాస్, వాసు ప్రసాద్ స్టేట్ జాయింట్ డైరెక్టర్ టీబీసెల్, బోగ ప్రకాష్ సూపర్వైజర్, డిస్ట్రిక్ట్ టీబీ సిబ్బంది, ప్రాథమిక ఆరోగ్యకేంద్రం ఉప్పల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల్ ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి 1.86 కోట్లు

- సాయిబాబాకాలనీ నుంచి సూర్యనగర్ కాలనీ వరకు బైపాస్ రోడ్డు
- పనులను పరిశీలించిన కార్పొరేటర్ రజితా పరమేశ్వర్‌రెడ్డి



**మేడ్చల్ మల్కాజిగిరి, ఏప్రిల్15,(నినాదం న్యూస్):** ఉప్పల్‌లో వరంగల్ జాతీయ రహదారిపై ట్రాఫిక్ సమస్య ఒత్తిడిని తగ్గించేందుకు ప్రత్యామ్నాయంగా బైపాస్ రోడ్డు నిర్మాణం చేపడుతున్నట్టుగా ఉప్పల్ కార్పొరేటర్ మందముల రజితాపరమేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. రూ 1.86 కోట్ల నిధులతో బైపాస్ రోడ్డు నిర్మాణాన్ని చేపట్టినట్టుగా చెప్పారు. ఉప్పల్‌లోని సాయిబాబాకాలనీ నుంచి సూర్యనగర్ కాలనీ వరకు బైపాస్ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. ఈ పనులను కార్పొరేటర్ రజితాపరమేశ్వర్‌రెడ్డి, ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి కాలనీవాసులతో కలిసి పరిశీలించారు. ఉప్పల్ డివిజన్‌లోని కాలనీవాసులతో పాటు ఇతరులకు సైతం సౌకర్యంగా ఉండే విధంగా బైపాస్ రోడ్డు నిర్మాణాన్ని చేస్తున్నట్టుగా ఈ సందర్భంగా రజితాపరమేశ్వర్‌రెడ్డి తెలిపారు. ఈ పనులు పూర్తయితే మెట్రో క్యాష్ అండ్ క్యారీ నుంచి నేరుగా ఏషియన్ మాల్ వరకు రాకపోకలను సాగించవచ్చన్నారు. ఈ కార్యక్రమం లో సాయిబాబా కాలనీ అధ్యక్షులు లెక్కల అంజి రెడ్డి గారు, తుమ్మల దేవి రెడ్డి, సురేష్, సుమన్ శర్మ ,రత్నం, తుమ్మల రాజేందర్ రెడ్డి, చంద్ర రెడ్డి, వెంకట్ రెడ్డి,రమణ రెడ్డి, లక్ష్మ రెడ్డి, బిక్షపతి, అంజయ్య గౌడ్, భీమయ్య, బిక్షం రెడ్డి, బొమ్మాజి ,నరేందర్ ,నర్సింహా ,నరేష్ గౌడ్, ఉపేందర్, చింతకింది శ్రీనివాస్, గర్దాసు వెంకటేష్, నాగునాయక్, గణేష్, సురేష్ యాదవ్, జంగా రెడ్డి, ప్రమోదా, పీరంభి, సుమలత, సువర్ణ బాలమణి, సిద్ధమ పాల్గొన్నారు

## సన్నబియ్యంతో పేదల కడుపునింపిన కారణజన్ముడు సీఎం రేవంత్ రెడ్డి

- మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 15 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం 125 డివిజన్ లెనిన్ నగర్ లో సన్నబియ్యం లబ్దిదారులు లక్ష్మమ్మ, భాస్కర్ దళిత కుటుంబ సభ్యుల ఆహ్వానం మేరకు మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్, టి పి సుశీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సొంటి రెడ్డి పున్నారెడ్డి, బుచ్చిరెడ్డి, పార్టీ సభ్యులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు.అనంతరం లబ్దిదారుని ఇంట్లో డా. బాబా సాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలువేసి లక్ష్మమ్మ కుటుంబానికి ప్రభుత్వం నుండి ఎన్ని సంక్షేమ పథకాలు అందుతున్నాయో అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ గారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సన్నబియ్యం పథకంతో పేదల కడుపు నింపిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి దక్కిందన్నారు. లబ్దిదారుని ఇంట్లో మధ్యాహన భోజనం చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు.ప్రజా ప్రభుత్వం ఏర్పడ్డాక మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, గృహజ్యోతి పథకం ద్వారా నిరుపేదల ప్రజలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రైతు భరోసా ద్వారా రైతులకు12వేల పెట్టుబడి సహాయం, రైతులకు 2 లక్షల రుణమాఫీ, ప్రజా ప్రభుత్వ తొలి ఏడాదిలోనే 50 వేలకు పైన ప్రభుత్వ ఉద్యోగాలు, ఇందిరమ్మ ఇండ్లు పథకం ద్వారా పేదల ఇంటి నిర్మాణానికి 5 లక్షల ఆర్థిక సహాయం, తెలంగాణ రైతంగానికి రక్షణ కవచంగా భూభారతి పథకం, పేద,మధ్యతరగతి ప్రజల ఆరోగ్యమే మహాభాగ్యంగా 10 లక్షల ఆరోగ్యశ్రీ పథకం, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం ఎస్సి వర్గీకరణకు బడుగు బలహీన వర్గాల భావితరాల భవిష్యత్తు కోసం బిసిలకు42% రిజర్వేషన్, నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పనకోసం రాజీవ్ యువ వికాస్ పథకం ద్వారా 5 లక్షల వరకు ఆర్థిక సహాయం ఇలా ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతుందన్నారు. బిజెపి,బిఆర్ఎస్ లు ప్రజా ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను చూసి ఓర్వలేక,జిర్ణించుకోలేక ప్రజను ప్రక్కదారి పట్టించే ప్రయత్నం చేస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబు ఆధ్వర్యంలో మన రాష్ట్రం సాంకేతిక, పారిశ్రామిక రంగాలలో గణనీయంగా అభివృద్ధి చెందుతుందన్నారు.ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి సొంటిరెడ్డి పున్నారెడ్డి, బుచ్చిరెడ్డి, రషీద్ బేగ్, రాజిరెడ్డి, రామ్ నర్సయ్య, రామిరెడ్డి,శ్రీనివాస్, నాగరాజు, శ్రీదేవి, చంద్రవతి, లత, రవి, మధు, సంతోష్,సతీష్,లాల్ మహమ్మద్, రవీందర్ రెడ్డి, వెంకట్ రాజు, ఆనంద్, రవి చారి తో పాటు కాలనీవాసులు పాల్గొన్నారు.

## సీఎంకు వివాహ ఆహ్వానపత్రిక అందజేత



**మేడ్చల్ మల్కాజిగిరి, ఏప్రిల్15(నినాదం న్యూస్):** ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కూతురు వివాహం ఈ నెల 20న జరగనున్నది. ఈ కార్యక్రమానికి రావాల్సిందిగా కోరుతూ మంగళవారం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఎమ్మెల్యే కుటుంబసభ్యులు కలిసి ఆహ్వానపత్రిక అందజేశారు.

## అనుమతి లేని సెల్ టవర్లను తొలగించాలి



**అల్వాల్, ఏప్రిల్ 15 (నినాదం న్యూస్):** కాశిపురం కాలనీలో తమ కాలనీ సంక్షేమ సంఘం అనుమతి లేకుండా ఓ ఇంటిపై సెల్ టవర్లను యజమాని ఏర్పాటు చేయించారని కాలనీ కమిటీ సభ్యులు ఆరోపించారు. సెల్ టవర్ ల రేడియేషన్ వల్ల తమ కాలనీలోని నిర్వాసితులు అనారోగ్యానికి గురవుతారని వెంటనే సెల్ టవర్లు తొలగించాలని కాశి పురం కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు కోరారు. ఆదివారం అల్వాల్ సర్కిల్ మచ్చ బొల్లారం 133 డివిజన్ పరిధి కాశిపురం కాలనీలో సెల్ టవర్లు నిర్మించవద్దని ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాలనీలోని బల్యూరు చంద్రశేఖర్ అనే ఇంటి యజమాని తన ఇంటి పై కాలనీ సంక్షేమ సంఘం అనుమతి లేకుండా సెల్ టవర్లు నిర్మించారని, కాలనీ సంక్షేమ సంఘం నియమాలను పాటించకుండా వ్యతిరేకంగా సెల్ టవర్లు నిర్మించుకోవడానికి అద్దెకిచ్చారని ఆవేదన వ్యక్తం చేశారు. సంబంధిత మున్సిపల్ అధికారులు, పోలీసులు తమ సమస్యను పట్టించుకొని కాలనీలో నుండి సెల్ టవర్లను తొలగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు తిరుపతి రెడ్డి, ప్రధాన కార్యదర్శి రంగరాజు, సభ్యులు సాయిబాబా, దేవేందర్ రెడ్డి, సంతోష్, మైపల్ రావు, రమేష్, శ్రీనివాస్, బాలా గంగాధర్, తదితరులు ఉన్నారు.

## దివ్యాంగులను ఆదుకోవడంలోనే ఆత్మసంతృప్తి

- వికలాంగుల హక్కుల సాధన సమితి అధ్యక్షుడు గుత్తికొండ కిరణ్



**జవహర్‌నగర్, ఏప్రిల్ 15 (నినాదం న్యూస్):** దివ్యాంగులను ఆదుకోవడంలోనే ఆత్మసంతృప్తి ఉంటుందని పేద దివ్యాంగులను ఆదుకుంటేనే సమాజంలో మనకు గుర్తింపు వస్తుందని తెలంగాణ వికలాంగుల హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు గుత్తికొండ కిరణ్ కుమార్ తెలిపారు. మంగళవారం వైజాగ్ కు చెందిన యువతి కె. నాగమణి ఆమె పుట్టినప్పటి నుండి ఆమెకు ఒక కాలు చిన్నగా ఉండడం చేత ఇబ్బంది తో ఏ పని చేయలేక పోయేది. వివాహం అయ్యి ఇద్దరు పిల్లలు పుట్టిన తర్వాత భర్త అకాల మరణం చెందాడు. తదనంతరం తన పిల్లల ఆలనా పాలనా పోషణ నాగమణి మీద పడడంతో ఆర్థికంగా చాలా ఇబ్బందుల్లో ఉండగా విషయం తెలుసుకున్న వికలాంగుల హక్కుల సాధన సమితి నాగమణికి కింగ్ కోటి లో ఉన్న భగవాన్ మహావీర్ సేవా సంస్థ వారిచే కృత్రిమ కాలును పెట్టించారు. ఈ సందర్భంగా గుత్తికొండ కిరణ్ మాట్లాడుతూ పేద దివ్యాంగులకు, వికలాంగుల హక్కుల సాధన సమితి ఎప్పుడు అండగా ఉంటుందని వారికి ఏ ఆపద వచ్చినా సహాయం చేయడంలో ముందు వరుసలో ఉంటామని తెలిపారు. అనంతరం నాగమణి పిల్లలకు ఎవరైనా దాతలు ముందుకు వచ్చి ఆర్థిక సహాయం అందిస్తే వారికి మెరుగైన విద్యను అందిస్తామని తద్వారా పిల్లల భవిష్యత్తును మెరుగుపరచిన వారం అవుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా అధ్యక్షులు మెరుగు శివ కృష్ణ, హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు నాగరాజు, వికలాంగుల హక్కుల సాధన సమితి సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కంటోన్మెంట్ సమగ్ర అభివృద్ధే లక్ష్యం

- ఎమ్మెల్యే శ్రీగణేష్
- పెండింగ్ పనుల నిధులు కోసం మంత్రి పొన్నం ప్రభాకర్‌కు వినతి



**మేడ్చల్ మల్కాజిగిరి, ఏప్రిల్15 (నినాదం న్యూస్):** కంటోన్మెంట్ నియోజకవర్గ అభివృద్ధి కోసం ప్రత్యేక నిధులు కేటాయించాలని కోరుతూ ఎమ్మెల్యే శ్రీగణేష్ రాష్ట్ర రవాణా శాఖ మంత్రి జిల్లా ఇంఛార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్ ను ఆయన నివాసంలో కలిసి వినతిపత్రం అందజేశారు. నియోజకవర్గంలో సగం పూర్తయి నిర్మాణం ఆగిపోయిన కమ్యూనిటి హాల్స్ పూర్తి చేయాలని, అలాగే కొత్త హాల్స్ నిర్మించాలని, మహిళా భవనాలు ఏర్పాటు, ప్రజల ఆరోగ్యం కోసం పచ్చదనంతో కూడా ఓపెన్ జిమ్స్ ఏర్పాటు, నియోజక వర్గంలోని పార్కుల అభివృద్ధితో పాటు వాటిలో వాకింగ్ ట్రాక్స్ ఏర్పాటు, పిల్లలకు క్రిడా పరికరాలు ఏర్పాటు, నియోజకవర్గంలోని గ్రేవ్ యార్డ్స్‌ను అభివృద్ధి చేయడానికి ప్రత్యేకనిధులు కేటాయించాల్సిందిగా అభ్యర్థిస్తూ మంత్రి పొన్నం ప్రభాకర్‌కు వినతిపత్రం సమర్పించారు. నియోజక వర్గ అభివృద్ధే తన లక్ష్యమని కంటోన్మెంట్ కు ఎంత సాధ్యమైతే అంత ఎక్కువ నిధులు తీసుకువచ్చి అభివృద్ధి చేస్తానని, కంటోన్మెంట్‌ను సమస్యలు లేని నియోజకవర్గంగా రాష్ట్రానికే ఆదర్శంగా తీర్చి దిద్దడమే తన లక్ష్యమని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

# ఓపెన్ స్కూల్ పరీక్షల్లో 100 శాతం ఉత్తీర్ణత సాధించాలి

### దూరవిద్య ద్వారా ఉపాధి అవకాశాలు

### కలెక్టర్ పమేలా సత్పతి




**కరీంనగర్, ఏప్రిల్ 15(నినాదం న్యూస్):** కరీంనగర్ జిల్లాలో ఓపెన్ స్కూల్ ద్వారా 10వ తరగతి, ఇంటర్ పరీక్షలు రాస్తున్న వారంతా శ్రద్ధతో చదివి నూరు శాతం ఫలితాలు సాధించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆకాంక్షించారు. ఓపెన్ స్కూల్ ద్వారా ఇంటర్, పదవ తరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో మంగళవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో సన్నద్ధత సమావేశం నిర్వహించారు.

ఈ సమావేశానికి హాజరైన జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రస్తుత రోజుల్లో ఏ చిన్న ఉద్యోగానికైనా, ఉపాధి అవకాశాలకైనా విద్యార్హతలు ముఖ్యమని అన్నారు. అందుకే జిల్లా యంత్రాంగం తరపున గత తొమ్మిది సంవత్సరాలుగా 10వ తరగతిలో ఫెయిల్ అయిన పలువురు విద్యార్థులను గుర్తించి గత ఏడాది పదవ తరగతి పరీక్ష రాయించిన విషయాన్ని గుర్తు చేశారు. వీరిలో 90 శాతం మంది ఉత్తీర్ణత సాధించి ఉన్నత చదువుల్లో చేరారని అన్నారు. అనారోగ్యం, వివాహం, కుటుంబ పరిస్థితులు వంటి వివిధ కారణాల చేత చాలామంది పాఠశాల విద్యను మధ్యలోనే ఆపేసిన వాళ్ళు ఉన్నారని, వారంతా ఓపెన్ స్కూల్లో చేరాలని సూచించారు. ఓపెన్ స్కూల్ విద్యార్హత రెగ్యులర్ అర్హతకు సమానమేనని అన్నారు. దూరవిద్య ద్వారా ఉన్నత విద్య అభ్యసించి అనేకమంది ఉన్నత ఉద్యోగాలు సాధించిన వారు ఉన్నారని తెలిపారు. జిల్లా విద్యాధికారి జనార్ధన్ రావు మాట్లాడుతూ పదవ తరగతికి 421 మంది, ఇంటర్‌కి 881 మంది ఓపెన్ స్కూల్ విద్యార్థులు పరీక్షలు రాస్తున్నారని తెలిపారు. చదువు మధ్యలో ఆపిన వాళ్ళు రానున్న విద్యా సంవత్సరంలో ఓపెన్ స్కూల్‌లో చేరాలని సూచించారు. క్వాలిటీ కో ఆర్డినేటర్ అశోక్ రెడ్డి, జిల్లా సైన్స్ ఆఫీసర్ జైపాల్ రెడ్డి, ఓపెన్ స్కూల్ కో ఆర్డినేటర్ సిహెచ్ నాగేశ్వరరావు పాల్గొన్నారు.

## 48వ డివిజన్లో ఆరోగ్య మహిళా కార్యక్రమం



**కరీంనగర్, ఏప్రిల్ 15(నినాదం న్యూస్):** కరీంనగర్ నగర పాలక సంస్థ 48వ డివిజన్ తాజా మాజీ కార్పొరేటర్ డి అనూప్ కుమార్ ఆధ్వర్యంలో మంగళవారం రోజున ఆరోగ్య మహిళా కార్యక్రమాన్ని జయంతి అపార్ట్మెంట్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా డివిజన్లోని మహిళలు అధిక సంఖ్యలో తరలివచ్చి హెల్త్ చెక్ అప్ చేయించుకున్నారు. మహిళలకు అవసరమైన వైద్య పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సాయి ప్రసాద్ , ఏఎన్ ఎం పులమ్మ , నర్సులు , సూపర్వైజర్ తదితరులు పాల్గొన్నారు.

## టేబుల్ టెన్నిస్‌లో సత్తా చాటిన ఏఎస్ఐ ఉమారాణి



**జమ్మికుంట, ఏప్రిల్ 15 (నినాదం న్యూస్):** కేరళలోని కొచ్చి పట్టణంలో జరుగుతున్న ఆల్ ఇండియా పోలీస్ టేబుల్ టెన్నిస్ టోర్నమెంట్‌లో జమ్మికుంట పోలీస్ స్టేషన్‌లో ఏ ఎస్ ఐ గా బాధ్యతలు నిర్వహిస్తున్న ఉమారాణి తన సత్తా చాటారు. ఈనెల 11 నుండి 15 వరకు జరుగుతున్న ఈ పోటీలలో టేబుల్ టెన్నిస్ విభాగంలో రెండు బ్రోంజ్ మెడల్స్ సాధించి తన సత్తా చాటారు. కరీంనగర్ కమిషనరేట్ పరిధిలో గల జమ్మికుంట పోలీస్ స్టేషన్ లో ఏ ఎస్ ఐ పనిచేస్తున్న ఉమారాణి టెన్నిస్ విభాగం డబుల్, సింగిల్ (ఉమెన్స్)లో తన ప్రతిభను కనబరిచి మెడల్స్ సాధించడం పట్ల జమ్మికుంట పోలీస్ సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు. రాబోయే రోజుల్లో ఉమారాణి మరిన్ని క్రీడల్లో పాల్గొని గోల్డ్ మెడల్ సాధించాలని వారు ఆకాంక్షించారు.

## పౌష్టికాహారంతోనే పరిపూర్ణ ఆరోగ్యం

### ఐసీడీఎస్ సీడీపీఓ కాశ్ పాక మణెమ్మ



**నినాదం న్యూస్ కోరుట్ల, (ఏప్రిల్ 15):** పౌష్టికాహారంతోనే పిల్లలు పరిపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని మెట్ పల్లి ఐసీడీఎస్ సీడీపీఓ కాశ్ పాక మణెమ్మ అన్నారు. పోషణ పక్వాడ్, పోషణ పక్షంలో భాగంగా మంగళవారం కోరుట్ల పట్టణంలోని మ్యాదరి వాడ అంగన్ వాడి కేంద్రంలో గర్భిణీ, బాలింతలకు పరిసరాల పరిశుభ్రత, రక్తహీనత గురించి ఆమె అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఐసీడీఎస్ సీడీపీఓ కాశ్ పాక మణెమ్మ మాట్లాడుతూ పిల్లల ఎదుగుదలకు పోషక విలువలతో కలిగిన ఆహారం అందించాలని అన్నారు. పిల్లల ఎత్తు, బరువు, జబ్బ చుట్టు కొలత తీసుకోవాలని సూచించారు. గర్భవతుల సంరక్షణ గురించి పరిపూర్ణ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్ వైజర్ ఏ. భారతి, అంగన్ వాడి టీచర్ ఎస్. లక్ష్మీప్రసన్న, ఏఎన్ఎం శిరీష, ఆశలు తదితరులు పాల్గొన్నారు.

## హాస్టల్ పిల్లలకు అస్వస్థత



**కోరుట్ల నినాదం న్యూస్. (ఏప్రిల్ 15) :** పట్టణ శివారు కల్లూరు రోడ్డు లో గల లింగమ్మ గార్డెన్ లోని తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ బాయ్స్ ( ఎస్ సి) హాస్టల్ సోమవారం రాత్రి పదిమంది విద్యార్థులకు తీవ్రంగా జ్వరం రాగా దానిలో పనిచేసే హెల్త్ సూపర్వైజర్ విజయశ్రీ మందులు తో సరిపెట్టారు. మంగళవారం ఉదయం జ్వరం తీవ్రత ఎక్కువగా ఉండడంతో కోరుట్ల ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి 12 మంది విద్యార్థులను తీసుకు వచ్చి జాయిన్ చేయగా అందులో 5 గురు విద్యార్థులు 1) రాగుల శశాంక్,, 1) గణపతి రామకృష్ణ, 3) బొమ్మన మణిదీప్, 4) తరీ వర్షిత్, 5) అటుకుల జోయల్ లుసీ రియస్‌గా ఉండడంతో వారిని ఆసుపత్రిలో ఉంచుకొని మిగతా విద్యార్థులను తిరిగి పంపారు. ఆసుపత్రిలో జాయిన్ అయిన విద్యార్థులు 7వ తరగతి చదువుతున్నారు. ఆసుపత్రి సూపరంటెండెంట్ నీ వివరణ కోరగా జ్వరం వచ్చి నీరసంగా ఉన్నారని వారికి ఆసుపత్రిలో గ్లూకోస్ పెట్టి అబ్జర్వ్ చేస్తున్నామన్నారు.

ఆసుపత్రికి కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ కుమార్ తో పాటు జగిత్యాల డి ఏం హెచ్ ఓ కే ప్రమోద్ కుమార్ కోరుట్ల ఎస్ఐ శ్రీకాంత్‌లు వచ్చి విద్యార్థులను వివరాలు అడిగి తెలుసు కన్నారు. ఆసుపత్రిలో విద్యార్థుల తల్లి దండ్రులు మాట్లాడుతూ జ్వరం వస్తుందని ప్రిన్సిపాల్‌కు చెప్పిన పట్టించుకోలేదని, జ్వరం నిన్ననే వచ్చిందని అబద్ధంఆడుతున్నారని, మాకు ముందే తెలిస్తే జాగ్రత్త పడేవారమని ఆవేదన వ్యక్తం చేసారు.

## ఘనంగా ప్రపంచ కళా దినోత్సవ వేడుకలు

### కెప్టెన్ డా. బుర్ర మధుసూదన్ రెడ్డి



**కరీంనగర్, ఏప్రిల్ 15(నినాదం న్యూస్):** కళ ఒక విశ్వ భాష అని, కళకు ప్రాంతం, దేశం అనే సరిహద్దులు ఉండవని ప్రముఖ కాలమిస్టు, విశ్రాంత ప్రధానా చార్యులు కెప్టెన్ డా బుర్ర మధుసూదన్ రెడ్డి అన్నారు. స్థానిక జిల్లా గ్రంధాలయ సంస్థ ప్రాంగణంలో లీడ్ ఇండియా నేషనల్ క్లబ్ నిర్వహించిన ప్రపంచ కళా దినోత్సవ వేడుకల్లో మాట్లాడుతూ, కళలు మానసిక ప్రశాంతత కల్పించడం, ఒత్తిడిని తగ్గించడం, పౌర సమాజాన్ని జాగృత పర్చడం, జాతీయ సమైక్యతను సాధించడం, సంస్కృతిక వారసత్వాలను కాపాడడం లాంటి పలు ప్రధాన విధులను వివిధ కళారూపాలు నిర్వహిస్తున్నాయని, కళ్లకు కాణాచిగా కరీంనగరానికి పేరు ఉందని గుర్తు చేశారు. ఈ ప్రాంతం జానపద కళలకు పుట్టిళ్లలో విలసిల్లిన ప్రాంతమని తెలిపారు. జిల్లా గ్రంధాలయ సంస్థ కార్యదర్శి చేతుల మీదుగా కరీంనగరానికే గర్వకారణమైన పలువురు కళాకారులను సముచితంగా సన్మానించారు. శాస్త్రీయ నృత్యకారిణి చొప్పరి జయశ్రీ, ఫోక్ ఆర్ట్స్ బాధ్యులు గుండ్ర కృపాదానం, శాస్త్రీయ సంగీత ఆచార్యులు-దర్శకులు కె బి శర్మ, డ్యాన్స్ ఇన్‌స్ట్రక్టర్ సంగెం రాధాకృష్ణ, నాటకరంగ నటులు మంచాల రమేశ్‌లను లీడ్ ఇండియా నేషనల్ క్లబ్ అధ్యక్షులు కెప్టెన్ డా బుర్ర మధుసూదన్ రెడ్డి, కార్యవర్గ సభ్యులు ఎం మహేందర్, కోట సత్యం సముచితంగా సన్మానించారు. అనంతరం కళాకారులు చొప్పరి జయశ్రీ, గుండ్ర కృపాదానం మాట్లాడుతూ, డిజిటల్ యుగంలో కళలకు ఆదరణ తగ్గడం విచారకరమని, మన పునాదులను మరిచి పోకుండా అన్ని తరాలు వివిధ కళలను పెంచి పోషించాలని కోరారు. ఆసక్తిగల యువత తమకు ఇష్టమైన కళను సాధన చేయుట ద్వారా మానసిక ప్రశాంతతను పొందుతూ చదువుల్లో ఏకాగ్రత కూడా పెంతుకోవచ్చని సలహా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పలువులు నగర పౌరులు, వందకు పైగా యువతీయువకులు పాల్గొన్నారు.

## యువత డ్రగ్స్‌కు బానిస కావద్దు : ప్రిన్సిపాల్ డా. రమేష్



**జమ్మికుంట, ఏప్రిల్ 15 (నినాదం న్యూస్) :** విద్యార్థులు, యువత డ్రగ్స్ బారిన పడవద్దని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి రమేష్ అన్నారు. జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారం కళాశాల యాంటి డ్రగ్స్ కమిటి ఆధ్వర్యములో ప్రిన్సిపాల్ బి రమేష్ అధ్యక్షతన యాంటి డ్రగ్స్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థులు డ్రగ్స్ వంటి మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలన్నారు. డ్రగ్స్‌కు బానిసై జీవితాలను నాశనం చేసుకొవద్దన్నా రు. కాగా అనంతరం కళాశాలలో ఎన్ ఎస్ ఎస్ ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రామ్ , డాక్టర్.బి.ఆర్ అంబేద్కర్ , మహాత్మ జ్యోతిభా పూలే మహనీయుల జయంతిని పురస్కరించుకోని ఇటీవల నిర్వహించిన రంగోళి, వ్యాసరచన, ఉపన్యాస పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేశారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్. ఓదేలు కుమార్, యాంటి డ్రగ్స్ కమిటీ కో-ఆర్డీనేటర్ సీ. రాజ్ కుమార్, ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ రవి. రవీందర్, అధ్యాపకులు డాక్టర్ గణేష్, డాక్టర్ మాధవి, డాక్టర్ శ్యామల, డాక్టర్ రాజేంద్రం, కిరణ్ కుమార్, ఉమా కిరణ్ , అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ రజతోత్సవ బహిరంగ సభను విజయవంతం చేయండి



### హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి

**జమ్మికుంట, ఏప్రిల్ 15, ( నినాదం న్యూస్ ):** ఎల్కతుర్తి లో నిర్వహించే బిఆర్ఎస్ 25 సంవత్సరాల రజితోత్సవ బహిరంగ సభను విజయవంతం చేయాలని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి కార్యకర్తలకు ప్రజలకు పిలుపునిచ్చారు. మంగళవారం హుజురాబాద్ ఎమ్మెల్యే క్యాంపు ఆఫిస్ లో హుజురాబాద్ పట్టణ ముఖ్య కార్యకర్తల సమావేశంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పాడి కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భవించి 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ నెల 27న నిర్వహించబోయే బహిరంగ సభను విజయవంతం చేయాలని అన్నారు. ఈ సభకు రాష్ట్ర వ్యాప్తంగా భారీ సంఖ్యలో ప్రజలు తరలి వస్తున్నారు. అయితే అన్ని నియోజకవర్గాల కంటే హుజూరాబాద్ నుంచే అత్యధిక సం ఖ్యలో ప్రజలు పాల్గొనాలని, ప్రభుత్వంపై ప్రజల్లో ఉన్న వ్యతిరేకతను ఈ సభ ద్వారా చాటిపెట్టాలి అని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలను నమ్మించి ప్రజలను మోసం చేసిందని, అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో హామీలన్నీ అమలు చేస్తామన్నారు. కానీ 16 నెలలు గడిచినా ఒక్క హామీ పూర్తిగా అమలవలేదని మండిపడ్డారు... కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చే వరకు పోరాడుతాను, ఎన్ని కేసులు పెట్టినా వెనక్కి తగ్గను అని కౌశిక్ రెడ్డి స్పష్టం చేశారు. రైతులకు న్యాయం జరగట్లేదని, రైతుబంధు, రుణమాఫీ, రైతు బీమా, 24 గంటల కరెంట్ వంటి అంశాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం తీవ్రంగా అన్యాయం చేస్తోందన్నారు. కేసీఆర్ కంటికి రెప్పలా కాపాడిన రైతులను ఈ ప్రభుత్వం విస్మరించిందని ఆరోపించారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి బండ శ్రీనివాస్, మున్సిపల్ మాజీ చైర్మన్ గందే రాధిక - శ్రీనివాస్, పట్టణ అధ్యక్షుడు కొలిపాక శ్రీనివాస్ తదితర నేతలు పాల్గొన్నారు. .

## రాజ్యాంగం పౌరులకు సమాన హక్కులను కల్పించింది

### అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పురుమల్ల శ్రీనివాస్




**కరీంనగర్, ఏప్రిల్ 15(నినాదం న్యూస్):** కరీంనగర్ రూరల్ మండలంలోని దుర్శెడ్, గోపాల్ పూర్ గ్రామాలలో కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పురుమల్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో జై బాపు జై భీమ్ జై సంవిధాన్ రాజ్యాంగ పరిరక్షణ యాత్ర నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా గడప గడప తిరుగుతూ, రాజ్యాంగం అనేది ప్రతి ఒక్కరికి వారి వారి పరిస్థితులను బట్టి సమాన హక్కులను కల్పించేలా. భారత దేశాన్ని రక్షించేదిగా రూపొందించిందని అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం స్వాతంత్రం తెచ్చినప్పటి నుండి చేసిన అభివృద్ధి పనుల గురించి అంతే కాకుండా తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన ఈ 16 నెలల్లో చేసిన, చేస్తున్న పనుల గురించి ప్రతి ఒక్కరికి తిలియజేసారు. ఇట్టి కార్యక్రమంలో కరీంనగర్ సుడా చైర్మన్ కొమటిరెడ్డి నరేందర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సాయిని తిరుపతి, కరీంనగర్ రూరల్ మండల అధ్యక్షులు కాంరెడ్డి రాంరెడ్డి , దుర్శెడ్ గ్రామశాఖ అధ్యక్షులు బుర్ర హరీష్, గోపాల్ పూర్ గ్రామశాఖ అధ్యక్షులు తిరుపతి, ముత్యం శంకర్, పెంట శేఖర్, పర్వతం మల్లేశం, దుబ్బాసి హరీష్, గాలిపెల్లి రవీందర్, వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీనాయకులు పాల్గొన్నారు.

## భూ భారతిపై ప్రజలకు అవగాహన కల్పించాలి



### కలెక్టర్ పమేలా సత్పతి

**కరీంనగర్, ఏప్రిల్ 15(నినాదం న్యూస్)** భూ సమస్యల శాశ్వత పరిష్కారం కోసం ప్రభుత్వం రూపొందించిన భూభారతి చట్టంపై సదస్సులు ఏర్పాటు చేసి ప్రజలకు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో మంగళవారం భూభారతి నూతన రెవెన్యూ చట్టంపై తహసీల్దార్లతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజల నుండి వచ్చిన అభిప్రాయాలను క్రోడీకరించి భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి ప్రభుత్వం భూ భారతి చట్టం రూపొందించిందని అన్నారు. భూభారతి నూతన రెవెన్యూ చట్టంపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు సదస్సుల ఏర్పాటుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. 17వ తేదీ నుంచి ప్రతి మండలంలో భూ భారతి నూతన రెవెన్యూ చట్టంపై ప్రజలకు అవగాహన కార్యక్రమాల నిర్వహణకు షెడ్యూల్ రూపకల్పన చేయాలన్నారు. ప్రతి తహసిల్దార్ కార్యాలయంలో భూ భారతి చట్టంపై ప్రజలకు సలహాలు, సూచనలు ఇచ్చే విధంగా ఏర్పాట్లు చేయాలన్నారు. భూ భారతి నూతన రెవెన్యూ చట్టంపై రెవెన్యూ అధికారులు సమగ్రమైన అవగాహన కలిగి ఉండాలన్నారు. సదస్సుల నిర్వహణలో భాగంగా క్షేత్ర స్థాయిలో ప్రజల నుండి వచ్చే విజ్ఞప్తులను స్వీకరించాలని అన్నారు. వేసవి దృష్ట్యా అవగాహన సదస్సుల వేదికల వద్ద సరైన ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ లక్ష్మీ కిరణ్, డిఆర్ఓ వెంకటేశ్వర్లు, ఆర్డీవోలు మహేశ్వర్, రమేష్ అన్ని మండలాల తహసిల్దార్లు పాల్గొన్నారు.

## వార్డు ప్రజల సంక్షేమమే నాకు ముఖ్యం

### 22వ వార్డు అధ్యక్షుడు మంద రాజేష్

### వితంతు మహిళకు 25 కేజీల బియ్యం వితరణ



**జమ్మికుంట, ఏప్రిల్ 15 (నినాదం న్యూస్) :** జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని 22వ వార్డులో మంగళవారం టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు వార్డు అధ్యక్షుడు మంద రాజేష్ అవార్డుకు సంబంధించిన వితంతు మహిళ కు 25 కేజీల బియ్యాన్ని అందించి తన ఉదారత ను చాటుకున్నారు. ఈ సందర్భంగా మంద రాజేష్ మాట్లాడుతూ, వార్డు ప్రజల సంక్షేమమే తనకు ముఖ్యమని వారికి ఏ కష్టం వచ్చినా అండగా నిలబ డతానని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు. అన్నా అని పిలిస్తే అరగంటలో వస్తానని ఇకనుండి వార్డులో ఉన్న వితంతువులందరికీ నెలకు ఒకరికి చొప్పన 25 కేజీల బియ్యాన్ని అందిస్తానని ఆయన తెలిపారు. ప్రజలకు సేవ చేస్తే ఆ సంతృప్తి వేరని ఆయన అన్నారు. కష్టాల్లో ఉన్న వార్డు ప్రజలకు తన వంతు సహాయంగా ఇలాంటి కార్యక్రమాలు చేపడతానని గతంలో వరదలు వచ్చినప్పుడు కూడా సేవా కార్యక్రమాలు చేశానని కరోనా కష్టకాలంలో కూడా పేద ప్రజలకు సేవలు చేశానని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఇకపై ప్రతినెల ఒక వితంతువుకు బియ్యాన్ని అందిస్తానని కష్టాల్లో ఉన్నవారు తన దృష్టికి తీసుకువస్తే తనకు తోచిన సహాయాన్ని అందిస్తానని వారికి అండగా నిలబడతానని రాజేష్ తెలిపారు. మంద రాజేష్ చేస్తున్న సేవా కార్యక్రమాలను చూసిన వార్డు ప్రజలు నాయకుడు అంటే ఇలా ఉండాలి అని ప్రశంసిస్తున్నారు.

## పరిపాటిని పరామర్శించిన ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి

### హర్షిత మృతి నా మనసును కలచివేసింది.. ఎమ్మెల్యే



**జమ్మికుంట, ఏప్రిల్ 15 (నినాదం న్యూస్):** బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పరిపాటి రవీందర్ రెడ్డి కూతురు హర్షిత ఇటీవల అమె రికాలో జరిగిన విషాద ఘటనలో ఆమె మృతి చెందగా మంగళవారం హుజురాబాద్ శాసన సభ్యులు పాడి కౌశిక్ రెడ్డి వీణవంక మండలంలోని పోతిరెడ్డిపల్లి గ్రామంలో వారిని పరామ ర్శించి హర్షిత చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ హర్షిత మృతి తన మనసును కలసి వేసిందని ఆమె పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. వీణవంక మండలం పోతిరెడ్డిపల్లి గ్రామంలో పరిపాటి రవీం దర్ రెడ్డిని వ్యక్తిగతంగా కలిసి పరామర్శించిన హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి , ఈ కఠిన సమయంలో ధైర్యంగా ఉండాలని భరోసా కల్పించారు.

## సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి



**కరీంనగర్, ఏప్రిల్ 15(నినాదం న్యూస్):** ఇరవై రెండవ డివిజన్ సుభాష్ నగర్‌లో సుడా నిధులు 20 లక్షలతో నిర్మించే డ్రైనేజీ పనులకు సుడా చైర్మన్ కోమ టిరెడ్డి నరేందర్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సం దర్భంగా నరేందర్ రెడ్డి మాట్లా డుతూ సుభాష్ చంద్రబోస్ విగ్రహం నుండి ఆరేపల్లి వెళ్లే ప్రధాన రహదారి పక్కన ముప్పై సంవత్సరాల క్రితం నిర్మించిన డ్రైనేజీ ధ్వంసమై పోవడం వల్ల మురికి నీరు ఎక్కడి కక్కడ నిలిచిపోయి దుర్వాసన వస్తుందని వర్షాలు పడ్డప్పుడు పైనుండి వచ్చే వరద నీరు ఇండ్లల్లోకి వస్తున్నాయని స్థానిక తాజా మాజీ కార్పోరేటర్ గంట కళ్యాణి శ్రీనివాస్, స్థానిక నాయకులు దండి రవీం దర్, ముల్కల కవిత తదిత రులు మాదృష్టికి తీసుకొచ్చి ప్రజల ఇబ్బందుల దృష్ట్యా తప్ప కుండా డ్రైనేజీ నిర్మాణం చేప ట్టాలని కోరగా సుడా నిధులు మంజూరు చేయడం జరిగిం దని తెలిపారు. ఈ కార్యక్ర మంలో ఎస్టీ సెల్ జిల్లా అధ్య క్షుడు శ్రవణ్ నాయక్,ఈఈ రొడ్డ యాదగిరి,ఎసిపి వేణు గోపాల్, టిపిఎస్ సంధ్య, కాంట్రాక్టర్ పంజాల వెంకన్న,పులి సుమన్,గౌస్ ఖాన్,జగన్ పాల్గొన్నారు.

## డీసీఎం వ్యాన్ ఢీకొని వ్యక్తి మృతి





**జమ్మికుంట, ఏప్రిల్ 15 (నినాదం న్యూస్) :** జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని దుర్గా కాలనీకి చెందిన పురం శెట్టి తిరుపతి (40) అనే వ్యక్తిని డీసీఎం వ్యాన్ ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. ప్రత్యక్ష సాక్షు లు తెలిపిన వివరాల ప్రకారం జమ్మికుంట పట్టణంలోని ఫ్లైఓవర్ మీదుగా టీఎస్ 25 టి2940 అనే నెంబర్ గల డీసీఎం వ్యాన్ లోడుతో ఫ్లైఓవర్ ఎక్కుతుండగా ఆ పక్క నుండే ఎలక్ట్రిక్ బైక్ పై వెళ్తున్న తిరుపతిని ప్రమాదవశాత్తు ఢీకొనడంతో టైర్ కింద పడి అక్కడికక్కడే మృతి చెందాడు. మృతునికి భార్య సృజనతో పాటు ఇద్దరు పిల్లలు ఉన్నారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు జమ్మికుంటపట్టణ సిఐవరగంటిరవి పేర్కొన్నారు.

**తిరుపతి మృతితో పట్టణంలో విషాద ఛాయలు...**

పురం శెట్టి తిరుపతి రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా మృతుడికి ఇద్దరు చిన్న పిల్లలు భార్య ఉన్నారు. చిన్న వయసులోనే తిరుపతి మృతి చెందడంతో ఆ కుటుంబం రోదనలు పలువురిని కంటతడి పెట్టించాయి. అందరితో కలివిడిగా ఉండే తిరుపతి అకస్మాత్తుగా రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు అతని మిత్రులు శ్రేయోభిలాషులు ఈ వార్త విని దుఃఖ సాగరంలో మునిగిపోయారు.

## డిటిఎఫ్ సైదాపూర్ మండల శాఖ నూతన కమిటీ నియామకం

### అధ్యక్షునిగా సదాశివ్, ప్రధాన కార్యదర్శిగా తిరుపతి రెడ్డి





**జమ్మికుంట, ఏప్రిల్ 15 (నినాదం న్యూస్) :** డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ సైదాపూర్ మండల శాఖ నూతన కార్యవర్గ ఎన్నికలు ఇటీవల జరిగాయి. ఈ సందర్భంగాసైదాపూర్ మండల శాఖ ఎన్నిక కోసం ఎన్నికల పరి శీలకులుగా బొంగానీ రమేశ్ రాష్ట్ర కౌన్సి లర్, వోడ్నాల రాంకిరణ్ రాష్ట్ర కౌన్సిలర్ లు వ్యవహరించారు. వారు ఈ సం దర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే పెండింగ్ ఏరియర్స్ ఇష్యూ, పి ఆర్ సి అమలు చేయాలని, ట్రెజరీలలో పెండింగ్ బిల్స్ క్లియర్ చేయాలని కోరారు. అనం తరం సైదాపూర్ మండల శాఖకు నూతన కమిటీని ఎన్నుకున్నట్లు ప్రకటించారు. అధ్యక్షుడుగా మంద. సదాశివ్ హెచ్ఎం పిఎస్ అమ్మనగుర్తి, ఉపాధ్యక్షులుగా టి సత్యనారాయణ ఎగ్లాస్పూర్ పి ప్రతిమ వెంకెపల్లి, ప్రధాన కార్యదర్శిగా బి తిరుపతిరెడ్డి జడ్పీహెచ్ఎస్ దుద్దెనపల్లి కార్యదర్శులుగా గిరిధర్ వెంకెపల్లి, వెంకటరమణ గొల్లగూడెం, ఆడిట్ కమిటీ కన్వీనర్ భాగ్యలక్ష్మి దుద్దెనపల్లి, జిల్లా కౌన్సిలర్స్ సభ్యులు అజయ్ కుమార్ దుద్దెనపల్లి, బాంగాని రమేశ్ రాయికల్, వాడ్నీల రాంకిరణ్ వెంకెపల్లి, బుర్రు శ్రీనివాస్ ఎక్లాస్పూర్ లు ఎన్నికైనట్లు రామ్ కిరణ్, రమేష్ లు ప్రకటించారు. కాగా సదాశివ్, తిరుపతి రెడ్డి ఎన్నిక పట్ల పలు ఉపాధ్యాయులు, డిటిఎఫ్ నాయకులు హర్షం వ్యక్తం చేసి అభినందనలు తెలిపారు.

# ఎండలకు ఆరోగ్యం జరపైలం..





**తగినంత నీరు, పౌష్టికాహారం తప్పనిసరి..**

ఎండలు మండిపోతుండటంతో ప్రజలు భానుడి ప్రతాపానికి ఇబ్బందులకు గురవుతున్నారు. ఎండలు విపరీతంగా కొడుతుండటంతో ఉదయం 9 గంటలు అయ్యిందంటే ఇంట్లో నుంచి కాలు బయటపెట్టాలంటే ప్రజలు ఇబ్బందిపడుతున్నారు. ఉదయం నుంచే ఎండలు విపరీతంగా దంచి కొడుతున్నందున ప్రజలు ఎండ వేడిమి నుంచి ఉపశమనం పొంది తమను తాము కాపాడుకోవడం కోసం తగిన జాగ్రత్తలు తీసుకోవల్సిన అవసరం ఎంతైనా ఉందని పలువురు వైద్య నిపుణులు సూచిస్తున్నారు. లేదంటే అనారోగ్యాల భారీన పడే అవకాశముంటుందని తెలియజేస్తున్నారు. నియోజకవర్గంలో ఎండల తీవ్రత రోజురోజుకు పెరిగిపోతున్నందున ప్రజలు ఎండలో ఎక్కువ తిరగకూడదు. అత్యవసర పరిస్థితిలో వెళ్లాల్సి వస్తే గొడుగులు, తలపై క్యాప్‌లు, స్కార్ఫ్‌లు ధరించాలని తెలియజేస్తున్నారు. మార్చిలోనే ఎండలు విపరీతంగా దంచి కొడుతున్నందున ఏప్రిల్, మే నెలల్లో ఇంకా ఎండలు తీవ్రరూపం దాల్చే అవకాశమున్నందున ప్రజలు సరైన జాగ్రత్తలు పాటించాలి. గత వారం రోజులుగా ఎండ వేడిమికి ప్రజలు ఇండ్లనుంచి బయటకు రావాలంటేనే జంకుతున్నారు. ఈ తరుణంలో ఎండవేడిమి నుంచి తమను తాము రక్షించుకోవటం కోసం సరైన జాగ్రత్తలు పాటించటంతో పాటు శరీరానికి అవసరపడే నీటిశాతం ఎక్కువగా ఉండే ఆహార పదార్థాలను తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. ఎండలకు నీటిని ఎక్కువగా తాగడంతో పాటు పండ్లను తరుచుగా తింటూ ఉండాలని వైద్యులు చెబుతున్నారు. ఎండలో ఎక్కువగా తిరిగినప్పుడు కొబ్బరిబోండాం, నిమ్మరసం, చెరుకురసం, పండ్లు తీసుకోవడంతో పాటు ఓఆర్ఎస్‌ను వాటర్‌లో కలుపుకుని తాగితే మంచిదని చెబుతున్నారు. ఎండలు దంచికొడుతున్న నేపథ్యంలో ప్రజలు సరైన జాగ్రత్తలు పాటిస్తే బాగుంటుందని వైద్య నిపుణులు అంటున్నారు.

**చిన్నపిల్లల రక్షణ కోసం..**

పిల్లలు ఎండ తీవ్రతను తట్టుకోలేదు. వేసవిలో తల్లిదండ్రులే వారికి గొడుగులా రక్షణ ఇవ్వాల్సి ఉంటుంది.

మధ్యాహ్నం సమయంలో ఆడుకోవడానికి అనుమతించకూడదు.

మైదానాలలో క్రీడలు ఆడేందుకు సాయంత్రవ వేళ్లలో పంపాలి.

అన్ని రక్షణలు ఉన్న స్విమ్మింగ్‌పూల్‌కే పంపించాలి.

బయటి తిండికి అలవాటు పడకుండా చూసుకోవాలి.

పిల్లలకు ఎక్కువగా నీరు, పండ్ల రసాలు, మజ్జిగ, అంబలి తాగిసూ తుండాలి.

## ఎండలో కళ్లు జరభద్రం..

ఎండలో ఎక్కువగా తిరిగితే కళ్లకు అలసట వస్తుంది. కళ్ల చుట్టూ నల్లచారలు ఏర్పడతాయి. అందుకే అతినీలలోహిత కిరణాల నుంచి కాపాడే కళ్లజోడు తప్పక ధరించాలి. తరుచుగా చల్లని నీటితో కళ్లను శుభ్రం చేసుకుంటూ ఉండాలి. వేడి గాలికి కూడా కళ్లజోడు కళ్లకు రక్షణగా పనిచేస్తాయి. బైక్‌పైన ఎండలో వెళ్లేటప్పుడు కళ్లజోడు లేదా, హెల్మెట్‌ను తప్పనిసరిగా ధరించాలి.

**కేశాల రక్షణ కోసం జాగ్రత్త పడాలి..**

సూర్యకిరణాలు జుట్టుపై తీవ్ర ప్రభావం చూపుతాయి. వాటివల్ల జుట్టు పేలవంగా తయారయ్యే ప్రమాదముంది. బయటకు వెళ్లేటప్పుడు స్కార్ఫ్ కట్టుకోవాలి. చల్లటి నీటితో స్నానం చేయాలి. వేసవిలో జుట్టుకు రోజుకు రెడుసార్లు నూనె రాయాలి. ఎండకు చెమట అధిక వచ్చే అవకాశముందున్నందున వెంట్రుకలను కాపాడుకోవడం కోసం జాగ్రత్తలు పాటించాలి.

**ఎండలకు చర్మాన్ని జాగ్రత్తగా కాపాడుకోవాలి..**

ఎండాకాలంలో సాదారణంగా చర్మ సంబంధ వ్యాదులు ఎక్కువగా వస్తాయి. ఏమాత్రం అశ్రద్ద చేసినా తగిన మూల్యం చెల్లించుకోవల్సి ఉంటుంది. అత్యవసర పరిస్థితిలో ఎండలో బయటకి వెళ్లేటప్పుడు గొడుగు లేదా టోపీని తీసుకెల్లాలి. ముఖ్యంగా ప్రయాణాలను సాధ్యమైనంత వరకు సాయంత్రానికి వాయిదా వేసుకోవాలి. ఆభరణాలు ధరించే వారికి మెడచుట్టూ చెమట కారణంగా అలర్జీ వచ్చే అవకాశముందున్న, ఎండాకాలంలో ఆభరణాలు ధరించకపోవడం మంచిది. శరీర పరిశుభ్రత ముఖ్యం, చంకలు, తొడల మధ్య భాగంలో ఫంగస్ చేరే అవకాశమున్నందున రెండు పూటల స్నానం చేయాలి. ఉతికిన బట్టలనే ధరించాలి. కాచి, వడబోసిన నీటిని తాగాలి. వేసవిలో క్రమం తప్పకుండా వ్యాయామం చేయాలి.

**వేసవిలో ఆహారంపట్ల సరైన జాగ్రత్తలు పాటించాలి..**

మంచి పోషక విలువలున్న ఆహారాన్ని మాత్రమే తీసుకోవాలి. పండ్లు, కూరగాయలు, ఆకుకూరలు అధికంగా తీసుకోవాలి. మద్యం, కాఫీ, టీ, ధూమపానానికి దూరంగా ఉంటే మంచిది, మసాలాలను తగ్గించాలి. తద్వారా గ్యాస్ట్రబుల్ నియంత్రణలో ఉంటుంది. కొవ్వు పదార్థాలకు దూరంగా ఉండాలి. చికెన్, మటన్ వంటి వాటిని వేసవిలో తినకపోవడమే మంచిది.

# కొత్త ఫ్రీడమ్ హెల్తీ కుకింగ్ ఆయిల్స్ ప్యాక్ ఆవిష్కరణ




**హైదరాబాద్, ఏప్రిల్15 (నినాదం న్యూస్) :** తమ బ్రాండ్ వెబ్‌సైట్ సాంప్రదాయ భారతీయ ఊరగాయ చట్నీ వంటకాల యొక్క ఆహ్లాదకరమైన కలెక్షన్‌ను సంకలనం చేయడం ద్వారా కొత్త డిజిటల్ కార్యక్రమాన్ని పరిచయం చేసింది. ఈ కార్యక్రమం భారతదే శపు మహోన్నత పాకశాస్త్ర వారసత్వాన్ని వేడుక జరుపుకోవడంతో పాటుగా హెూమ్ కుక్స్‌కు తమ భోజనాన్ని సంపూర్ణం చేసుకోవడానికి ప్రామాణికమైన వంటకాలను అందించడం లక్ష్యంగా పెట్టుకుంది. కొత్తగా తీర్చిదిద్దబడిన ఫ్రీడమ్ వేరుశనగ నూనె ప్యాకేజింగ్, వినియోగ దారులు ఎల్లప్పుడూ ఆధారపడిన అదే విశ్వసనీయ స్వచ్ఛత మరియు ప్రీమియం నాణ్యతను అందిస్తూనే ఉంటుంది. కొత్త డిజైన్ ఉత్పత్తి యొక్క ముఖ్య ప్రయోజనాలు పోషక సమాచారాన్ని స్పష్టంగా వెల్లడి స్తూనే మరింత సమకాలీన రూపాన్ని అందిస్తుంది. ఫ్రీడమ్ వేరుశనగ నూనె గింజ రుచిని కలిగి ఉంటుంది , వివిధ ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక తమిళనాడు రాష్ట్రాలలో సాంప్ర దాయ రుచి సువాసనతో ఊరగా యలు చట్నీలను తయారు చేయడానికి కూడా దీనికి ప్రాధాన్యతనిస్తారు. ప్రజలు వేరుశనగ నూనెను వంటకాలలో వాడటానికి ఇష్టపడతారు, ముఖ్యంగా వారు వివిధ రకాల ఊరగాయలు, చట్నీలు ఇతర సాంప్రదాయ వంటకాలను తయారుచేసేటప్పుడు దీనికి అమిత ప్రాధాన్యత ఇస్తుంటారు.

ఇంట్లో తయారుచేసే ఊరగాయలను అత్యుత్తమ పదార్థాలు పరిశుభ్రమైన పద్ధతులను ఉపయోగించి తయారు చేస్తారు, తమ ప్రియమైనవారితో అనుసంధానించబడిన అనుభూతినీ పొందుతారు. ఊరగాయలు తయా రు చేయడం చాలా ఇళ్లలో ఒక కుటుంబ ఆచారం. 'అమ్మమ్మ' ప్రేమగా రుచికరమైన ఊరగాయలు మరియు చట్నీలను జాగ్రత్తగా సంప్రదా యంతో తయారుచేసిననాటి జ్ఞాపకాలను ఇది రేకెత్తిస్తుంది. వెబ్‌సైట్‌లో సులభంగా యాక్సెస్ చేయగల లింక్‌తో ఫ్రీడమ్ హెల్తీ ఆయిల్స్ వెబ్‌సైట్‌లో ఈ సాంప్రదాయ వంటకాల యొక్క ప్రత్యేక సంకలనాన్ని రూపొందించింది. కస్టమర్లకు జ్ఞాపకాలను గుర్తుచేసే గ్యాస్ట్రోనమిక్ ప్రయాణంలో తీసుకెళ్లడానికి మేము మా వెబ్‌సైట్‌లో వేరుశనగ నూనెతో రూపొందించే వంటకాల కోసం ప్రత్యేకంగా సాంప్రదాయ వంటకాల శ్రేణిని కూడా సంకలనం చేసాము. ఆరోగ్యకరమైన వంట నూనెలను అందించడమే కాకుండా భారతదేశ గొప్ప పాకశాస్త్ర సంప్రదాయా లను వేడుక జరుపుకోవడానికి సంరక్షించుకోవాలనే మా నిబద్ధతకు ఈ కార్యక్రమం ఒక నిదర్శనం. మా అభిమానులు ఈ ప్రయత్నాన్ని అభినందిస్తారని ఈ వేసవి కాలంలో తాజా ఫ్రీడమ్ వేరుశనగ నూనెతో వండిన సాంప్రదాయ వంటకాలను ఆస్వాదిస్తారని మేము ఆశిస్తున్నాము" అని అన్నారు. వేరుశనగ నూనెతో వండిన వంటకాల యొక్క అత్యుత్తమ శ్రేణిని, ప్రామాణికమైన పదార్థాలు కాలానుగుణ పద్ధతులతో రూపొందించబడిన ఈ వంటకాలు రోజువారీ భోజనం పండుగ సందర్భాలలో సరైన అనుబంధంగా ఉంటాయి. మా డిజిటల్ కార్యక్రమం ఫ్రీడమ్ వేరుశెనగ నూనె కోసం ఆధునిక , శక్తివంతమైన డిజైన్ మీ వేసవిని ప్రకాశవంతం చేస్తుందనిలో ప్రదర్శించబడిన సాంప్రదాయ వంటకాలను ఆస్వాదిస్తూ కుటుంబంతో ఎక్కువ సమయం గడపడానికి ఈ క్షణాలను ఆస్వాదించడానికి మిమ్మల్ని ప్రోత్సహిస్తుందని మేము ఆశిస్తున్నాము. అని అన్నారు. నూనె సహజ సంరక్షణకారిగా పాత్ర పోషిస్తుంది, ఇంట్లో తయారుచేసిన ఊరగాయల మన్నికను పెంచుతుంది. వేరుశనగ నూనె వంటి నూనెలు ఎక్కువ కాలం స్థిరంగా ఉంటాయి కాబట్టి వాటికి ప్రాధాన్యత ఇవ్వబడుతుంది. కొన్ని ఇతర నూనెల మాదిరిగా కాకుండా, వేరుశనగ నూనె చాలా కాలం పాటు నిల్వ ఉంటుంది , చెడిపోదు. శాఖాహారం నుండి తయారైన అధిక నాణ్యత గల వేరుశనగ నూనె, తొక్క తీసిన వేరుశనగ గింజల నుండి తయారు చేస్తారు. ఈ నూనె తేలికపాటి గింజల వాసన కలిగి ఉంటుంది మరియు దాని రుచి కూడా కొద్దిగా గింజల రుచిగా , చాలా కొద్దిగా తీపిగా ఉంటుంది. ఈ లక్షణం పుల్లని కారం వంటి ఇతర రుచులను సమతుల్యం చేయడానికి సహాయపడుతుంది.

# పెరుగులో కిస్మిస్‌లను కలిపి తింటే అద్భుతమైన లాభాలు



వేసవి కాలంలో అందరూ సహజంగానే శరీరానికి చలువ చేసే ఆహారాలను తింటుంటారు. వేసవి తాపం నుంచి ఉపశమనాన్ని అందించే ఆహారాలను తింటారు. దీంతో శరీరంలోని వేడి తగ్గుతుంది. డీహైడ్రేషన్ బారిన పడకుండా ఉంటారు. ఎండ దెబ్బ తగలకుండా సురక్షితంగా ఉండవచ్చు. అయితే వేసవిలో తినాల్సిన ఆహారాల్లో పెరుగు కూడా ఒకటి. పెరుగును కచ్చితంగా రోజూ తినాలి. దీన్ని నేరుగా తినవచ్చు. లేదా అందులో నీళ్లు కలిపి మజ్జిగలా చేసి కూడా తీసుకోవచ్చు. అయితే పెరుగులో కిస్మిస్‌లను కలిపి తింటే ఇంకా ఎంతో మేలు జరుగుతుంది. పెరుగులో వీటిని కలిపి తినడం వల్ల అనేక పోషకాలు లభించడమే కాదు, వేసవిలో మన ఆరోగ్యాన్ని సురక్షితంగా ఉంచుకోవచ్చు. పెరుగులో కిస్మిస్‌లను కలిపి తింటే ఎలాంటి లాభాలు ఉంటాయో ఇప్పుడు తెలుసుకుందాం.

నినాదం మార్కెట్ NINADAM MARKET

## క్రెడిట్ కార్డు వాడకుండా వదిలేస్తున్నారా..

**- బ్యాంకులు మోపే భారం నుంచి ఇలా తప్పించుకోండి**




ఆర్థిక సంస్థలు వినియోగదారులకు క్రెడిట్ కార్డులను సులభంగా అందిస్తున్నాయి, కొన్నిసార్లు నేరుగా ఫోన్ చేసి మరీ ఇస్తున్నాయి. క్రెడిట్ కార్డులపై లభించే రివార్డు పాయింట్లు, తగ్గింపులు మరియు క్యాష్‌బ్యాక్ వంటి ప్రయోజనాల కారణంగా చాలా మంది వీటిని వినియోగిస్తున్నారు. అయితే, క్రెడిట్ కార్డులను సరైన పద్ధతిలో వినియోగిస్తేనే లాభదాయకంగా ఉంటుందని, లేకపోతే అప్పుల ఊబిలో చిక్కుకునే ప్రమాదం ఉందని ఆర్థిక నిపుణులు హెచ్చరిస్తున్నారు.క్రెడిట్ కార్డును దీర్ఘకాలం వాడకపోవడం వల్ల కొన్ని ముఖ్యమైన పరిణామాలు ఎదురవ్వచ్చు. మొదట, చాలా బ్యాంకులు లేదా కార్డ్ జారీ సంస్థలు ఒక కార్డు చురుకుగా ఉపయోగంలో లేనప్పుడు దాన్ని నిష్క్రియంగా భావించవచ్చు. కొన్ని సందర్భాల్లో, బ్యాంకు విధానాల ఆధారంగా, కార్డును పూర్తిగా రద్దు చేయవచ్చు. ఇలాంటి చర్యలు తీసుకునే ముందు సాధారణంగా కార్డుదారుడికి నోటిఫికేషన్ పంపబడుతుంది, కానీ ఇది ఎల్లప్పుడూ జరగకపోవచ్చు. అందువల్ల, కార్డు స్థితిని క్రమం తప్పకుండా తనిఖీ చేయడం మంచిది.

**స్కోర్ తగ్గిపోవచ్చు..**

రెండవది, కార్డు ఉపయోగించకపోవడం మీ క్రెడిట్ రేటింగ్‌పై పరోక్ష ప్రభావం చూపవచ్చు. కార్డు రద్దయితే, మీ మొత్తం క్రెడిట్ లిమిట్ తగ్గుతుంది, దీనివల్ల క్రెడిట్ ఉపయోగ నిష్పత్తి (మీరు వాడిన క్రెడిట్ మొత్తం అందుబాటులో ఉన్న క్రెడిట్ మధ్య నిష్పత్తి) పెరగవచ్చు. ఈ నిష్పత్తి అధికంగా ఉంటే, క్రెడిట్ స్కోర్‌లో కొంత తగ్గుదల రావచ్చు. అయితే, కార్డును అప్పుడప్పుడూ చిన్న మొత్తాలకు వాడి, బిల్లులను సకాలంలో చెల్లిస్తే ఈ సమస్యను నివారించవచ్చు.

**ఏడాది వాడకుంటే..**

క్రెడిట్ కార్డును ఒక సంవత్సరం పాటు ఉపయోగించకపోతే, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) నిబంధనల ప్రకారం, బ్యాంకు ఆ కార్డును నిష్క్రియం చేయవచ్చు. సాధారణంగా, బ్యాంకు కస్టమర్‌కు ముందుగా సమాచారం అందించి, కార్డును రద్దు చేసే ప్రక్రియను ప్రారంభిస్తుంది. రద్దు తర్వాత, కొన్ని బ్యాంకులు 30 రోజుల గ్రేస్ పీరియడ్‌లో కార్డును తిరిగి యాక్టివేట్ చేసుకునే అవకాశాన్ని కల్పిస్తాయి, అయితే ఇది బ్యాంకు విధానాలపై ఆధారపడి ఉంటుంది.

**ఎక్స్ ట్రా చార్జీలు పడతాయ్..**

మూడవది, కొన్ని క్రెడిట్ కార్డులు వార్షిక ఫీజు లేదా ఇతర నిర్వహణ ఛార్జీలను విధిస్తాయి. కార్డును ఉపయోగించకపోయినప్పటికీ ఈ ఫీజులు వసూలు కావచ్చు, ఇది ఆర్థికంగా నష్టం కలిగించవచ్చు. అదనంగా, కార్డును చురుగ్గా ఉపయోగించకపోతే, దానితో వచ్చే రివార్డ్ పాయింట్లు, క్యాష్‌బ్యాక్ లేదా ఇతర ప్రోత్సాహకాలు కూడా గడువు ముగిసిపోయే అవకాశం ఉంది. కొన్ని సందర్భాల్లో, బ్యాంకులు నిష్క్రియ కార్డులపై క్రెడిట్ లిమిట్‌ను తగ్గించవచ్చు, క్రెడిట్ స్కోర్‌ను ప్రభావితం చేయవచ్చు.

## ఇక ఆటోమేటిక్ చలాన్ జారీ.. కొత్త టెక్నాలజీ!



వాహన యజమానులందరూ థర్డ్ పార్టీ బీమా కలిగి ఉండటం తప్పనిసరి అని రవాణా కార్యదర్శి సంజయ్ కుమార్ అగర్వాల్ అన్నారు. ఇది మీకు ఆర్థిక భద్రతను ఇవ్వడమే కాకుండా, ప్రమాదం జరిగినప్పుడు గాయపడిన వారి కి కూడా సహాయపడుతుంది.. మీరు థర్డ్ పార్టీ ఇన్సూరెన్స్ లేకుండా వాహనం నడుపుతుంటే, ఇప్పుడే అప్రమత్తంగా ఉండండి. ఇప్పుడు బీహార్, పాట్నా, ముజఫర్‌పూర్, భాగల్పూర్, బీహార్ షరీఫ్ స్మార్ట్ సిటీలలో అటువంటి వాహనాలకు ఆటోమేటిక్ ఇన్‌వాయిస్ %ూచీూ=% కెమెరాల సహాయంతో జారీ చేయనున్నారు. మరిన్ని రోజుల్లో అన్ని రాష్ట్రాలకు ఇదే విధానాన్ని అనుసరించేలా కేంద్రం చర్యలు చేపడుతున్నట్లు తెలుస్తోంది. చలాన్ రోజుకు ఒకసారి మాత్రమే జారీ చేయబడుతుంది. అలాగే జరిమానా చెల్లించడానికి మీకు ఒక రోజు గ్రేస్ పీరియడ్ అందిస్తారు. జరిమానా సకాలంలో చెల్లించకపోతే తదుపరిసారి నిబంధన ఉల్లంఘించినప్పుడు కొత్త ఇ-చలాన్ జారీ చేస్తారు. దీంతో మీరు మరిన్ని ఇబ్బందులు ఎదుర్కోవచ్చు. మోటారు వాహనాల చట్టం 1988లోని సెక్షన్ 196 ప్రకారం.. బీమా సర్టిఫికేట్ అప్‌డేట్ చేయని వాహనాలకు జరిమానాగా ఈ-చలాన్ జారీ చేసే నిబంధన ఉందని రవాణా కార్యదర్శి సంజయ్ కుమార్ అగర్వాల్ తెలిపారు. అయితే టోల్ ప్లాజాల వద్ద ఈ-డిటెక్షన్ సిస్టమ్ ద్వారా థర్డ్ పార్టీ బీమా లేని వాహనాలకు ఇప్పటికే ఆటోమేటిక్ చలాన్ కట్ అవుతుంది.

**ఈ 55 లక్షల వాహనాలకు నో పెట్రోల్, డీజిల్.. రోడ్డెక్కితే సీజ్..**

వాహన యజమానులందరూ థర్డ్ పార్టీ బీమా కలిగి ఉండటం తప్పనిసరి అని రవాణా కార్యదర్శి సంజయ్ కుమార్ అగర్వాల్ అన్నారు. ఇది మీకు ఆర్థిక భద్రతను ఇవ్వడమే కాకుండా, ప్రమాదం జరిగినప్పుడు గాయపడిన వారికి కూడా సహాయపడుతుంది. వాహనానికి బీమా లేకపోతే, దానిపై జరిమానా విధించే నిబంధన ఉంది. దీనితో పాటు ప్రమాదం జరిగితే గాయపడిన వారి చికిత్స ఖర్చును భరించడానికి, మరణం సంభవిస్తే కనీసం రూ.5 లక్షల పరిహారం అందించడానికి ఒక నిబంధన ఉంది. అదే సమయంలో బాధ్యతాయుతమైన పౌరుడిగా, మీ వాహనానికి బీమా చేయించుకోవడం, రోడ్డుపై నడుస్తున్న ఇతర వ్యక్తుల భద్రతను నిర్ధారించడం మీ బాధ్యత అని రవాణా కార్యదర్శి సూచించారు.

**ఇది థర్డ్ పార్టీ బీమా ప్రయోజనం:**

ఆర్థిక రక్షణ: ప్రమాదం జరిగినప్పుడు లేదా ఇతరుల ఆస్తికి నష్టం జరిగినప్పుడు థర్డ్ పార్టీ బీమా బీమా చేసిన వ్యక్తికి ఆర్థిక రక్షణను అందిస్తుంది. వ్యాజ్యాల నుండి రక్షణ: ఇది బీమా చేయబడిన వ్యక్తికి థర్డ్ పార్టీ దాఖలు చేసిన వ్యాజ్యాల నుండి రక్షణను అందిస్తుంది.

**రక్షణ:** ప్రమాదం జరిగినప్పుడు బీమా చేసిన వారికి రక్షణ కల్పిస్తామని హామీ ఇస్తుంది.

**ఆస్తి రక్షణ:** ఇది బీమా చేసిన వ్యక్తి ఆస్తిని దావా వేసిన సందర్భంలో స్వాధీనం చేసుకోకుండా కాపాడుతుంది.

పరిహారం పొందడంలో సహాయం: ఇది బీమా చేయబడిన వ్యక్తికి జరిగిన నష్టం లేదా నష్టానికి పరిహారం పొందడంలో సహాయపడుతుంది.

## జమ్మూకశ్మీర్‌లో వందే భారత్ రైలు ట్రయల్ రన్



మొత్తం ప్రయాణ దూరం 272 కి.మీటర్లు ఉండే ఈ మార్గం ఉదంపూర్-శ్రీనగర్-బారాముల్లా ప్రాంతాలకు లాభం చేకూర్చనుంది.అత్యాధునిక సదుపాయాలతో కూడిన వందే భారత్ రైలు హిమాలయ ప్రాంతంలో ప్రయాణించబోతుండటం అరుదైన ఘట్టం. ఈ రైలు కాట్రా-శ్రీనగర్ దూరాన్ని కేవలం మూడు గంటల్లోనే చేరుకుంటుంది. జమ్మూకశ్మీర్‌లో కొత్తగా నిర్మించిన కత్రా-సంగల్ప్ రైల్ ట్రాక్‌పై వందే భారత్ రైలు ట్రయల్ రన్ విజయవంతమైంది. ఏప్రిల్ 19న ప్రధాని మోదీ ఈ రైలును ప్రారంభించనున్నారు. మొత్తం ప్రయాణ దూరం 272 కి.మీటర్లు ఉండే ఈ మార్గం ఉదంపూర్-శ్రీనగర్-బారాముల్లా ప్రాంతాలకు లాభం చేకూర్చనుంది.అత్యాధునిక సదుపాయాలతో కూడిన వందే భారత్ రైలు హిమాలయ ప్రాంతంలో ప్రయాణించబోతుండటం అరుదైన ఘట్టం. ఈ రైలు కాట్రా-శ్రీనగర్ దూరాన్ని కేవలం మూడు గంటల్లోనే చేరుకుంటుంది. ఉధంపూర్-శ్రీనగర్ బారాముల్లా రైలు లింక్ (ప్రాజెక్ట్)లోని కాట్రా సంగల్డాన్ సెక్షన్‌లో ఇది చివరి దశ అవుతుంది. దీని తర్వాత, కన్యాకుమారి నుండి కాశ్మీర్‌కు రైలు కనెక్టివిటీ పూర్తవుతుంది. కాట్రా నుండి శ్రీనగర్‌కు రోడ్డు మార్గంలో దాదాపు ఆరు నుండి ఏడు గంటలు పడుతుంది. ఈ ప్రాజెక్ట్ కాట్రా నుండి సంగల్డాన్ వరకు 272 కి.మీ. పొడవు ఉంటుంది. ఈ రైలు భారతదేశంలోని మొట్టమొదటి కేబుల్-స్టేడ్ రైల్వే వంతెన అంజి ఖాద్ వంతెన. ప్రపంచంలోనే ఎత్తైన రైల్వే వంతెన చీనాబ్ వంతెన గుండా వెళుతుంది. ఈ వంతెన ఢిల్లీ నుండి కాశ్మీర్‌కు కాట్రా ద్వారా రైల్వే మార్గాన్ని కలుపుతుంది. ఇప్పటివరకు, శ్రీనగర్, సంగల్డాన్ రైల్వే స్టేషన్ల మధ్య రైళ్లు నడుస్తున్నాయి. ఇప్పుడు, సంగల్డాన్, కాట్రా మధ్య సెక్షన్ పూర్తయిన తర్వాత ఈ ప్రాంతాల మధ్య రైళ్లు నడుస్తాయి. ఈ సెక్షన్‌పై గత కొన్ని వారాలుగా ట్రయల్స్ జరుగుతున్నాయి.



## భారత్‌లో పెరుగుతున్న ఐఫోన్స్ ఉత్పత్తి..

**- ఐదు ఐ ఫోన్స్‌లో ఒకటి మనదే..!**

భారత ప్రభుత్వం దేశంలో ఉత్పత్తి రంగాన్ని విస్తరించడానికి ప్రయత్నాలు చేస్తుంది. ఈ నేపథ్యంలో ఆపిల్ కంపెనీ కూడా భారత్‌లో గతంలో ఐఫోన్ల ఉత్పత్తిని ప్రారంభించింది. అలాగే పెద్ద మొత్తంలో ఐఫోన్లను తయారు చేస్తుండడంతో ప్రపంచవ్యాప్తంగా మన దేశం నుంచి ఎగుమతులు కూడా పెరిగాయి. ఇటీవల వెల్లడైన ఓ నివేదిక ప్రకారం మార్చి 2025తో ముగిసిన ఆర్థిక సంవత్సరంలో ఆపిల్ భారతదేశంలో తన ఐఫోన్ ఉత్పత్తిని 22 బిలియన్ల డాలర్లకు పెంచింది. ఇది గత సంవత్సరం కంటే 60 శాతం ఎక్కువ. కుపెర్టినో దిగ్గజం ఇప్పుడు భారతదేశంలో ఐదు ఐఫోన్లను తయారు చేస్తోంది. ముఖ్యంగా చైనాలో తయారు చేయడం కంటే ఐఫోన్ల ఉత్పత్తికి భారత్ బెస్ట్ అని భావిస్తుంది. ఇటీవల కాలంలో సుమారు 17.4 బిలియన్ల డాలర్ల విలువైన ఐఫోన్లు దేశం నుంచి ఎగుమతి చేశారు. ముఖ్యంగా కోవిడ్ లాక్‌డౌన్ల కారణంగా చైనాలో ఏర్పడిన అంతరాయాల నేపథ్యంలో ఇతర దేశాల్లో ఐఫోన్ల ఉత్పత్తికి ఆపిల్ సిద్ధపడింది. ఈ నేపథ్యంలో భారత్ ఏ బెస్ట్ అని భావించి ఇక్కడ ఉత్పత్తిని పెంచుతుంది. దక్షిణ భారతదేశంలోని ఫాక్స్కాన్ టెక్నాలజీ గ్రూప్‌నకు సంబంధించిన ఫ్యాక్టరీ ఇప్పుడు భారతీయ ఐఫోన్ అసెంబ్లీలో ఎక్కువ భాగాన్ని నిర్వహిస్తుంది. ఫిబ్రవరిలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ "పరస్పర" సుంకాలను విధించే ప్రణాళికలను ప్రకటించిన తర్వాత అమెరికాకు భారతదేశంలో తయారు చేసిన ఐఫోన్ల ఎగుమతులు వేగవంతమయ్యాయని పలు నివేదికలు వెల్లడిస్తున్నాయి. అయితే ట్రంప్ ప్రభుత్వం ఇటీవల స్మార్ట్ ఫోన్స్‌తో పాటు ఎలక్ట్రానిక్ వస్తువులను ఈ సుంకాల నుండి మినహాయించింది. ఈ చర్యలు ఆపిల్‌కు తాత్కాలిక ఉపశమనం కలిగించింది. అయితేఈ మినహాయింపు శాశ్వతం కాదు. అలాగే చైనీస్ వస్తువులపై ప్రత్యేక 20 శాతం సుంకం అమలులో ఉంది. అందువల్ల ఆపిల్ సంస్థ ఇతర దేశాల్లో ఐఫోన్ల ఉత్పత్తిని పెంచింది. అయితే ఆపిల్ ఉత్పత్తి సామర్థ్యంలో కేవలం 10 శాతం మాత్రమే చైనా నుంచి మార్చడానికి ఎనిమిది సంవత్సరాలు పట్టవచ్చు. భారతదేశం ఇప్పుడు ఆపిల్‌కు పూర్తి ఐఫోన్ శ్రేణిని ఉత్పత్తి చేస్తుంది. వీటిలో ప్రీమియం టైటానియం ప్రో మోడల్స్ ఉన్నాయి. భారతదేశాన్ని తయారీ కేంద్రంగా మార్చాలనే ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ దార్శనికతకు సంబంధించిన రాష్ట్ర సబ్సిడీలు తయారీ విస్తరణకు మద్దతు ఇచ్చాయి. మోడీ 2.7 బిలియన్ల డాలర్ల కొత్త ఆర్థిక ప్రోత్సాహకాలతో ఎలక్ట్రానిక్స్ భాగాల తయారీని మరింత పెంచుతు న్నారు. ఆపిల్ ప్రస్తుతం భారతదేశ స్మార్ట్‌ఫోన్ మార్కెట్లో దాదాపు 8 శాతం మార్కెట్ వాటాను కలిగి ఉంది. 2024 ఆర్థిక సంవత్సరంలో అమ్మకాలు దాదాపు 8 బిలియన్ల డాలర్లకు చేరుకున్నాయి.

## అగ్నివీర్ ఆర్మీ రిక్రూట్మెంట్ ఆన్ లైన్ దరఖాస్తు నమోదుకు ఏప్రిల్ 25 వరకు గడువు పొడిగింపు

**-జిల్లా ఉపాధి అధికారి తిరుపతి రావు**

**పెద్దపల్లి,ఏప్రిల్ 15 (నినాదం న్యూస్):**
అగ్నివీర్ ఆర్మీ రిక్రూట్మెంట్ ఆన్ లైన్ దరఖాస్తు నమో దుకు ఏప్రిల్ 25 వరకు గడువు పొడిగించడం జరి గిందని, జిల్లా ఉపాధి అధి, కారి తిరుపతి రావు మంగళ వారం ఒక ప్రకటనలో తెలిపారు.భారత ఆర్మీ రిక్రూట్మెంట్ 2025-26 సంవత్సరానికి అగ్నిపథ్ పథకం కింద అగ్ని వీర్ ఆన్ లైన్ రిజిస్ట్రేషన్ గడువును అధికారికంగా ఏప్రిల్ 25 వరకు పొడిగించడం జరిగిందని,ఆశా వాహ అభ్యర్థులు దేశ సేవ చేయడానికి అవకాశం కల్పించాలని ఉద్దేశంతో,ఈ గడువు పొడగించారని తెలిపారు.ఆసక్తి గల అభ్యర్థులు ఏప్రిల్ 25 లోగా డబ్ల్యూ,డబ్ల్యూ,డబ్ల్యూ, జాయిన్ ఇండియన్ ఆర్మీ. నైస్.ఇన్ వెబ్ సైట్ ద్వారా ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని,ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని జిల్లా ఉపాధి అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## అభివృద్ధి పనులు పూర్తి చేయడంలో మంత్రి విఫలం

**-16నెలలుగా తెలంగాణ చౌక్ రోడ్డు పూర్తి చేయలే**
**-మంత్రి హెూదాలో పైసా పని చేయని ఎమ్మెల్యే**
**-మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్**



**మంథని ఏప్రిల్ 15 (నినాదం న్యూస్):**
కాంగ్రెస్ పార్టీ ప్రభు త్వం అధికా రంలోకి వచ్చిన 16నెలల కా లంలో అభివృద్ధి పను లు పూర్తి చేయ డంలో మంత్రి పూర్తిగా విఫ లం అయ్యారని మం థని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ఎద్దేవా చేశారు. రామగిరి మండలం సెంటనరీకాలనీ తెలంగాణ చౌక్ లో అసంపూర్తిగా ఉన్న కల్వర్టు నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వంలో పెద్దపల్లి కాటారం వరకు డీఎంఎఫ్టీ ద్వారా రూ. 300కోట్ల నిధులు మంజూరీ చేయించి రోడ్డు పనులు ప్రారంభించామని తెలిపారు. 70 నుంచి 80శాతం రోడ్ల పనులు పూర్తి కాగా టెన్‌మీటర్స్అని కొంత ఏరియా, గ్రామాల్లో సెంటర్ లైటింగ్, డివైడర్లు, డ్రైనేజీల పనులు తీసుకురావడంతో 20శాతం పనులు మిగిలిపోయాయని అన్నారు. అయితే తెలంగాణ చౌక్ వద్ద చేపట్టిన కల్వర్టు వద్ద రోడ్డు పనులు ఇంకా కొనసాగుతూనే ఉన్నాయని, మంథని ఎమ్మెల్యే ఈ రహదారి గుండానే రాకపోకలు సాగిస్తున్నా పూర్తి చేయడం లేదన్నారు. కాంట్రాక్టర్, సంబంధిత శాఖ ఈఈలతో మాట్లాడితే బిల్లులు రాక పనులు చేయలేకపోతున్నామని చెబుతున్నారని, కనీసం బిల్లులు ఇప్పించి పనులు పూర్తి చేయించకపోవడం సిగ్గు చేటు అన్నారు. 16మాసాల క్రితం శిలాఫలకం వేసిన పనులు పూర్తి చేయకుండా మళ్లీ మంత్రి శిలాఫలకాలు వేస్తున్నాడని, కమాన్‌పూర్ మండలంలో ఎమ్మార్వో ఆఫీస్ నిర్మాణానికి శంఖుస్థాపన చేశారని ఆయన విమర్శించారు. ప్రజలు ఓట్లు వేస్తనే మంత్రి పదవి వచ్చిందనే విషయాన్ని మంథని ఎమ్మెల్యే గుర్తించాలన్నారు. 16నెలలుగా రోడ్డు పూర్తి చేయనందుకు మంథని ఎమ్మెల్యే సిగ్గుపడాలన్నారు.మంత్రి పదవి వచ్చిన తర్వాత 16సార్లు విదేశాలకు వెళ్లిన మంథని ఎమ్మెల్యే రాష్ట్రాన్ని ఇతర దేశాల్లాగే తీర్చిదిద్దుతానని మాట్లాడుతున్నాడని, ముందు మంథని నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయాలని ఆయన అన్నారు. బుల్లెట్ ప్రూఫ్, నల్ల అద్దాల కార్లతో తిరుగడమంటే ప్రజలను, సమస్యలను చూడకుండా వెళ్లడం కాదనే విషయాన్ని గుర్తించాలన్నారు. నియోజకవర్గంలో అభివృద్ధ జరుగకపోగా ఒక్క పైసా ప్రజలకు ఉపయోగపడే పని చేయలేదని, 16మాసాల్లో 16మందికి ఉద్యోగ కల్పించకపోగా ఒక్క ఇండస్ట్రీ కూడా స్థాపించే ఆలోచన చేయాలన్నారు. ప్రజల ఓట్లేసి గెలిపిస్తే ఆ ప్రజల కోసం అనునిత్యం పనిచేయాలే కానీ వారిని ఇబ్బందులకు గురి చేయవద్దన్నారు. 16నెలల కాలంలో ఈ రోడ్డు పనులను పూర్తి చేయలేదని, ఓడేడ్ బ్రిడ్జి గురించి పట్టించుకోవడం లేదని అన్నారు. దేశాలు తిరుగుడు మానుకుని ప్రజల సమస్యల గురించి ఆలోచన చేయాలని హితవు పలికారు. ఎంతో చైతన్యం ఉన్న రామగిరి మండలం నుంచి నియోజకవర్గంలో మార్పు మొదలు కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఇప్పటికైనా మంథని ఎమ్మెల్యే కళ్లు తెరిచి 40ఏండ్లుగా ఓట్లేసి అధికారం, పదవులు ఇస్తున్న మంథని ప్రజల గురించి ఆలోచన చేయాలని, అభివృద్ధి పనులు పూర్తి చేయాలని ఆయన డిమాండ్ చేశారు.ఆయన వెంట బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వేసవి కాలంలో తాగుటికి ఇబ్బందులు రాకుండా చర్యలు

**-జిల్లా కలెక్టర్ కోయ శ్రీ.హర్ష**
**-త్రాగునీటి సరఫరా పై సంబంధిత అధికారులతో రివ్యూ**




**పెద్దపల్లి, ఏప్రిల్ 15 (నినాదం న్యూస్):**
వేసవి కాలంలో త్రాగు నీటికి ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష వేసవి కాలంలో త్రాగు నీటి సరఫరా పై అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ తో కలిసి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,వేసవి కాలంలో ఎక్కడ త్రాగు నీటి సరఫరా కొరత రాకుండా జాగ్రత్తలు వహించాలని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు ఎక్కడ త్రాగు నీటి కోసం ఇబ్బందులు పడవద్దని కలెక్టర్ తెలిపారు.జిల్లా వ్యాప్తంగా ప్రతి ఇంటికి త్రాగునీటి సరఫరా తప్పనిసరిగా ఉండాలని, అవసరమైన చోట తాత్కాలిక ప్రత్యామ్నాయ పనులు చేపట్టుటకు ప్రతిపాదనలు సమర్పిస్తే నిధులు మంజూరు చేయడం జరుగుతుందని అన్నారు.ఈ సమావేశంలో ఈఈ మిషన్ భగీరథ గ్రిడ్ పూర్ణ చందర్ రావు,ఇంట్రా ఈఈ గంగాధర శ్రీనివాస్,మున్సిపల్ కమిషనర్లు, సంబంధిత ప్రతినిధులు,పాల్గొన్నారు.

## గుండెపోటుతో డీజీఎం మృతి

**మంచిర్యాల ప్రతినిధి, ఏప్రిల్ 15(నినాదం న్యూస్):**
గుండె పోటుతో శ్రీరాంపూర్ ఏరియాలో డీజీఎం విధులు నిర్వహిస్తున్న చిరంజీవులు(57) మృతి చెందాడు. సోమవారం అంబే ద్కర్ జయంతి రోజున జిఎం కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొని తోటి ఉద్యోగులతో ఆనందంగా గడి పాడు. సాయంత్రం ఓ పాత్రికేయునితో సంతోషంగా ముచ్చటించాడు. కుటుంబ సభ్యులు ఆనందంగా గడిపాడు. రాత్రి అకస్మాత్తుగా చాతిలో నొప్పి రావడంతో కుటుంబ సభ్యులు రామకృష్ణాపూర్ ఏరియా ఆసుపత్రికి తరలించారు. గుండెపోటుతో మృతి చెందాడు. శ్రీరాంపూర్ జిఎం శ్రీనివాస్ మృతదేహానికి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. మృతి పట్ల కార్మికులు, ఉద్యోగులు సంతాపం వ్యక్తం చేశారు. అంత్యక్రియలు స్వగ్రామం శ్రీకాకుళంలో జరిగింది.

# నిబంధనల ప్రకారం లబ్ధిదారుల ఎంపికకు కట్టుదిట్టమైన కార్యాచరణ

- కలెక్టర్ కోయ శ్రీ.హర్ష
- కమిటీల నుంచి లబ్ధిదారుల జాబితా సేకరించాలి
- ఏప్రిల్ 22 నుంచి ఏప్రిల్ 30 వరకు ఇందిరమ్మ కమిటీ
- ఆమోదించిన దరఖాస్తుల తుది పరిశీలన
- ఇందిరమ్మ ఇండ్ల పథకం పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించిన కలెక్టర్



**పెద్దపల్లి, ఏప్రిల్ 15 (నినాదం న్యూస్):**
ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద నిబంధనల ప్రకారం లబ్ధిదారుల ఎంపికకు కట్టుదిట్టమైన కార్యాచరణ అమలు చేయాలని,జిల్లా కలెక్టర్ కోయ శ్రీ.హర్ష అన్నారు.మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ.హర్ష ఇందిరమ్మ ఇండ్ల పథకం పై అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ.తో కలిసి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికలు ఎటువంటి పొరపాట్లు ఉండటానికి వీలు లేదని, మనకు వచ్చిన దరఖాస్తులలో అత్యంత నిరుపేదలకు మాత్రమే మొదటి విడతలో ఇండ్లు మంజూరు చేయాలని కలెక్టర్ సూచించారు.సీ.ఎం.రేవంత్ రెడ్డి నిర్వహించిన కలెక్టర్ల సమావేశంలో ఇందిరమ్మ ఇండ్ల పథకం అమలు పై ప్రత్యేక ప్రాధాన్యత కేటాయించా రని తెలిపారు.ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో ప్రభుత్వం మంజూరు చేసిన 3,500 ఇండ్లలో పైలెట్ ప్రాజెక్టు కింద మండలాలు ఎంపిక చేసిన గ్రామాలలో కొన్ని ఇండ్లు మంజూరు చేశామని,మిగిలిన ఇండ్లను గ్రామాలు,మున్సిపల్ వార్డుల వారీగా మంజూరు చేసేందుకు అలాట్మెంట్ తయారు చేయాలని అన్నారు.ప్రతి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల మంజూరు అర్హత ఉండి ఇంటి స్థలం ఉన్న దరఖాస్తుల సంఖ్య ప్రాతిపదికగా సదరు గ్రామాలకు, వార్డులకు ఇండ్ల కేటాయింపు పూర్తి చేయాలని అన్నారు.అనంతరం గ్రామాలు, వార్డులలో ఇందిరమ్మ కమిటీలతో సమావేశం నిర్వహించి,అర్హుల జాబితాలో నుంచి మొదటి విడత మంజూరు చేసేందుకు గ్రామానికి అలాట్మెంట్ చేసిన ఇండ్ల సంఖ్యకు 25 శాతం బఫర్ తో లబ్ధిదారుల ఎంపిక చేయాలని కలెక్టర్ సూచించారు.ఏప్రిల్ 21 లోపు ఇందిరమ్మ కమిటీల నుంచి 25 శాతం బఫర్ తో ప్రతి గ్రామానికి,వార్డుకు అలాట్ చేసిన ఇందిరమ్మ ఇండ్లకు లబ్ధిదారుల జాబితా వివరాలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.గ్రామాలలో ఎక్కడైనా ఇందిరమ్మ కమిటీల నుంచి సమాచారం రాకపోతే సంబంధిత ఎమ్మెల్యేతో సమన్వయం చేసుకోవాలని కలెక్టర్ ఎం.పీ.డీ.ఓ. లకు సూచించారు. ఇందిరమ్మ కమిటీ ఆమోదించిన ప్రతి 200 ఇండ్ల లబ్ధిదారులకు ప్రత్యేక అధికారి, ఎంపీడీవో,పంచాయతీ కార్యదర్శి బృందంగా ఏర్పడి ఏప్రిల్ 22 నుంచి ఏప్రిల్ 30 వరకు మరో సారి ఫీల్డ్ వెరిఫికేషన్ చేయాలని,ఎవరైనా అనర్హులు ఉంటే జాబితా నుంచి తొలగించాలని అన్నారు.

మే 1,2025 న ప్రతి గ్రామంలో అర్హుల జాబితా అతికిస్తామని,జిల్లా ఇంఛార్జి మంత్రి వర్యుల తుది ఆమోదంతో మే ఐదు లోపు ఇందిరమ్మ ఇండ్లు మంజూరి పత్రాలు పంపిణీ మండల కేంద్రాలకు అందించడం జరుగుతుందని అన్నారు.మండలాల వారిగా స్థానిక ప్రజాప్రతినిధుల సమయం తీసుకుని ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలు పంపిణీకి ఏర్పాటు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఇందిరమ్మ కమిటీ లో నుంచి జాబితా తెచ్చుకునే అంశంలో అధికారులు, ఆర్.డి.ఓ ప్రత్యేకంగా పర్యవేక్షించాలని అన్నారు. ఈ సమావేశంలో రెవెన్యూ డివిజన్ అధికారులు బి.గంగయ్య,సురేష్,జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎం. కాళిందిని,జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య, జడ్పీ సీఈఓ నరేందర్, ఎం.పి.డి.ఓ,లు, సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

**భూ భారతి చట్టం పై**

# ప్రజలలో విస్తృత ప్రచారం కల్పించాలి

**-కలెక్టర్ కోయ శ్రీ.హర్ష**



**పెద్దపల్లి, ఏప్రిల్ 15 (నినాదం):**
తెలంగాణ ప్రజలకు ఉన్న భూ సమస్యల పరిష్కారం కోసం ప్రజా ప్రభుత్వం నూతనంగా తీసుకుని, వచ్చిన భూ భారతి ఆర్వోఆర్ చట్టం పై విస్తృతంగా ప్రచారం కల్పించాలని జిల్లా కలెక్టర్ అన్నారు.మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ వందిరంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ.హర్ష భూ భారతి చట్టం అమలు పై అదనపు కలెక్టర్ డి.వేణు తో కలిసి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ. హర్ష మాట్లాడుతూ, సిఎం ప్రజావాణి దరఖాస్తులను ఇంకా నుంచి ప్రతి వారం స్క్రూటినీ చేయడం జరుగుతుందని,వాటి సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.భూ భారతి చట్టం పై తహసిల్దారులు రెవెన్యూ అధికారులు సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని అన్నారు. భూ భారతి చట్టం యొక్క గెజిట్, రూల్స్ ను రెవెన్యూ శాఖ లో ప్రతి అధికారి తెలుసుకోవాలని అన్నారు. భూ భారతి చట్టంలో రెండంచెల అప్పీల్ వ్యవస్థ ఉందని అన్నారు. భూ పరిధి చట్టం ప్రకారం ఇకపై రిజిస్ట్రేషన్,మ్యూటేషన్ చేసే సమయంలో సర్వే మ్యాప్ తప్పనిసరి అవుతుందని అన్నారు.ఏప్రిల్ 17 నుంచి ఏప్రిల్ 30 వరకు నూతన భూ భారతి ఆర్వోఆర్ చట్టం పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని,దీనికి సంబంధించిన షెడ్యూలు, వెన్యూలను తయారు చేసుకోవాలని అన్నారు.ప్రతి రోజు కనీసం 2 అవగాహన కార్యక్రమాలు జరగాలని,ప్రతి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో ఈ అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు.స్థానిక ప్రజా ప్రతినిధులు, రైతులు,ఇతర ప్రజలు ఈ సమావేశాలకు హాజరయ్యేలా చూడాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు.భూ భారతి చట్టం ముందస్తుగా రాష్ట్రంలోని నాలుగు మండలాల్లో పైలెట్ ప్రాజెక్టు కింద ప్రారంభించి, అక్కడ ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించి వాటిని పరిష్కరించి జూన్ నెలలో పట్టాలు పంపిణీ చేసి రాష్ట్రవ్యాప్తంగా అమలుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు.మన పెద్దపల్లి జిల్లాలో భూ భారతి చట్టం అమలుకు అధికారులు సన్నద్ధం కావాలని,ప్రజల భూ సమస్యల పరిష్కారానికి పటిష్ట కార్యాచరణ రూపొందించాలని అన్నారు. ప్రస్తుతం మన వద్ద పెండింగ్ ఉన్న ధరణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని అన్నారు.ప్రభుత్వ భూముల ఫెన్సింగ్, మార్కింగ్ ప్రక్రియను తహసిల్దార్ లు పూర్తి చేయాలని అన్నారు.ఈ సమావేశంలో రెవెన్యూ డివిజన్ అధికారులు బి.గంగయ్య, సురేష్, తహసిల్దార్ లు,సంబంధిత ప్రతినిధులు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాదాల నివారణ, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన



**మంథని టౌన్ ఏప్రిల్ 15 (నినాదం న్యూస్)** అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా మంగళవారం మంథని పట్టణంలోని ఆర్టీసీ బస్సు డిపోలో ఆర్టీసీ సిబ్బందికి మంథని అగ్నిమాపకాధికారి శివశంకర వరప్రసాద్ అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు అగ్ని ప్రమాదాల నివారణకు తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు.అలాగే బస్సులో ప్రయాణిస్తున్న ప్రయాణికులకు ఏదైనా ప్రమాదం సంభవిస్తే సి పి ఆర్ ఎలా చేయాలో డ్రైవర్ల కు, కండక్టర్లకు అవగాహన కల్పించారు. ఇందులో భాగంగా బస్టాండ్ లో ప్రయాణికులకు అగ్నిమాపక నివారణ కరపత్రాలను పంచుతూ అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు తీసు కోవాల్సిన జాగ్రత్తలు, నివారణ చర్యలపై తగు సూచనలు ఇచ్చారు.మంటలు ఎగిసి పడుతున్న సమయంలో వాటిని ఎలా అదుపు చేయాలి ప్రమాదాల బారిన పడకుండా తమను తాను ఎలా రక్షించుకోవాలి అనే అంశాలపై పలు సూచనలు చేశారు.ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రమాదాలు జరిగిన వెంటనే అగ్నిమాపక కార్యాలయానికి సమాచారం ఇవ్వాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమం లో లీడింగ్ ఫైర్ మన్ మేడ దేవేందర్, ఫైర్ మన్ నరేందర్, రఘు, డ్రైవర్ రమేష్, నాగరాజు పాల్గొన్నారు.

**బిజెపి ఎమ్మెల్సీల గెలుపు**

# భవిష్యత్తు పరిణామాలకు గేమ్ చేంజర్

**-బిజెపి ఎమ్మెల్సీలు అంజిరెడ్డి, మల్క కొమురయ్య**
**సుల్తానాబాద్‌లో బిజెపి ఆత్మీయ సన్మాన కార్యక్రమం**



**సుల్తానాబాద్, ఏప్రిల్ 15 (నినాదం న్యూస్):**
బిజెపి ఎమ్మెల్సీల గెలుపు భవిష్యత్తుపరిమాణాల కు గేమ్చేంజర్ అవుతుంది అని ఉమ్మడి కరీంనగ ర్ జిల్లా పట్టభద్రుల, టీచర్స్ ఎమ్మెల్సీలు చిన్నమై ల్ అంజి రెడ్డి,మల్క కొమురయ్యలు బిజెపి కార్య కర్తలకు పిలుపు నిచ్చారు.మంగళవారం సుల్తా నాబాద్ మండల కేంద్రంలోనియశోద నరహరి ఫం క్షన్ హాల్ లో ఇటీవల భారతీయ జనతా పార్టీ ఉ మ్మడి కరీంనగర్ జిల్లా పట్టబద్రుల,టీచర్స్ ఎమ్మె ల్సీగా గెలుపొందిన చిన్నమైల్ అంజిరెడ్డి, మల్క కొమురయ్యలకు ఆత్మీయ సన్మాన కార్యక్రమం జి ల్లా బిజెపి పార్టీ ఆధ్వర్యం లో నిర్వహించారు. ఈ కార్యక్రమం పెద్దపల్లి బిజెపి జిల్లా అధ్యక్షులు కర్రే సంజీవ రెడ్డి అధ్యక్షతన జరిగింది.ఈ కార్యక్రమం లో ఎమ్మెల్సీల ను బిజెపి శ్రేణులు గజమాల వేసి, శాలువాతో ఘనంగాసన్మానించారు.ఈ సందర్భం గా ఎమ్మె ల్సీలు మాట్లాడుతూ, ఎమ్మెల్సీ ఎన్నిక ల్లో కష్టపడ్డ పార్టీ నాయకులు, ప్రతి కార్యకర్తకు హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ గె లుపు భవిష్యత్ పరిణామాలకు గేమ్ చేంజర్ అ వుతుందని అన్నా రు. రానున్న స్థానిక సంస్థల ఎ న్నికల్లోనూ ప్రతి కార్యకర్త హిందూభావజాలంతో ముందుకు పోవాలని, బీజేపీ పార్టీ విజయానికి కృషి చేయాలని కోరారు. తెలంగాణ రాష్ట్రంలో పాలకుడు మారాడు కాని, పాలన తీరు అలాగే ఉందని, ధరణి పేరు తో గతంలో జరిగిన భూఅక్ర మాలకు బాదితుల పక్షాన నిలిచిన కాంగ్రెస్ కు ప్ర జలు అధికారాన్ని అంటగట్టారని అన్నారు. ఇప్పు డు భూభారతి పేరుతో అదే దారిలో కాంగ్రెస్ కొన సాగుతుం దని,భూసమస్యల పరిష్కారంపై ప్రభు త్వానికి స్పష్టమైన లక్ష్య దిశ లేదని ఆందోళన వ్య క్తం చేశారు.మంత్రి పదవుల కోసం కాంగ్రెస్ ఎమ్మె ల్యేలు బజారున పడుతున్న తీరును ప్రజలు గమ నిస్తున్నారని,తాగునీటి సమస్యలు, ధాన్యం కొను గోలు కేంద్రాల్లో రైతుల అవస్థ లు, అకాల వర్షాల వల్ల పంట నష్టాల సమస్యలు పట్టింపు లేదు గాని, కాంగ్రెస్ నాయ కులు పదవుల కోసం పోటీ పడు తుండటం దుర దృష్టకరమని అన్నారు.ఈ కార్య క్రమంలో బిజెపి మాజీ ఎమ్మెల్యేలు గుజ్జుల రామ కృష్ణా రెడ్డి, కాశీపేట లింగయ్య, గోమాసా శ్రీనివాస్, మాజి జిల్లా అధ్యక్షులు అర్జున్ రావు, కందుల సం ధ్యారాణి, గొట్టేముక్కుల సురేష్ రెడ్డి,గుర్రాల మల్లే శం, జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి అశోక్ రావు, చౌదరి మహేందర్ యాదవ్, మిట్టపల్లి ప్రవీణ్ కు మార్, మండల, పట్టణ అధ్యక్షులు శ్రీనివాస్, కూ కట్ల నాగరాజు,ఎస్ వై సి వనజ,వేగోళం శ్రీనివాస్ గౌడ్,తదితర నాయకులు, కార్యకర్తలు అధిక సం ఖ్యలో పాల్గొన్నారు.


## ఏప్రిల్ 29 లోపు టెక్నికల్ టీచర్స్ సర్టిఫికెట్ ట్రైనింగ్ కోర్సు కోసం దరఖాస్తు చేసుకోవాలి

**-జిల్లా విద్యా శాఖ అధికారి డి.మాధవి**

**పెద్దపల్లి, ఏప్రిల్ 15(నినాదం):**
ఏప్రిల్ 29 లోపు టెక్నికల్ టీచర్స్ సర్టిఫికెట్ ట్రైనింగ్ కోర్సు కోసం దరఖాస్తు చేసుకోవాలని జిల్లా విద్యా శాఖ అధికారి డి.మాధవి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.మే 1వ తేదీ నుంచి టెక్నికల్ టీచర్ సర్టిఫికెట్ 42 రోజుల సమ్మర్ ట్రైనింగ్ కోర్స్ శిక్షణ పొందేందుకు ఏప్రిల్ 17 నాటికి 18 నుంచి 45 సంవత్సరాల వయసు గల అభ్యర్థులు,సెకండరీ స్కూల్ సర్టిఫికెట్,లోయర్ గ్రేట్ టెక్నికల్ సర్టిఫికెట్ కోర్స్ ఉత్తీర్ణత సాధించిన వారు అర్హులని తెలిపారు.ఆసక్తి అర్హులైన అభ్యర్థులు డబ్ల్యూ, డబ్ల్యూ,డబ్ల్యూ. బిఎస్సి.తెలంగాణ. గౌట్.ఇన్ వెబ్ సైట్ నుంచి దరఖాస్తులను,అడ్మిషన్ కార్డును డౌన్ లోడ్ చేసుకోవాలని, ఏప్రిల్ 29లోగా ఆయా దరఖాస్తులను ఉమ్మడి జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయం కరీంనగర్ నందు అందజేయాలని జిల్లా విద్యాశాఖ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## దశాబ్దాల కల.. నెరవేరిన వేళ

**-రైల్వే ఓవర్ బ్రిడ్జి ప్రారంభం**



**చెన్నూరు, ఏప్రిల్ 15(నినాదం న్యూస్):**
చెన్నూర్ నియోజకవర్గంలోని క్యాతనపల్లి మున్సిపాలిటీ ప్రజల దశాబ్దాల కళ నేడు నెరవేరింది..క్యాతనపల్లి రైల్వే ఫ్లై ఓవర్ బ్రిడ్జి ప్రారంభమైన వేల పుర ప్రజానీకం మురిసింది. కలెక్టర్ కుమార్ దీపక్, పెద్దపల్లి పార్లమెంట్ సభ్యుడు గడ్డం వంశి కృష్ణ, చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి ముఖ్య అతిథులుగా హాజరై బ్రిడ్జిని ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఎంపీ వంశి కృష్ణ మాట్లాడారు. ఎన్నికల సమయంలో ప్రచారంలో భాగంగా ఈ ప్రాంతానికి వచ్చినప్పుడు బ్రిడ్జి సమస్య ప్రధాన అంశంగా ఉండేదని, ఎమ్మెల్యే గా వివేక్ గెలిచిన సంవత్సర కాలంలో బ్రిడ్జి పనులు పూర్తి చేస్తామని ఇచ్చిన మాటప్రకారం ప్రజల కోరిక నెరవేర్చామని తెలిపారు. కరోనా సమయంలో నిలిచిన అజ్ని ప్యాసింజర్ రైలును పునరుద్ధరించడం జరిగిందని పేర్కొన్నారు. సింగరేణిలో కాక వెంకటస్వామి మొదలు పెట్టిన పెన్షన్ స్కీంను నేడు పది వెలకు పెంచాలని సంబంధిత మంత్రికి వినతి పత్రం ఇవ్వడం జరిగిందని, త్వరలోనే పెన్షన్ పెరిగేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. అలాగే అ్న రైలును రవీంద్రకఖని రైల్వే స్టేషన్ లో నిలుపుదల చేస్తామని పేర్కొన్నారు. అనంతరం చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వేంకస్వామి మాట్లాడుతూ ఎన్నికల్లో గెలిచిన మూడు నెలల్లోనే బ్రిడ్జిని ప్రారంభించాలని దృఢంగా ఉన్నప్పట్టికీ గుత్తేదారుడుకి రావల్సిన నిధులు, భూ నిర్వాసితులకు అందాల్సిన నష్ట పరిహారం పూర్తి స్థాయిలో రాకపోవడంతో కొంత ఆలస్యమైందని, వెంటనే వారికి రావల్సిన నిధులు మంజూరు చేయించి పనులను వేగవంతం చేయడం, బ్రిడ్జిని ప్రారంభించడం ఆనందంగా ఉందన్నారు.ఈ మున్సిపాలిటీలో రోడ్లు, డ్రెయినేజీలు, మంచినీటి సౌకర్యార్థం కొరకు స్పెషల్ డెవలప్మెంట్ నిధులు మంజూరు చేపించి అభివృద్ధి పనులకు శ్రీకారం చుడతామని తెలిపారు. అలాగే విద్యా, వైద్య రంగానికి పెద్ద పీట వేస్తామని హామీ ఇచ్చారు. నియోజకవర్గంలో రెండు వందల కోట్ల రూపాయలతో నూతన ఓరవడితో విద్యాలయాన్ని నిర్మిస్తామని తెలియజేశారు. అలాగే సన్నబియ్యం, రెండు వందల యూనిట్ల ఉచిత విద్యుత్, ఐదు వందల రూపాయలకే వంట గ్యాస్ ఇవ్వడంతో పాటు, రాజీవ్ యువ వికాసం ద్వారా నిరుద్యోగ యువకులకు నాల్గు లక్షల రూపాయల రుణాలను త్వరలోనే మంజూరు చేస్తానని, ప్రతి నిరుద్యోగి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పట్టణ అధ్యక్షుడు పల్లె రాజు, టిపీసీసీ ప్రధాన కార్యదర్శి రఘునాథ్ రెడ్డి, అధికార ప్రతినిధి శ్రీనివాస్, మాజీ చైర్మన్ జంగం కళ, వైస్ చైర్మన్ సాగర్ రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.







# క్యాతనపల్లి బ్రిడ్జి స్టార్ట్..
# పబ్లిక్ ఖుష్..

- **నలభయ్యేళ్ళ కష్టాలకు చెక్**

**(క్యాతనపల్లి - నినాదం న్యూస్) :** ఇక్కడ బ్రిడ్జి అయితే బాగుండు అని కోరుకోనోళ్ళు లేరు. ఇక్కడ రైల్వే గేట్ పై బ్రిడ్జి కడితే ఎంతో సౌకర్యంగా ఉంటుందని ఆశించని వాళ్ళు లేరు.. అలాంటి సమయంలో అక్కడ బ్రిడ్జి సాంక్షన్ అయ్యింది. ఎంతో సంతోషపడి తొందరగా పనులు కావాలని సంబర పడ్డారు. కానీ ఇలా కోరుకుంటూ కోరుకుంటూ చూసిన ఎదురు చూపులకు పన్నెండేళ్ల కాలం పట్టింది. ఈ క్రమంలో ఆస్పత్రికి చేరే లోగా అంబులెన్స్ అక్కడ ఆగి చనిపోయిన వాళ్ళు కొందరు , వివిధ అనారోగ్యాల పాలై సరైన సమయానికి ఆసుపత్రికి పోలేక ప్రాణాలు కోల్పోయిన వాళ్లు కొందరు, గేటు దాటుతూ రైలు ఢీకొని చనిపోయిన వాళ్ళు కొందరు, పాఠశాలలకు వెళ్లడానికి అష్ట కష్టాలు పడ్డవాళ్ళు ఇంకొందరు, కూలి పనులకు పోవడానికి తండ్లాడిన వాళ్ళు ఇంకొందరు... ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో గాధలున్నాయి. బాలారిష్టాలు దాటి, ఎన్నో అవాంతరాలు దాటి చివరికి మంగళవారం ఈ ఆర్వోబి ప్రారంభమైంది. రామకృష్ణాపూర్ చుట్టుపక్కల ప్రాంతాలతో పాటు క్యాతనపల్లి మున్సిపాలిటీ ప్రజలందరికీ కూడా అత్యంత ఉపయోగపడే ఈ ఆర్ వో బి ని పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ, చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామిలు ప్రారంభించారు. దీంతో ఈ ప్రాంత ప్రజల సంతోషానికి హద్దులు లేకుండా పోయాయి. నల్లాల ఓదెలు హయాంలో ప్రారంభం కావలసిన బ్రిడ్జ్, బాల్క సుమన్ హయాంలోనైనా అవుతుందని ప్రజలంతా ఎదురు చూశారు. ఒక దశలో బాల్క సుమన్ మళ్లీ ఎన్నికలలో పోటీ చేసే సమయంలో గా ఖచ్చితంగా పూర్తి చేయాలని భావించారు. అందుకు కొంత బ్రిడ్జి కాంట్రాక్టర్ పై అక్కడి ఇబ్బందులపై గట్టిగానే వ్యవహరించారు. కానీ అప్పుడు కాలేదు. 2023లో ఎమ్మెల్యేగా గెలిచిన వివేక్ వెంకటస్వామి పెండింగ్ ఉన్న నిధులు తెప్పించి ఇప్పటికీ పూర్తి చేశారు.



**ఎంతో సంతోషంగా ఉంది**
**- వివేక్,వంశీ**

చెన్నూరు నియోజవర్గంలో అత్యంత కీలకమైన రామకృష్ణాపూర్ ప్రజలకు రవాణా సౌకర్యం విషయంలో ఎప్పుడు పూర్తి కావలసిన తమ హయాంలో పూర్తిచేసి ప్రారంభోత్సవం చేయడం సంతోషంగా ఉందని చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణలు అన్నారు. మంగళవారం ఆర్ఓబిని ప్రారంభించిన అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో వారు మాట్లాడారు. ఎన్నికల సమయంలో ప్రచారంలో భాగంగా ఈ ప్రాంతానికి వచ్చినప్పుడు బ్రిడ్జి సమస్య ప్రధాన అంశంగా ఉండేదని, ఎమ్మెల్యే గా గెలిచిన సంవత్సర కాలంలో బ్రిడ్జి పనులు పూర్తి చేస్తామని ఇచ్చిన మాటప్రకారం ప్రజల కోరిక నెరవేర్చామని తెలిపారు. కరోనా సమయంలో నిలిచిన అజ్నీ ప్యాసింజర్ రైలును పునరుద్ధరించడం జరిగిందని పేర్కొన్నారు. సింగరేణిలో కాక వెంకటస్వామి మొదలు పెట్టిన పెన్షన్ స్కీంను పది వేలకు పెంచాలని సంబంధిత మంత్రికి వినతి పత్రం ఇవ్వడం జరిగిందని, త్వరలోనే పెన్షన్ పెరిగేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. అలాగే అ్న రైలును రవీంద్రకఖని రైల్వే స్టేషన్ లో నిలుపుదల చేస్తామని పేర్కొన్నారు. ఎన్నికల్లో గెలిచిన మూడు నెలల్లోనే బ్రిడ్జిని ప్రారంభించాలని దృఢంగా ఉన్నప్పటికీ గుత్తేదారుడుకి రావల్సిన నిధులు, భూ నిర్వాసితులకు అందాల్సిన నష్ట పరిహారం పూర్తి స్థాయిలో రాకపోవడంతో కొంత ఆలస్యమైందని, వెంటనే వారికి రావల్సిన నిధులు మంజూరు చేయించి పనులను వేగవంతం చేయడం, బ్రిడ్జిని ప్రారంభించడం ఆనందంగా ఉందన్నారు. ఈ మున్సిపాలిటీలో రోడ్లు, డ్రెయినేజీలు, మంచినీటి సౌకర్యార్థం కొరకు స్పెషల్ డెవలప్మెంట్ నిధులు మంజూరు చేపించి అభివృద్ధి పనులకు శ్రీకారం చుడతామని తెలిపారు. అలాగే విద్యా, వైద్య రంగానికి పెద్ద పీట వేస్తామని హామీ ఇచ్చారు. నియోజకవర్గంలో రెండు వంద కోట్ల రూపాయలతో నూతన ఓరవడితో విద్యాలయాన్ని నిర్మిస్తామని తెలియజేశారు. అలాగే సన్నబియ్యం, రెండు వందల యూనిట్ల ఉచిత విద్యుత్, ఐదు వందల రూపాయలకే వంట గ్యాస్ ఇవ్వడంతో పాటు, రాజీవ్ యువ వికాసం ద్వారా నిరుద్యోగ యువకులకు నాల్గు లక్షల రూపాయల రుణాలను త్వరలోనే మంజూరు చేస్తానని, ప్రతి నిరుద్యోగి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ ప్రారంభోత్సవంలో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మున్సిపల్ కమిషనర్ రాజు, మాజీ మున్సిపల్ చైర్మన్ కళ, పట్టణ అధ్యక్షుడు పల్లె రాజు, టిపీసీసీ ప్రధాన కార్యదర్శి రఘునాథ్ రెడ్డి, అధికార ప్రతినిధి శ్రీనివాస్, వైస్ చైర్మన్ సాగర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ పార్వతి విజయ,నాయకులు గాండ్ల సమ్మయ్య, నీలం శ్రీనివాస్ గౌడ్, మాజీ కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.



## వేసవిలో నీటిఎద్దడి కలగకుండా
# సత్వర చర్యలు చేపట్టాలి

- **ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్**



**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 15 (నినాదం న్యూస్) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ జంట సర్కిళ్లు కుత్బుల్లాపూర్, గాజుల రామారం జలమండలి అధికారులతో సమావేశమై జంట సర్కిళ్ల పరిధిలోని వివిధ కాలనీలలో మంచినీటి సరఫరా, నీటి లభ్యత, భూగర్భ డ్రైనేజీ పనులు, నూతన పైప్ లైన్ల నిర్మాణము వంటి వాటిపై సమీక్షను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వేసవిలో జంట సర్కిల్ ల పరిధిలో నీటి సరఫరా, నీటి లభ్యత ను దృష్టిలో ఉంచుకొని నీటి సరఫరా లో ఎటువంటి అంతరాయం కలగకుండా వేసవిలో చర్యలు చేపట్టాలని, రానున్న వర్షాకాలం ను దృష్టిలో ఉంచుకొని పెండింగ్ లో ఉన్న భూగర్భ డ్రైనేజీ , వరద నీటి కాలువ, మంజీరా పైప్లైన్ పనులను త్వరితగతిన పూర్తిచేసి ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలవకుండా చూడాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జలమండలి డీజీఎంలు రాజేష్, శ్రీకాంత్, రవీందర్ నాయక్, మేనేజర్లు రవి, శివ ప్రసాద్, మహేష్, ఈశ్వరయ్య, రోహిణి, ఝాన్సీ, రమ్య భారతి, పూజిత తదితరులు పాల్గొన్నారు.

## తాను పార్టీ మారుతున్నా అనేది ఉహాగానాలే

- **మాజీ మంత్రి కాంగ్రెస్ సీనియర్ నేత తాటిపర్తి జీవన్‌రెడ్డి**




**హైదరాబాద్, ఏప్రిల్15 (నినాదం న్యూస్) :** తాను పార్టీ మారుతున్నారన్న ఉహగానాలను మాజీ మంత్రి కాంగ్రెస్ సీనియర్ నాయకులు తాటిపర్తి జీవన్‌రెడ్డి కొట్టిపారేశారు. జిల్లా కేంద్రమైన జగిత్యాల ఇందిరా భవన్ లో మంగళవారం విలేఖరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దశాబ్దకాలం ఒంటరిగా పోరాటం చేసిన వ్యక్తిని పార్టీ ఎలా మారుతా నని వెల్లడించారు. కాంగ్రెస్ పార్టీ అంటే జీవన్ రెడ్డి అనే విధంగా పార్టీ బలోపేతం కోసం పని చేశానని స్పష్టం చేశారు. కాంగ్రెస్‌లో హన్మంతరావు తర్వాత తానే సీనియర్ నని, జానారెడ్డి కూడా 4 ఏళ్ల తర్వాత పార్టీలోకి వచ్చారని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీలో సీనియార్టీకి తన స్థానం ఏమిటనే బాధ నాలో ఉందని మనసులో బాధ వెళ్లగక్కారు. కొందరు సీనియర్లు వారి వారి అభిప్రాయాలతో మాట్లాడి ఉండవచ్చు మాజీ మంత్రి కాంగ్రెస్ సీనియర్ నాయకులు తాటిపర్తి

NINADAM CINEMA

## విశ్వంభరకు స్పెషల్ అట్రాక్షన్‌గా రామరామ సాంగ్




టాలీవుడ్ స్టార్ యాక్టర్ చిరంజీవి కాంపౌండ్ నుంచి వస్తోన్న సోషియో ఫాంటసీ ప్రాజెక్ట్ విశ్వంభర బింబిసార ఫేం వశిష్ఠ మల్లిడి దర్శకత్వం వహిస్తున్నారు. ఈ మూవీలో త్రిష ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తుండగా.. అమిగోస్ ఫేం ఆషికా రంగనాథ్, రమ్య పసుపులేటి, సురభి, ఈషా చావ్లా, ఆషిత వేముగంటి నందూరి ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. కాగా ఇటీవలే ఈ మూవీ నుంచి ఫస్ట్ సింగిల్ రమ రామను విడుదల చేశారని తెలిసిందే. ఈ పాటకు మ్యూజిక్ లవర్స్ నుంచి మంచి స్పందన వస్తోంది. ఈ పాట యూట్యూబ్‌లో నంబర్ 1 ప్లేస్‌లో -టె-ండింగ్ అవుతోంది. రామజోగయ్య శాస్త్రి రాసిన ఈ పాటను ఎంఎం కీరవాణి కంపోజ్ చేయగా.. శంకర్ మహదేవన్, ఐరా ఉడుపి, లిప్సికా భాష్యం పాడారు. రామ రామ సాంగ్ విశ్వంభరకు స్పెషల్ అట్రాక్షన్‌గా నిలుస్తుందనడంలో ఎలాంటి సందేహం లేదని తాజా వార్త చెప్పకనే చెబుతోంది. ఈ మూవీని యూవీ క్రియేషన్స్ బ్యానర్‌పై వంశీ, ప్రమోద్ విక్రమ్ తెరకెక్కిస్తుండగా.. ఇప్పటికే రిలీజ్ చేసిన విశ్వంభర -టైటిల్ లుక్, కాన్సెప్ట్ వీడియో మిలియన్ల సంఖ్యలో వ్యూస్ రాబడుతూ సినిమాపై సూపర్ హైప్ క్రియేట్ చేస్తున్నాయి. ఈ చిత్రాన్ని మే 9న విడుదల చేయనుండగా.. మేకర్స్ నుంచి స్పష్టత రావాల్సి ఉంది.



## ఆ హీరోతో ఆ పని చేయాలని కోరికగా ఉంది..


టాలీవుడ్ స్టార్ హీరోయిన్ తమన్నా భాటియా 'ఓదెల-2' సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. అశోక్ తేజ దర్శకత్వంలో రాబోతున్న ఈ మూవీలో హెబ్బా పటేల్ వశిష్ఠ సింహ కీలక పాత్రలో కనిపించబోతున్నారు. అయితే ఈ చిత్రం బ్లాక్ బస్టర్ హిట్ 'ఓదెల రైల్వే స్టేషన్' కు సీక్వెల్‌గా తెరకెక్కడంతో ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. ఇక షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ సినిమా నుంచి ఇప్పటికే విడుదలైన పోస్టర్స్, టీజర్, ట్రైలర్ మంచి రెస్పాన్స్‌ను దక్కించుకున్నాయి. ఏప్రిల్ 17న 'ఓదెల-2' థియేటర్స్‌లో రాబోతున్న విషయం తెలిసిందే. దీంతో మూవీ మేకర్స్ ప్రమోషన్స్ జోరు పెంచారు. వరుస ఇంటర్వ్యూల్లో పాల్గొంటూ పలు ఆసక్తికర కామెంట్లు చేయడంతో పాగు 'ఓదెల-2' విశేషాలు పంచుకుంటున్నారు. తాజాగా, ఈ సినిమాకు సంబంధించిన ప్రీ-రిలీజ్ ఈవెంట్‌ను మూవీ మేకర్స్ నిర్వహించారు. టాలీవుడ్ చార్మింగ్ స్టార్ శర్వానంద్ చీఫ్ గెస్ట్‌గా వచ్చారు. ఇందులో భాగంగా టీమ్ అందరికీ తన బెస్ట్ విషెస్ అందజేయడంతో పాటు తమన్నాను ప్రశంసలతో ముంచెత్తారు. ఆ తర్వాత మిల్కీ బ్యూటీ మాట్లాడుతూ.. ఇప్పటి వరకు నేను శర్వానంద్‌ను కలవలేదు.



## క్రిష్-4 సినిమా కోసం భారీ
# రెమ్యునరేషన్ డిమాండ్


బాలీవుడ్ స్టార్ హృతిక్ రోషన్ నటించిన చిత్రాల్లో 'క్రిష్' ఎంతలా ఆదర సాధించిందో ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. దీంతో ఈ సినిమాకు సీక్వెల్స్ కూడా వచ్చి ఘన విజయాన్ని సాధించాయి. 2013లో వచ్చిన 'క్రిష్-3'కి కొనసాగింపుగా రాబోతున్న మూవీ 'క్రిష్-4'. అయితే ఈ సినిమా ఆయన స్వయం దర్శకత్వంలో రాబోతుండటం విశేషం. ఇక ఈ మూవీలో ప్రియాంక చోప్రా హీరోయిన్‌గా కనిపించబోతున్నట్లు టాక్. ఇప్పటికే క్రిష్-4 స్టోరీ ఆమెకు చెప్పగా దానికి ఆమె ఒప్పుకుందట. ఇదిలా ఉంటే.. తాజాగా, ప్రియాంక చోప్రాకు సంబంధించిన ఓ పోస్ట్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఈ అమ్మడు 'క్రిష్-4' కోసం ఆమె భారీ రెమ్యునరేషన్ డిమాండ్ చేస్తున్నట్లు వార్తలు వైరల్ అవుతున్నాయి. ఈ సినిమా కోసం ఏకంగా రూ. 30 కోట్ల పారితోషికం అడుగుతుండటంతో నిర్మాతలు షాక్ అవుతున్నారట. ఇందులో నిజమెంత అనేది తెలియనప్పటికీ ప్రస్తుతం ఇందుకు సంబంధించిన పోస్టులు నెట్టింట వైరల్ కావడంతో అవి చూసిన వారు షాక్‌కు గురవుతున్నారు. కాగా, ఈ అమ్మడు ఈ సినిమాతో పాటు తెలుగులో సూపర్ స్టార్ సరసన '%ూవీదీ%-29' లో నటించబోతుంది. రాజమౌళి దర్శకత్వంలో రాబోతున్న ఈ సినిమాపై ప్రేక్షకుల్లో భారీ అంచనాలు ఉన్నాయి. ఇక దీంతో పాటు ప్రియాంక హిందీలో కూడా పలు ప్రాజెక్ట్స్ ఓకే చేసినట్లు తెలుస్తోంది. వరుస సినిమాల్లో అవకాశాలు అందుకుంటూ దూసుకుపోతుంది.

## కథను నమ్మితే.. ఇక రంగంలోకి దిగిపోతా




విజయ్ సేతుపతి హీరోగా దర్శకుడు పూరి జగన్నాథ్ ఓ సినిమా రూపొందించనున్న విషయం తెలిసిందే. అయితే ఈ సినిమాను ప్రకటించినప్పటినుంచి రకరకాల కామెంట్స్ వినిపిస్తున్నాయి. పూరి ఫామ్‌లో లేరని ఆయన స్క్రిప్ట్‌ను ఎందుకు ఎంచుకున్నారంటూ విజయ్ సేతుపతిని ట్యాగ్ చేస్తూ కొందరు కామెంట్స్ చేస్తున్నారు. తాజాగా దీనిపై ఈ హీరో స్పందించారు. దీనికి తనదైన శైలిలో సమాధానమిచ్చారు. పూరి జగన్నాథ్‌తో నేను చేయనున్న సినిమా షూటింగ్ జూన్‌లో ప్రారంభం అవుతుంది. గతంలో వారు చేసిన సినిమాల ఫలితాల ఆధారంగా దర్శకులను జడ్జ్ చేయను. స్క్రిప్ట్ నచ్చితే సినిమా చేస్తాను. పూరి చెప్పిన కథ నాకు చాలా నచ్చింది. అందుకే అంగీకరించాను. ఇలాంటి కథ ఇప్పటివరకూ చేయలేదు. నేను ఎప్పుడూ కొత్త వాటికి ప్రాధాన్యం ఇస్తాను. గతంలో చేసిన స్టోరీలు రిపీట్ కాకుండా చూసుకుంటాను. ఈ సినిమాలో టబు ఓ కీలక పాత్రలో కనిపించనున్నారు. ఆమె గొప్ప నటి. టాలెంటెడ్ కోస్టార్. గతంలో ఎప్పుడూ ఆమెతో కలిసి స్క్రీన్ పంచుకోలేదు. ఈ సినిమాలో ఆమెతో కలిసి నటించడం ఆనందంగా ఉంది. విజయ్ సేతుపతి: నేను ఇప్పటివరకూ చేసిన చిత్రాల్లో 'మహారాజ' నాకు ప్రత్యేకమైనది. అందులోని పాత్ర కష్టమైనది. పిల్లలపై జరుగుతోన్న అఘాయిత్యాలకు సంబంధించిన కొన్ని సన్నివేశాలు ఉన్నాయి. వాటిలో నటించేటప్పుడు వణికిపోయాను. 'సూపర్ డీలక్స్, 'ఉప్పెన'లోని పాత్రలు కూడా కష్టమైనవే.

## అమిర్‌ను డైరెక్ట్ చేయనున్న వంశీపైడిపల్లి



కొంతకాలంగా వంశీ పైడిపల్లి బాలీవుడ్ ఎంటర్‌పై దృష్టి సారించాడు. అమిర్ ఖాన్ హీరోగా ఓ చిత్రాన్ని నిర్మించే క్రమంలో ఆయనకు స్టోరీ లైన్ చెప్పినట్లు తెలుస్తోంది. ఇప్పటికే తమిళనాడులో విజయ్‌తో ఓ సినిమాచేసిన వంశీ పైడిపల్లి ఇప్పుడు హిందీలోకి అడుగు పెట్టాలని చూస్తున్నారు. దిల్ రాజు ఈ సినిమాకు కూడా నిర్మాతగా వ్యవహరించబోతున్నట్టు-గా చెబుతున్నారు. ఇటీవల ఆయన ప్రొడ్యూస్ చేసిన పాన్ ఇండియా లెవెల్‌లో మరో క్రేజీ ప్రాజెక్టు పట్టాలెక్కేలా కనిపిస్తోంది. బాలీవుడ్ సూపర్‌స్టార్ ఆమిర్ ఖాన్ , టాలీవుడ్ డైరెక్టర్ వంశీ పైడిపల్లితో సినిమా వర్కవుట్ అయ్యేలా ఉందన్న టాక్ వినిపిస్తోంది. టాలీవుడ్ వర్గాల్లో వినిపిస్తున్న న్యూస్ ప్రకారం.. వంశీ చెప్పిన సింగిల్-లైన్ ప్లాట్ ఆమిర్‌ని ఫిదా చేసిందట. దీంతో పూర్తి స్క్రిప్ట్ కోసం ఆమిర్ ఆసక్తిగా ఎదురుచూస్తున్నాడని తెలుస్తోంది. వంశీ తన రైటర్స్ టీమ్‌తో స్క్రిప్ట్‌ని డెవలప్ చేస్తున్న స్టైల్ ఆమిర్‌కి బాగా నచ్చిందట. స్క్రిప్ట్ రెడీ అయిన వెంటనే మేకర్స్ ఆయనకు చెప్పబోతున్నట్టుగా తెలుస్తోంది. కొంతకాలంగా వంశీ పైడిపల్లితో పాన్ ఇండియా ట్రావెల్ చేస్తున్న దిల్ రాజు నే ఈ సినిమాకు కూడా నిర్మాతగా వ్యవహరించబోతున్నట్టుగా చెబుతున్నారు.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S).
Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, RNI NO. APTEL /2003/11288, Gmail: ninadamnews@gmail.com, CELL : +91 80742 79741